12-08Pg1exHMNWJQE Final GNT_12-08Pg1exHMNWJQE Final.qxd 8/12/2025 12:29 AM Page 1

ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాలు
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
: fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
12-8-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 192 పేజీలు: 12 వెల: 6.50

ప్రధాని ఎస్పీజిలో మహిళా అధికారి 9లో

కొత్త ఐటి బిల్లుకు లోక్‌సభ ఆమోదం

## వాట్సప్ ద్వారా 700 ప్రభుత్వ సేవలు

### 15 నుంచి అందుబాటులోకి..

నియోజకవర్గాల సమస్యలపై శాస్త్రీయ విశ్లేషణ జరగాలి

ఎరువుల వినియోగం తగ్గేలా టెక్నాలజీని వినియోగించాలి

ఆర్టీజీఎస్‌పై సమీక్షలో సిఎం చంద్రబాబు



సోమవారం సచివాలయంలో ఆర్టీజీఎస్‌పై సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఆగస్టు 11,ప్రభాతవార్తప్రతినిధి:** మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈ నెల 15వ తేదీ నుంచి 700 రకాల ప్రభుత్వ సేవలను పౌరులకు అందించనున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. సోమవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కేంద్రాన్ని సిఎం నారా చంద్రబాబు నాయుడు సందర్శించి, సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ వాట్సప్ గవర్నెన్స్‌లో సేవలు పొందడంలో పౌరులకు ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా సంబంధిత శాఖలన్నీ చూసుకునేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజలు వెళ్లాల్సిన అవసరం లేకుండా పౌరులు వాట్సాప్ ద్వారానే సేవలు పొందవచ్చని దీనిపై పౌరులకు మరింత అవగాహన కల్పించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ వినియోగించుకునే వారి శాతం మరింత పెరగాలన్నారు. ఈ సందర్భంగా ఆర్టీజీఎస్‌లోని అవేర్ విభాగం రూపొందించిన అవేర్ 2.0 వెర్షన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. రాష్ట్రంలో వర్షపాతాన్ని ముందుగానే ఈ విధానంద్వారా అంచనా వేయొచ్చు అన్నారు. నదుల్లోకి పరివాహక ప్రాంతాల నుంచి ఏ సమయంలో ఎంత మాత్రం వర్షపు నీరు వస్తుంది, కురిసిన >>2



సోమవారం సచివాలయంలో సినిమా నిర్మాతలతో సమావేశమైన మంత్రి కందుల దుర్గేష్

## త్వరలో కొత్త ఫిల్మ్ పాలసీ

### ఈ యేడాది నంది అవార్డులు ఇస్తాం

నిర్మాతలతో భేటీలో మంత్రి దుర్గేష్ వెల్లడి

వచ్చే నెల సిఎంతో సమావేశం

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, త్వరలోనే సమగ్రమైన నూతన ఫిల్మ్ పాలసీని తెస్తామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. సోమవారం వెలగపూడి సెక్రటేరియట్‌లోని రెండవ బ్లాక్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ మేరకు మంత్రి కందుల దుర్గేష్‌తో సినీ నిర్మాతలు భేటీ అయ్యారు. సినిమా పరిశ్రమకు సంబంధించిన సమస్యలతో రూపొందించిన డాక్యుమెంట్‌ని నిర్మాతలు మంత్రి కందుల దుర్గేష్‌కు అందించారు. సినిమా పరిశ్రమ సమస్యలు, 24 విభాగాల అభివృద్ధిపై సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌లతో సమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి దుర్గేష్‌ను నిర్మాతలు అభ్యర్థించారు. ఈ సందర్భంగా సినిమా షూటింగ్‌లు, కొత్త సినిమా విడుదల, నూతన ఫిల్మ్ పాలసీ తదితర అంశాలపై చర్చించారు. అనంతరం సెప్టెంబర్ మొదటి లేదా రెండోవారంలో సిఎం, డిప్యూటీ సిఎంలతో సమావేశం ఏర్పాటు చేయిస్తానని హామీఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తర >>2




### ఢిల్లీలో విపక్ష ఎంపీల భారీ ర్యాలీ

## రాహుల్ అరెస్టు

అఖిలేష్, ప్రియాంక సహా పలువురు నేతలను అదుపులోకి తీసుకొన్న పోలీసులు

ఇసి అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నదని రాహుల్ ఆరోపణ

పార్లమెంటు వద్ద తీవ్ర ఉద్రిక్తత

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** బీహార్‌లోప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని ఢిల్లీలో విపక్ష ఎంపిలు చేపట్టిన పార్లమెంట్ టు ఇసి ర్యాలీ ఉద్రిక్తంగా మారింది. ఈ ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీనితోప్రతిపక్ష ఎంపిలు బారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తంచేసారు. రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపీలందరినీ ఢిల్లీపోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడినుంచి తరలించారు. బీహార్‌లో ఓట్ల సవరణకు నిరసనగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి ఎంపిలు ఈర్యాలీచేపట్టారు. పార్లమెంట్ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయానికి బయలుదేరారు. గత లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల చోరీజరిగిందంటూ ఎంపిలు నినాదాలు చేసారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ,ఎన్సీపీ అధినేత శరద్ పవార్, సమాజ్‌వాదీ ఎంపి అఖిలేష్‌యాదవ్ సహా >>2

## మెగా డిఎస్సీ ఫలితాలు విడుదల

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మెగా డిఎస్సీ ఫలితాలు సోమవారం రాత్రి విడుదలయ్యాయి.ఈ ఫలితాలను అధికారిక మెగా డిఎస్సీ కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి ఒక ప్రకటన విడుదల చేసారు.అభ్యర్థులు తమ వ్యక్తిగత లాగిన్‌లోకి వెళ్లి స్కోరు కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.అభ్యర్థులు తొలుత క్యాండిడేట్ లాగిన్‌లోకి వెళ్లాలి. అక్కడ తమ హాల్ టికెట్ నంబర్,పాస్‌వర్డ్ ఎంటర్ చేస్తే సర్వీసెస్ అని వస్తుంది. అక్కడ ఎపి డిఎస్సీ ఫలితాలను ఎంపిక చేసుకోవాలి. స్కోరు కార్డు అందుబాటులోకి వస్తుంది. అందులో అభ్యర్థులు రాసిన పేపర్లు.సాధించిన మార్కులు,టెట్ మార్కులను పేర్కొంటూ క్వాలిఫైడ్/నాన్ క్వాలిఫైడ్ అనే వివరాలు ఉంటాయి.అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను లోతుగా పరిశీలించి సవరించిన తుది కీ ఆధారంగా నార్మలైజేషన్ ప్రక్రియ ద్వారా డిఎస్సీ తుది ఫలితాలను విడుదల చేసినట్లు డిఎస్సీ కన్వీనర్ కృష్ణారెడ్డి తెలిపారు.అభ్యర్థులు పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్‌లో హాల్ టిక్కెట్ నంబరు ఎంటర్ చేయడం ద్వారా తమకు తామే టెట్ వివరాలు సరిచేసుకోవడానికి అవకాశం ఇచ్చామన్నారు.ఈ అవకాశం రెండు రోజులు అంటే ఆగస్టు 13 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని వివరించారు. >>2

## జిల్లాలు 32కు పెంపు!



అమరావతి పేరుతో కొత్త జిల్లా

కొన్ని జిల్లాల పరిధులు మారే అవకాశం

అద్దంకి, కందుకూరు మళ్లీ ప్రకాశంలోకి?

ప్రజలనుంచి సూచనలకు ఆహ్వానం

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజావసరాలకు అనుగుణంగా జిల్లాల సరిహద్దుల మార్పుకు సంబంధించి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. కొన్ని జిల్లాల సరిహద్దులు, పేర్లు, మండలాల మార్పులపై మంత్రివర్గ ఉప సంఘం కసరత్తు చేస్తుండగా, అవి స్వరూపం మార్చుకోనున్నాయి జిల్లాల సంఖ్య 26 నుంచి 32కి పెరిగే అవకాశం ఉంది.. కృష్ణా జిల్లా నుంచి పెనమలూరు.. గన్నవరం నియోజకవర్గాలను ఎన్టీఆర్ జిల్లాలోకి మార్చే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.. అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలు మళ్లీ ప్రకాశం జిల్లాలోకి మారనున్నట్లు సమాచారం. కొత్తగా మార్కాపురం జిల్లా ఏర్పాటుకు అవకాశం ఉండగా, అమరావతి, గూడూరు, ఆదోని, పలాస, మదనపల్లి జిల్లాలు వచ్చే అవకాశం ఉందంటున్నారు. జిల్లా కేంద్రాల దూరం తగ్గించడం.. పాలనా సౌలభ్యం సంబంధించి ప్రభుత్వం దృష్టి పెట్టింది. ప్రస్తుతం ఉన్న జిల్లాల నుంచి కొత్త జిల్లాలోకి పలు నియోజక వర్గాలు మారనున్నాయి. త్వరలో మంత్రి వర్గ ఉపసంఘం సమావేశమై.. తాజా పరిస్థితులకు అనుగుణంగా కొత్త జిల్లాలు.. సరిహద్దు మార్పులపై నిర్ణయం తీసుకునే అవకాశముంది. ప్రతిపాదిత

**జిల్లాలు ఏర్పడితే వాటి పరిధిలోకి వచ్చే అసెంబ్లీ నియోజకవర్గాలు**

పలాసజిల్లాలో ఇచ్ఛాపురం,పలాస, టెక్కలి, పాతపట్నం నియోజకవర్గాలు వస్తాయి శ్రీకాకుళం జిల్లాలో శ్రీకాకుళం, ఆముదాలవలస, నరసన్నపేట, ఎచ్చెర్ల, రాజాం. మన్యం పార్వతీపురం జిల్లాలో పార్వతీపురం, కురుపాం, సాలూరు, పాలకొండ. విజయనగరం జిల్లాలో విజయనగరం, చీపురుపల్లి, గజపతినగరం, నెల్లిమర్ల, శృంగవరపుకోట, బొబ్బిలి.. విశాఖపట్నం జిల్లాలో భీమిలి, విశాఖ ఈస్ట్, విశాఖ వెస్ట్, విశాఖ నార్త్, విశాఖ సౌత్, గాజువాక, పెందుర్తి. అల్లూరి సీతారామరాజు అరకు జిల్లాలో అరకు, పాడేరు, మాడుగుల అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, చోడవరం, నర్సీపట్నం, యలమంచిలి, పాయకరావుపేట, తుని.కాకినాడజిల్లాలో కాకినాడ సిటీ, కాకినాడ రూరల్, ప్రత్తిపాడు, పిఠాపురం, జగ్గంపేట, పెద్దాపురం, రామచంద్రాపురం. తూర్పు గోదావరి రాజమహేంద్రవరం జిల్లాలో రాజమండ్రి సిటీ, రాజమండ్రి రూరల్, కొవ్వూరు, నిడదవోలు, అనపర్తి, రాజానగరం, రంపచోడవరం. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అమలాపురం: అమలాపురం, ముమ్మిడివరం, గన్నవరం, రాజోలు, కొత్తపేట, మండపేట. పశ్చిమ గోదావరి నరసాపురం జిల్లాలో తణుకు, ఆచంట, పాలకొల్లు, నరసాపురం, భీమవరం, ఉండి, తాడేపల్లిగూడెం.ఏలూరు జిల్లాలో ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు, గోపాలపురం, చింతలపూడి, పోలవరం. కృష్ణా మచిలీపట్నం జిల్లాలో కైకలూరు, గుడివాడ, పెడన, మచిలీపట్నం, అవనిగడ్డ, పామర్రు.. ఎన్టీఆర్ విజయవాడ జిల్లాలో విజయవాడ ఈస్ట్, విజయవాడ వెస్ట్, విజయవాడ సెంట్రల్, తిరువూరు, నూజివీడు, గన్నవరం, పెనమలూరు, మైలవరం. అమరావతి జిల్లాలో పెదకూర >>2

### విశాఖలో ఘోరం

## ప్లాట్‌ఫాంపైకి దూసుకెళ్లిన బస్సు

మహిళ మృతి

**విశాఖ క్రైమ్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** విశాఖ నగరంలో ఘోర ప్రమాదం జరిగింది. ద్వారకా ఆర్టీసీ కాంప్లెక్స్‌లోకి బస్సు అదుపుతప్పి దూసుకెళ్లింది. ప్లాట్‌ఫామ్ మీదకు దూసుకెళ్లిన బస్సు.. అక్కడ బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎస్. కోటకు చెందిన గేదెల ముత్యాలమ్మ (45) చనిపోయింది. మరొకరికి గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. అయితే బ్రేకులు ఫెయిల్ కావటం >>2

### పోక్సో కేసులో

## నిందితునికి యావజ్జీవం

రూ. 10వేల జరిమానా విధించిన కోర్టు

సాక్ష్యాలు తారుమారు చేయడానికి ప్రయత్నించినందుకు మరో ఐదేళ్లు శిక్ష

**శ్రీ సత్యసాయి జిల్లా, ఆగస్టు 11, ప్రభాతవార్త ప్రతినిధి :** హిందూపురం రూరల్ పరిధిలోని తూముకుంట గ్రామంలో ఓ 8ఏళ్ల బాలికపై అత్యాచారం చేసి ఆపై హత్య చేసిన కేసులో ఒకరికి యావజ్జీవ కారాగార శిక్ష రూ.10000ల జరిమానా, బాలిక శవాన్ని పూడ్చి సాక్ష్యాన్ని తారుమారు చేసేందుకు ప్రయత్నించినందుకు మరో 5 సంవత్సరాలు >>2

## మువ్వన్నెల జెండా ఓ స్ఫూర్తి



సోమవారం విజయవాడలో పింగళి వెంకయ్య జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు, మంత్రులు కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్

జాతీయ పతాక రూపకర్త

తెలుగువారు కావడం గర్వకారణం

భారత్‌ది డెడ్ ఎకానమీకాదు, గుడ్ ఎకానమీ


ప్రతి ఇల్లు, ఆఫీసుపై జాతీయ జెండా ఎగరాలి

'హర్ ఘర్ తిరంగా'లో పాల్గొన్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఆగస్టు 11,ప్రభాతవార్తప్రతినిధి:** కుల, మత, ప్రాంత, భాషా భేదం లేకుండా దేశమంత ఒకటే అనే జాతీయ భావన పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాత్రి నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. ముందుగా జాతీయ పతాకం రూపకర్త పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పింగళి వెంకయ్య జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..గతంలో ఈ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అనేక కార్యక్రమాలకు నేను హాజరయ్యానన్నారు. కానీ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందాన్నిస్తోందని అన్నారు. ఏ జెండా చూస్తే ప్రతి భారతీయ పౌరుడి మనసు పులకరిస్తుందో, ఏ జెండా చూస్తే దేశం యావత్తు గర్వంగా తలెత్తుకుంటుందో, ఏ జెండా చూస్తే ఉద్వేగం కలుగుతుందో అదే మువ్వన్నెల జెండా అని అన్నారు.

**పింగళి తెలుగువారు కావడం గర్వంగా ఉంది..**

ప్రపంచంలోనే అతి శక్తివంతమైన జాతీయ జెండాను మన తెలుగు వ్యక్తి పింగళి వెంకయ్య రూపొందించడం మనందరికీ గర్వకారణం. జెండా అంటే కేవలం ఒక వస్త్రంకాదు. మన దేశ గౌరవం. జాతీయ జెండా చూడగానే >>2



భారీ వర్షాలతో ప్రకాశం బ్యారేజి వద్ద వరద ఉధృతి దృశ్యం

## మరో 3 రోజులు భారీ వర్షసూచన

పిడుగులు పడే ప్రమాదం

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ కోస్తాంధ్రపై ప్రస్తుతం ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఈ కారణంగా సోమవారం, మంగళవారం, బుధవారం రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో పిడుగులతో పాటు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలుపడే అవకాశం >>2

### జడ్పీటీసీ ఉప ఎన్నికలకు

## పోలింగ్ నేడే

పులివెందుల, ఒంటిమిట్టలో హోరాహోరీ, 14న కౌంటింగ్

**కడప, ఆగస్టు 11, ప్రభాతవార్త బ్యూరో:** పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికలకు నేడు పోలింగ్ జరగనుంది. పోలింగ్ సజావుగా జరిగేందుకు 1400 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఉప ఎన్నికలకు తెలుగుదేశం, వైఎస్ఆర్ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఎన్నికలు రసవత్తరంగా మారాయి. పులివెందుల జడ్పిటిసి స్థానానికి టిడిపి తరఫున మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి సతీమణి లతారెడ్డి పోటీచేయనుండగా, వైసిపి తరఫున తుమ్మకూరు హేమంత్‌రెడ్డిలు బరిలో దిగారు. మొత్తం 11మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అదేవిధంగా ఒంటిమిట్ట స్థానం నుండి టిడిపి అభ్యర్థిగా ముద్దు కృష్ణారెడ్డి, వైఎస్సార్సీ తరఫున మాజీ జడ్పీ వైస్‌చైర్మన్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డిలు పోటీపడుతున్నారు. పులివెందులలో 10500 ఓటర్లు ఉండగా, ఒంటిమిట్టలో 24600 ఓట్లు ఉన్నాయి. పోలింగ్ ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు జరగనుంది. పోలింగ్‌కు బ్యాలెట్ పేపరు వినియోగిస్తున్నారు. ఈ నెల 14న కౌంటింగ్ జరగనుంది. సమస్యాత్మక గ్రామాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడంతో అందరి దృష్టి పులివెందులపైనే ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీలు డబ్బులు ఖర్చు చేస్తున్నాయి. పులివెందులలో ఓటుకు రూ.5వేలు పంపిణీ చేసినట్లు సమాచారం. ఎలాగైనా ఈఎన్నికల్లో గెలిచి పట్టు నిలుపుకోవాలని వైఎస్సార్సీ ప్రయత్నిస్తుండగా, ఏలాగైనా విజయం సాధించి తెలుగుదేశం జెండా ఎగురవేయాలని అధికార పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారు. తమ అభ్యర్థులను గెలుపించుకునేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున ప్రచారంచేశారు. రాజంపేట పార్లమెంటు సభ్యులు ఒంటిమిట్టలో కూడా ఇరుపార్టీల అభ్యర్థులమధ్య పోరు నువ్వానేనా అన్నట్లుగా ఉంది. రాష్ట్ర రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. గత కొన్నేళ్లుగా కాంగ్రెస్, వైఎస్సార్సీ పార్టీలకు పెట్టని కోటలా ఉన్న ఒంటిమిట్ట కోటను బద్దలుకొట్టాలని మంత్రి ప్రయత్నిస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఇక్కడే మకాం పెట్టి రాత్రింబవల్లు ప్రచారం చేశారు. పార్టీలో నేతల మధ్య నెలకొన్న విబేధాలను పరిష్కరించి నేతలందరిని ఒకేతాటిపైకి తీసుకొచ్చారు. దీంతో ఆ పార్టీకి విజయావకాశాలు మెరుగుపడ్డాయని చెప్పుకోవచ్చు. మండిపల్లి మంత్రదండం ఫలిస్తే ఆశించిన ఫలితం అధికార పార్టీకి లభిస్తుంది. జడ్పిటిసి ఉప పోరులో ఏ పార్టీది పై చేయి అవుతుందో వేచి చూడాలి.

12-08pg2exHMNWJQE Final 2nd_12-08pg2exHMNWJQE Final.qxd 8/12/2025 12:31 AM Page 1





ఎంపీల కోసం న్యూఢిల్లీలో కొత్తగా నిర్మించిన కార్వర్టర్ వద్ద శ్రమ జీవులతో మాట్లాడుతున్న ప్రధాని మోదీ

# భారీ వర్షసూచన

>> ఉన్నట్లు అధికారులు తెలిపారు. చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, పాత హోర్డింగ్స్, విద్యుత్ స్తంభాల దగ్గర ప్రజలెవ్వరూ నిలబడకూడదని ప్రజలకు సూచించారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్న కారణంగా రైతులు పొలాల్లో పనులు చేసే సమయంలో, పశువులను మేపే వేళలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. తాజా వాతావరణ అంచనాల ప్రకారం .. బుధవారం నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో బుధ, గురువారాల్లో దక్షిణ కోస్తాంధ్రలో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు సూచించింది. అల్పపీడనం బలపడితే గాలుల వేగం పెరిగి, సముద్రం ఆందోళనకర స్థితిలోకి మారవచ్చని హెచ్చరిక జారీ చేసింది. ఈ నేపథ్యంలో తీరప్రాంత మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సలహా ఇచ్చింది. ఈ వర్షాల ప్రభావం ముఖ్యంగా నెల్లూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, బాపట్ల, తెనాలి, ఒంగోలు, విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది.



సోమవారం న్యూఢిల్లీలో ఇండియా కూటమి నేతలు నిరసన ప్రదర్శనలు జరిపిన దృశ్యం

# జిల్లాలు 32కు పెంపు!

>> పాడు, తాడికొండ, మంగళగిరి, జగ్గయ్యపేట, నందిగామ. గుంటూరు జిల్లాలో గుంటూరు ఈస్ట్, గుంటూరు వెస్ట్, తెనాలి, పొన్నూరు, ప్రత్తిపాడు. బాపట్ల జిల్లాలో బాపట్ల, వేమూరు, చీరాల, రేపల్లె, పర్చూరు. పల్నాడు నరసరావుపేట జిల్లాలో నరసరావుపేట, చిలకలూరిపేట, సత్తెనపల్లి, గురజాల, మాచర్ల, వినుకొండ. మార్కాపురం జిల్లాలో మార్కాపురం, ఎర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి, దర్శి. ఒంగోలు జిల్లాలో ఒంగోలు, అద్దంకి, సంతనూతలపాడు, కొండెపి, కందుకూరు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, కావలి, కోవూరు, ఉదయగిరి. గూడూరు జిల్లాలో గూడూరు, వెంకటగిరి, సర్వేపల్లి, సూళ్లూరుపేట. శ్రీ బాలాజీ తిరుపతి జిల్లాలో తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు, నగరి, చంద్రగిరి. చిత్తూరు జిల్లాలో చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు, పలమనేరు, కుప్పం. మదనపల్లి జిల్లాలో మదనపల్లి, పీలేరు, పుంగనూరు, తంబళ్లపల్లి. శ్రీసత్యసాయి హిందూపురం జిల్లాలో హిందూపురం, కదిరి, ధర్మవరం, పుట్టపర్తి, పెనుగొండ, మడకశిర. అనంతపురం జిల్లాలో అనంతపురం, రాయదుర్గం, కళ్యాణదుర్గం, గుంతకల్లు, ఉరవకొండ, రాప్తాడు, శింగనమల, తాడిపర్తి. ఆదోని జిల్లాలో ఆదోని, పత్తికొండ, ఆలూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం. కర్నూలు జిల్లాలో కర్నూలు, డోన్, నందికొట్కూరు, కోడుమూరు నంద్యాల జిల్లాలో నంద్యాల, శ్రీశైలం, ఆళ్లగడ్డ, బనగానపల్లె, పాణ్యం.. వైఎస్సార్ కడప జిల్లాలో కడప, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు, కమలాపురం, పులివెందుల. అన్నమయ్య రాజంపేట జిల్లాలో రాజంపేట, రైల్వే కోడూరు, రాయచోటి, బద్వేలు నియోజకవర్గాలుంటాయి.

**జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పులపై ఈనెల 13వ తేదీన జిఒఎం భేటి**

జిల్లా, మండల, గ్రామాల పేర్లు, సరిహద్దులు మార్పులు చేసేందుకు తగిన సూచనలు చేసేందుకై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల బృందం మొదటి సారి ఈనెల 13వ తేదీన అంటే బుధవారం ఉదయం 11 గంటలకు జరుగుతుంది. ఈ సమావేశం వెలగపూడి సచివాలయంలోని రెండో బ్లాక్ మొదటి అంతస్తులో గల కాన్ఫరెన్స్ హాల్లో సమావేశమోతోందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గత వైఎస్సార్సీ ప్రభుత్వం జిల్లాల పున:వ్యవస్థీకరణ చేసినప్పుడు ఒక నియమం అంటూ పాటించకుండా అడ్డదిడ్డంగా చేసేశారు. దీంతో కొన్ని జిల్లాల్లో ప్రజలు జిల్లా కేంద్రంకు వెళ్లి పని చేయించుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకు పేర్లు పెట్టడంలోనూ వివాదాలు తలెత్తాయి. మొత్తంగా జిల్లా, మండల, గ్రామాల పేర్లను మార్చాలంటూ, వాటి సరిహద్దులు మార్చాలంటూ ప్రజలు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి పదే పదే విన్నవించుకున్నారు. ఈ నేపథ్యంలో కూటమిప్రభుత్వం ఈ అంశాలపై అధ్యయనం చేసి పరిష్కార మార్గాలను చూపేందుకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తోపాటు మరో ఆరుగురితో మంత్రుల బృందాన్ని(జీవోఎం) ఏర్పాటు చేసింది.

# 700 ప్రభుత్వ సేవలు

>> వర్షం భూమిలోకి ఎంతమేర ఇంకుతోంది, వర్షపు నీటిని సమర్థవంతంగా ఎలా వినియోగించుకోవాలనే దానిపైన రియల్ టైమ్ డేటా విశ్లేషణ చేసి సంబంధిత శాఖలను ఆర్టీజీఎస్ ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రస్తుత అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామాల్లో చెరువుల పరిస్థితి కూడా ఎప్పటికప్పుడు తెలుసుకునే సదుపాయం ఉంది కాబట్టి నీటి కరవు లేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. సిసి కెమెరాలను ఉపయోగించుకుని రియల్ టైమ్‌లో విశ్లేషించుకుని శాంతిభద్రతల పర్యవేక్షణకు సమర్థవంతంగా ఉపయోగించుకోవాలన్నారు. వీటిని కేవలం ట్రాఫిక్ ఉల్లంఘనలు, శాంతిభద్రతల పర్యవేక్షణకే కాకుండా వరదలు, తుపాన్ల వంటి సమయంలో రోడ్లపై ఎక్కడెక్కడ వర్షపు నీరు, వరద నీరు నిలిచిపోయింది తదితర అంశాలు పరిశీలించి ఎప్పటికప్పుడు ఆ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసేలా చూడాలన్నారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన పౌరులకు వాట్సాప్ ద్వారా వాళ్లు ఎలా ఉల్లంఘనకు పాల్పడింది వీడియోలు పంపి వారికి తెలియజేసి తదుపరి అలాంటి ఉల్లంఘనలకు పాల్పడకుండా చైతన్యవంతం చేయాలన్నారు.

డ్రోన్ యూస్ కేసెస్ పెరగాలి రాష్ట్రంలో డ్రోన్ సేవలు విస్తృతంగా అందేలా డ్రోన్ కార్పొరేషన్ పనిచేయాలని సిఎం అన్నారు. ప్రస్తుతం డ్రోన్ల ద్వారా 45 యూస్ కేసెస్ సిద్ధంగా ఉన్నాయని అధికారులు సిఎంకు వివరించారు. దీనిపైన సిఎం స్పందిస్తూ వ్యవసాయరంగంలో డ్రోన్ల వినియోగం పెరిగేలా చూడాలన్నారు. పురుగు మందుల వినియోగం గణనీయంగా తగ్గించడానికి రైతులు డ్రోన్లు ఉపయోగించుకునేలా చేయాలని చెప్పారు. అంటు వ్యాధుల నివారణకు, దోమల వ్యాప్తిని అరికట్టడానికి డ్రోన్లను విరివిగా వినియోగించుకోవాలన్నారు. డ్రోన్ సిటీ నిర్మాణ పనుల వేగవంతం చేయాలని కోరారు.

**డేటా లేక్‌తో సత్ఫలితాలు**

ఆర్టీజీఎస్ డేటా లేక్ పనులు నవంబరుకల్లా పూర్తి చేయాలన్నారు. ఈ డేటాను సమర్థవంతంగా వినియోగించుకోవడానికి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సును ఎక్కువగా ఉపయోగించుకోవాలని చెప్పారు. మన వద్ద ఉన్న డేటాతో ఆయా శాఖలు ఏమేం కావాలని కోరుకుంటున్నాయో ఆయా శాఖల అధికారులు, కార్యదర్శులతో చర్చించి ఆ దిశగా యూస్ కేసెస్ రూపొందించేలా ఆర్టీజీఎస్ పనిచేయాలన్నారు. ఈక్రాప్ డేటాను, ఆయా ప్రాంతాల్లో భూసార డేటాను అనుసంధానించుకుని విశ్లేషించి, ఆయా ప్రాంతాల్లో రైతులు తక్కువగా ఎరువులు వినియోగించుకునేలా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గాలున్నాయని, ఆయా నియోజకవర్గాల్లో చేపట్టాల్సిన పనుల గురించి కూడా ఒక శాస్త్రీయ విశ్లేషణ ఉండాలన్నారు. ఆర్టీజీఎస్ పనితీరు, ప్రగతి గురించి ఐటీ మరియు ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ఆర్టీజీఎస్ సిఇఒ ప్రఖర్ జైన్, డిప్యూటీ సిఇఒ ఎం మాధురి తదితరులు పాల్గొన్నారు.

## ఫలితాలు విడుదల

>> ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కొలువు తీరినతర్వాత.. 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ నియామకానికి మెగా డిఎస్సీ నిర్వహించింది. ఈపరీక్షకోసం మొత్తం 3,36,307 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాది జూన్ 6 నుంచి జులై 2వ తేదీ వరకు.. అంటే 23రోజుల పాటు ఈ పరీక్షలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఆ రాష్ట్రానికి సరిహద్దులుగా ఉన్న తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, ఒడిశాల్లో సైతం ఈ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.

**రెండు రోజుల వరకే గడువు..**

ఇక ఈ ఫలితాలు విడుదల చేసిన అనంతరం మెగా డిఎస్సీ పరీక్ష కన్వీనర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అభ్యర్థులు పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్ సైట్ ద్వారా తుది ఫలితాలు, స్కోర్ కార్డులను పొంద వచ్చని సూచించారు. టెట్ వివరాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే అధికారిక వెబ్ సైట్‌లో హాల్ టికెట్ నెంబర్ ఎంటర్ చేయడం ద్వారా తమకు తామే టెట్ వివరాలు సరిచేసుకోనే అవకాశమిచ్చామన్నారు. ఈ అవకాశం ఆగస్ట్ 13వతేదీ వరకు అందు బాటులో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## దూసుకెళ్లిన బస్సు


>> తోనే ఆర్టీసీ బస్సు అదుపు తప్పి ప్లాట్ ఫామ్ మీదకు దూసుకెళ్లినట్లు భావిస్తున్నారు. ఈఘటనపై టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. బ్రేక్ ఫెయిల్ వలనే ప్రమాదం జరిగిందా? లేదా డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ప్రమాదం జరిగిందా అనేదానిపై పోలీసులు విచారిస్తున్నారు. ఎస్.కోటకు చెందిన గేదెల ముత్యాలమ్మ (45) మనవడి బారసాలకోసం కూతురు ఇంటికి వచ్చింది. ఫంక్షన్ అయిపోవడంతో తిరిగి ఎస్.కోట వెళ్లడానికి ద్వారక ఆర్టీసి కాంప్లెక్స్‌లోని 25వ నెంబర్ ప్లాట్‌ఫారంవద్ద బస్ కోసం వేచి ఉండగా ఒక్కసారిగా బ్రేకులు ఫెయిలై విశాఖనుండి శ్రీకా కుళం వెళ్తున్న శ్రీకాకుళం డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు దూసుకొచ్చింది. ఈ సంఘటనలో ముత్యాలమ్మ అక్కడికక్కడే మృతిచెందింది. సమాచారంఅందుకున్న స్థానిక పోలీసులు సంఘ టన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్ మార్చురీకి తరలించారు.

## త్వరలో కొత్త ఫిల్మ్ పాలసీ

>> ఫున ఏ సహకారం కావాలని కోరుకుంటున్నారు, చిత్ర పరిశ్రమ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర అధ్యయనం చేసి సరైన ప్రతిపాదనలతో రావాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తెలుగు సినిమా పరిశ్రమ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహకారం, చేస్తున్న కృషిని సినీ నిర్మాతలు అభినందించిందని మంత్రి దుర్గేష్ తెలిపారు. రాష్ట్రంలో తెలుగు చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించామన్నారు. రాష్ట్రంలో స్టూడియోల నిర్మాణం, డబ్బింగ్ థియేటర్లు, రీ రికార్డింగ్ థియేటర్లు తదితర మౌలిక సదుపాయాల ఏర్పాటు అంశంలో ముందుకు వస్తే ప్రభుత్వ సహకారం అందిస్తామన్నారు. ఈ అంశంపై త్వరలోనే ఒక సమావేశం ఏర్పాటుచేసి నిర్ణయం తీసుకుంటామన్నారు. నిర్మాతలు సూచించిన సలహాలు, సూచనలు సిఎం, డిప్యూటీ సిఎంల దృష్టికి తీసుకెళ్లడానికి ఈ సమావేశం తొలి మెట్టుగా భావిస్తున్నామన్నారు. నంది అవార్డులు, నంది నాటకోత్సవాల విషయంలో సిఎం చంద్రబాబునాయుడు స్పష్టమైన నిర్ణయం తీసుకున్నారని, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ స్పష్టమైన సూచనలు చేశారని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ ఏడాది నంది అవార్డులు తప్పకుండా ఇస్తామని స్పష్టం చేశారు. ఏ విధానంలో నంది అవార్డుల కార్యక్రమం నిర్వహిస్తే చిత్ర పరిశ్రమకు ఉపయోగపడుతుందో ఆ తరహా ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలని నిర్మాతలకు సూచించారు. తదుపరి సమావేశంలో నంది అవార్డుల విషయంపై స్పష్టత వస్తుందన్నారు. ఇరు రాష్ట్రాలకు తెలుగు సినిమా ఒక్కటే అన్నారు. ఉత్తమ చిత్రం ఎక్కడైనా ఉత్తమంగానే నిలబడుతుందని అన్నారు. నంది అవార్డుల ఎంపిక ఇరు రాష్ట్రాలు కలసి చేయాలా, విడివిడిగా చేయాలనే అంశంపై నిర్మాతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారని తెలిపారు. ఈ అంశాన్ని సిఎం, డిప్యూటీ సిఎం ల దృష్టికి తీసుకువెళ్తానన్నారు. సినిమా రూపకల్పన, విధి విధానాల విషయంలో బడ్జెట్ ను ప్రాతిపదికగా తీసుకొని ఏయే సినిమాలకు ప్రభుత్వం తరఫున ఏ రకమైన సాయం అందించాలనే అంశంపై చర్చించామన్నారు. త్వరలోనే ఈ అంశంపై తగు నిర్ణయం తీసుకుంటామని నిర్మాతలకు మంత్రి దుర్గేష్ స్పష్టమైన వివరణ ఇచ్చారు.

## ఆకట్టుకున్న రేగుళ్ల మల్లిఖార్జునరావు చిత్రం

### జెండా పట్టిన వెంకయ్య నేపథ్యంగా స్వాతంత్ర సంగ్రామం



పింగళి వెంకయ్య నేపథ్యంగా స్వాతంత్ర్య ఉద్యమాన్ని చిత్రీకరించి రేగుళ్ళ చిత్రం

**విజయవాడ, ఆగస్టు11, ప్రభాతవార్తప్రతినిధి:** చిత్రకారుడు సామాజిక స్పృహ, చారిత్రక అవగాహన కలిగి ఉంటే చారిత్రక నేపథ్యాన్ని సజీవంగా ప్రదర్శిస్తారు, జాతీయోద్యమంలో మువ్వెన్నల జెండా మహోజ్వల దేశభక్తి జ్వాలను రగిలించింది. ఆపతాక నిర్మాత పింగళి వెంకయ్య గత శతాబ్దంలో త్రివర్ణపతాకం చేపట్టి వందేమాతరం అంటూ మహాత్ముని బాటలో వేసిన మూకుమ్మడిగా వేసిన అడుగులు బ్రిటిష్ వారి సామ్రాజ్యాన్ని బీటలు చేసాయి. ఈ పోరును అంతటిని తన చిత్రంలో రూపొందించారు.

ప్రఖ్యాత చిత్రకారులు ఏపి భాషా సంస్కృతి, సృజనాత్మకశాఖ కీలక బాధ్యులు రేగుళ్ల మల్లిఖార్జునరావు. ఆయన మన జెండా రూపశిల్పి పింగళి వెంకయ్యచేత పతాకం పట్టించి, నేపథ్యంగా నాటి సంగ్రామాన్ని ఎంతో ఆలోచింపచేసే రీతిలోచిత్రీకరించారు. ఈ చిత్రాన్ని ఆయన సోమవారం మహా ఘర్‌తిరంగ్ కార్యక్రమంలో సిఎం చంద్రబాబుకు అందజేసారు.

## వీరయ్య చౌదరి హత్య కేసు..

### ప్రధాన నిందితునికి సుప్రీంలో ఎదురుదెబ్బ

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఒంగోలులో టిడిపి నేత వీరయ్య చౌదరి హత్య కేసు నిందితునికి ముందస్తు బెయిలు మంజూరు చేసేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. ప్రధాన నిందితుడు సురేష్‌బాబు దాఖలు చేసిన పిటీషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ రాజేష్ బిందాల్, జస్టిస్ మన్మోహన్ ధర్మాసనం ఈ మేరకు స్పష్టం చేసింది. ఈ కేసులో ఇప్పటికే 9 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. సురేష్‌బాబు పరారీలో ఉన్నట్లు గతంలో పోలీసులు వెల్లడించారు. ఈనేపథ్యంలో ముందస్తు బెయిలుకు అతడికి అర్హత లేదని సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది. కేసులో డబ్బులు చేతులు మారడం, ఫోన్ కాల్స్ సహా తగినన్న ఆధారాలు ఉన్నాయని ధర్మాసనం స్పష్టం చేసింది. మిగిలిన నిందితులకు రెగ్యులర్ బెయిల్ వచ్చిందని పిటీషనర్ తరపు న్యాయవాది చెప్పగా...కింది కోర్టులో తెచ్చుకోవాలని ధర్మాసనం సూచించింది.

# ప్రధాని మోడీని కలిసిన

# టిడిపి కేంద్రమంత్రులు, ఎంపీలు

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** పార్లమెంటు సమావేశాలు సోమవారం ఉదయం వాయిదా పడిన అనంతరం కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర ఎంపీలు పిఎం ఛాంబర్‌కు వెళ్లి ప్రధాని మోడీని కలిశారు. ఈ సందర్భంగా మోడీ విశాఖలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమానికి హాజరవడంతో అది విజయవంతమైందని గుర్తుచేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్రానికి కేంద్రం అందిస్తున్న సహకారాన్ని కొనసాగించాలని, మరింత సహకారాన్ని అందివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసినందుకు ఎంపీలు అభినందనలు తెలిపారు. ట్రంప్ సుంకాల వల్ల రాష్ట్రంపై పడుతున్న తీవ్ర ప్రభావాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్ళారు. ఈ వ్యవహారంలో అగ్రరాజ్యంతో కేంద్రం చేస్తున్న పోరుకు అండగా ఉంటామన్నారు. రాష్ట్రం నుంచి ఎక్కువగా ఎగుమతి అయ్యే అక్వా, మత్స ఉత్పత్తులు, మిర్చి, ఇతర ఆహార ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతాయని వివరించారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వంతో పాటు తాము ప్రత్యామ్నాయ మార్గాలపైనా దృష్టి సారించామని చెప్పారు. పలు మంత్రిత్వ శాఖల సంయుక్త కార్యదర్శులతో చేపట్టిన కార్యక్రమాలు, వాటి ఫలితాలు, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించి ఎంపీలంతా ఒక్కో నియోజక వర్గంలో ఎలా విజయవంతం చేశారో తెలియచేసే పుస్తకాలను టిడిపి ఎంపీ లావు కృష్ణదేవరాయలు ప్రధానికి అందించారు. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు విజయనగరం ఎంపీ అప్పలనాయుడని ప్రధాని మోడీకి పరిచయం చేశారు. అప్పలనాయుడు కొత్తకొత్త విషయాలను అన్వేషిస్తారని, మంచి ఆసక్తి గల వ్యక్తి అని మోడీ కితాబిచ్చారు.

# మువ్వన్నెల జెండా ఓ స్ఫూర్తి

>> మనందరిలో ఉద్వేగం, దేశభక్తి కలుగుతుంది. ఎందరో మహానుభావులు తెలుగునేలపై జన్మించారు. వారి పోరాటపటిమతో మనలో జాతీయస్ఫూర్తిని రగిలించారు. 1857లో ప్రథమ స్వాతంత్ర్య పోరాటం జరగ్గా అంతకముందే బ్రిటీష్ వారిపై తెలుగు వారు పోరాటం చేశారు. బ్రిటీష్ వారిని గడగడలాడించిన అల్లూరి సీతారామరాజు, తుపాకీగుళ్లకు గుండెచూపించిన టంగుటూరి, గొట్టిపాటి బ్రహ్మయ్య, సర్దార్ గౌతులచ్చన్న, దుగ్గిరాల గోపాలకృష్ణయ్య వంటి స్వాతంత్ర్య సమరయోధులు తెలుగు గడ్డపైపుట్టడం మన అదృష్టం అన్నారు.

**భారత్‌ది గుడ్ ఎకానమీ..**

ప్రధాని మోడీ రూపంలో మన దేశానికి సమర్థవంతమైన నాయకత్వం లభించింది. ఒకప్పుడు మనది పేద దేశం అనేవాళ్లు. 11 ఏళ్ల మోడీ పాలనలో 11వ స్థానంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థ 4వ స్థానానికి వచ్చింది. 2028కి 3వ స్థానానికి చేరుతుంది. 2047లో వందేళ్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకునే నాటికి ప్రపంచంలోనే శక్తివంతంగా మనదేశం నిలుస్తుంది 2047 నాటికి దేశంలో ఏపి నంబర్ వన్ రాష్ట్రం కావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మనది డెడ్ ఎకానమీ అన్నారు. ఎవరిది డెడ్ ఎకానమీనో భవిష్యత్ నిర్ణయిస్తుంది. మనది గుడ్ ఎకానమీ అని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ బాధ్యత కల్గిన మనం భావితరాలకు తెలిసేలా మూడు రంగుల జెండాను ప్రాముఖ్యతను మన పిల్లలకు తెలియజేసేలా అందించాలన్నారు. 140 కోట్ల ప్రజల ఆత్మ గౌరం మువ్వన్నెల జెండా రూప శిల్పి మన ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం మనందరికీ గర్వకారణమన్నారు.

ఏపి సృజనాత్మక, సంస్కృతి సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటినికి పురిటిగడ్డ మన విజయవాడ అని అన్నారు. మూడు రంగుల జెండా మన ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచానికి మన సత్తాను తెలియజేశామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ కొన్ని దశాబ్దాల పోరాటాల ఫలితమే భారత దేశ స్వాతంత్రం అని అన్నారు.. తరతరాల పోరాటాల ఫలితమే ఆగస్టు 15న మువ్వన్నెల జాతీయ జెండాను ఎగరువేస్తున్నామన్నారు. త్యాగధనుల కలలను సాకారం చేసే దిశగా భారత్ నిర్మాణం జరుగుతుందన్నారు. 100 సంవత్సరాల స్వాతంత్ర్యానికి చేరువ అవుతున్న వేళ వికసిత్ భారత్ లక్ష్యానికి చేరువ కావాలని అదేవిధంగా స్వర్ణాంధ్ర 2047 సాకారం కావాలన్నారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 ద్వారా రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామి చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. పరాయి పాలనలో మగ్గుతున్న దేశ స్వాతంత్ర్య కోసం ప్రయత్నించిన ఎంతో మంది మహానుభావులను గౌరవించే బృహత్తర కార్యక్రమం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం అన్నారు. భారత దేశంలో జాతీయ భావాన్ని మన గుండెల్లో నెలకొల్పేలా చేసింది మన మువ్వన్నెల జెండా అని కొనియాడారు. జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య మన ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం మనందరికీ గర్వకారణం అన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులకు చెందిన గద్దె సత్యన్నారాయణ సతీమణి గద్దె సుశీల, రామపిళ్ల నరసాయమ్మ కుమార్డు జయప్రకాష్, సదరుబోయిన నాగరాజు సతీమణి మంగాదేవి లను ముఖ్యమంత్రి శాలువాతో సత్కరించి, మెమొంటో అందించారు.

మువ్వన్నెల జెండా కథ పుస్తకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి కి భాషా సాంస్కృతిక శాఖ సిఇఒ వేగుళ్ల మల్లిఖార్జునరావు గీసిన జాతీయ జెండా రూప శిల్పి పింగళి వెంకయ్య చిత్ర పటాన్ని ముఖ్యమంత్రి కి బహుకరించారు..కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణ, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం, జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ, తదితరలు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

12-08-2025,మంగళవారం(సంకట చతుర్థి)
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
తదియ ఉ.8.41
పూర్వాభాద్ర ఉ.11.52
వర్జ్యం : సా.5.11 - 7.06
దు.ఉ.8.25-9.16, రా.11.41-12.32
శుభసమయం:ఉ.6.30-7.15, సా.6.45-7.25
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం** :ఆర్థిక లావాదేవీలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**వృషభం** : నూతన వ్యాపారాలు పురోభివృద్ధి ఉంటాయి. పరిశ్రమలలో ఏర్పడిన అవరోధాలు తొలుగుతాయి.

**మిథునం**: ఆప్తుల సలహాలతో నూతన కార్యక్రమాలను చేపడతారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కర్కాటకం**:పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. సోదరుల నుండి ధనలాభం పొందుతారు.

**సింహం**: నూతన పెట్టుబడులకు అనుకూలంగా ఉంటుంది. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**కన్య** : సోదరులతో ఏర్పడిన ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. ప్రయాణాలు.

**తుల** : ఉద్యోగాలలో ఆకస్మికమైన మార్పులు చోటుచేసుకుంటాయి. సన్నిహితుల నుండి శుభవార్తలు.

**వృశ్చికం**:ముఖ్యమైన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**ధనుస్సు**: విలువైన వస్తువులు, వస్త్రాలు కొనుగోలుచేస్తారు. సంఘంలో ప్రత్యేక గౌరవం లభిస్తుంది.

**మకరం**: అరుదైన అవకాశం వెతుక్కుంటూ రాగలదు. వాటిని సద్వినియోగం చేసుకొంటారు.

**కుంభం**: దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. నూతన కాంట్రాక్టులు లభిస్తాయి.

**మీనం** : దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా వుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రాహుల్ అరెస్టు

>> సుమారు 300 మంది లోక్‌సభ రాజ్యసభ విపక్ష ఎంపిలు పాల్గొన్నారు. ఈ ర్యాలీకి ఎలాటి ముందస్తు అనుమతి తీసుకోకపోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. సంసద్ మార్గ్‌లో భారీగా పోలీసులు మొహరించారు. ఈ రహదారిని బ్లాక్‌చేసి బారికేడ్లుపెట్టారు. దీనితోపరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అఖిలేష్‌యాదవ్ సహా కొంతమంది ఎంపీలు బారికేడ్లు దూకేందుకు యత్నించారు. వాటిపైకి ఎక్కి నిరసన తెలిపారు. పోలీసులు వారిని నిలువరించడంతో ఎంపిలుఅక్కడే బైఠాయించి నిరసనలు తెలిపారు. దీనితో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని బస్సుల్లో అక్కడినుంచి తరలించారు. బీహార్ సమగ్రసవరణ బీహార్‌సర్ సర్వే సహా పలు అంశాలపై మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని కాంగ్రెస్‌నేత జైరామ్‌రమేష్ ఈసీకి లేఖరాసారు. ఇందుకు అనుమతించిన కేంద్ర ఎన్నికల సంఘం విపక్షాలతో భేటీకి అంగీకరించింది. అయితే 30 మంది విపక్ష ఎంపిలు మాత్రమే సమావేశానికి రావాలని చెపుతూ సోమవారం మధ్యాహ్నం అపాయింట్‌మెంట్ ఇచ్చింది. దీనితోనే విపక్ష ఎంపిలందరూ ఎన్నికల సంఘానికి ర్యాలీ తీయడంతో అనుమతులు లేవని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# నిందితునికి యావజ్జీవం

>> జైలు శిక్ష రూ.10,000ల జరిమానా విధిస్తూ అనంతపురం ఫోక్సో కేసుల స్పెషల్ కోర్టు జడ్జి చినబాబు తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ వి.రత్న తెలియజేశారు. ఎస్పీ అందించిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి, శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం రూరల్ పరిధిలోని అప్ గ్రేడ్ పోలీసు స్టేషన్లో క్రైమ్ నంబర్: 172/2024 అండర్ సెక్షన్ 103,238,65 (2) 66 బిఎన్ఎస్ యాక్ట్ క్రింద, సెక్షన్ 5 ఆర్/డబ్ల్యూ 6 యాక్ట్ ఆఫ్ హిందూపురం రూరల్ పిఎస్ వైట్ సెక్షన్ నెంబర్ 92/2024 గల ఈకేసులో చిన్నారి తల్లి ఫిర్యాదు మేరకు అప్ గ్రేడ్ సిఐ శ్రీనివాసులు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అప్పటి డిఎస్పి ఇన్వెస్టిగేషన్ అధికారి అయిన, కన్జక్షన్, ప్రస్తుత డి.ఎస్.పి కెవి మహేష్, సిఐ ఆంజనేయులు దర్యాప్తు చేపట్టి ఈ కేసులో చార్జ్ షీట్ దాఖలు చేశారన్నారు. 17 మంది సాక్షులను ప్రవేశపెట్టిగా, అన్ని కోణాల్లో ఈ కేసును సమగ్రంగా విచారించిన అనంతపురం పోక్సో కోర్టు జడ్జి, చినబాబు, నిందితుడి గంగాధర్ కి సోమవారం యావజ్జీవ కారాగార శిక్ష, 10,000 జరిమానాతో పాటు సాక్ష్యాన్నితారుమారు చేసే ప్రయత్నం చేసినందుకు ఐదు సంవత్సరాలు జైలు శిక్ష 10,000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారన్నారు. పక్కాగా దరాప్తు చేసిన డీఎస్పీలు కంజక్షన్, కెవి మహేష్, సి ఐ శ్రీనివాసులు, అప్ గ్రేడ్ సిఐ ఆంజనేయులు, ప్రాసిక్యూషన్ తరుపున వాదించిన స్పెషల్ ఎపిపి ఈశ్వరమ్మ, సుజన, లక్ష్మీ నారాయణ , కోర్టు కానిస్టేబుల్ మల్లికార్జున, కానిస్టేబుల్ పవన్ కుమార్, కోర్టు లిఐసన్ ఆఫీసర్ ఏఎస్ఐ శ్రీనివాసులను జిల్లా ఎస్పీ అభినందించారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ సంఘటన చోటుచేసుకున్న కొద్ది రోజులలోనే జిల్లా ఎస్పీ కేసును సీరియస్‌గా తీసుకోవడంతో పాటు, కొత్త బి.ఎన్.ఎస్ చట్టాల ప్రకారం, నేరస్తుడికి శిక్షపడేందుకు ఎంతో చొరవ తీసుకున్నారు. దీంతో నేరస్తుడికి సోమవారం యావజ్జీవకారాగార శిక్ష తీర్పు వెలువరించడంతో, రాష్ట్ర ఉన్నతస్థాయి పోలీస్ అధికారులు జిల్లా ఎస్పీని ప్రశంసించారు.

12-08Pg3 gnt_12-08Pg3 gnt.qxd 8/11/2025 11:49 PM Page 1



# కార్మికుల భద్రత, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- పరిశ్రమల్లో భద్రతకు పెద్దపీట వేస్తున్నాం
- కార్మికుల ఆరోగ్య భద్రతపై దృష్టి పెట్టాం
- ఇఎస్ఐ వైద్యశాలల్లో 500 ఖాళీల భర్తీకి అనుమతి: మంత్రి సుభాష్




అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న మంత్రి వాసంశెట్టి సుభాష్

**విజయవాడ, ఆగస్టు 11, ప్రభాతవార్త ప్రతినిధి** :కార్మికుల భద్రత, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, కార్మికుల ఆరోగ్య రక్షణకు కృషి చేస్తున్నామని రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్ అండ్ వైద్య భీమా సేవల శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఈఎస్ఐ వైద్యశాల ప్రాంగణంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో సీఎస్ఆర్ ఫండ్స్ తో ఏర్పాటు చేసిన 2 అంబులెన్స్ లను మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ఈఎస్ఐ వైద్యశాలల్లో 500 ఖాళీలను త్వరలో భర్తీ చేయనున్నామని మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. అలాగే వైద్యశాలల్లో వైద్య పరికరాల కోనుగోలుకు అనుమతులు వచ్చాయన్నారు. ప్యాక్టరీల్లో జీరో ప్రమాదాల నివారణకు కూటమి ప్రభుత్వం శాయశక్తుల కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్లే గతేడాది కర్మా ప్రమాదాలు చోటు చేసు కున్నాయని, వాటి నివారణకు పలు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్మికుల ఆరోగ్య భద్రపై దృష్టి సారించామని వారికి అవసరమైన సేవలను 24 గంటలు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సేవలను మరింత విస్తృత పరచడంలో భాగంగా ఎస్ బి ఐ సహకారంతో సీఎస్ఆర్ ఫండ్స్ తో ఏర్పాటు చేసిన అంబులెన్స్ లను అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. కొద్ది రోజుల క్రితం యూనియన్ బ్యాంక్ సహకారంతో రూ. 43 లక్షల విలువైన అంబులెన్స్ ను ఈఎస్ఐ వైద్యశాలకు అందించడం జరిగిందన్నారు. ఈ అంబులెన్స్ ల్లో వెంటిలేటర్, ఈసీజీ తదితర రోగికి అత్యవసర పరికరాలు ఏర్పాటు చేయడమైనదన్నారు. కార్మికుల కోసం వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో భాగంగా రాష్ట్రంలో వైద్యశాలలు, 96 డిస్పెన్సరీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రమాదకరమైన రసాయన కర్మాగారాల్లో రికార్డుల మూల్యాంకనం చేయడానికి పరిశ్రమల్లో విద్యార్థులకు ఇంటర్న్ షిప్ లు కల్పించడానికి, ప్యాక్టరీల్లో భద్రకు సంబంధించి విశ్వవిద్యాలయాల నుంచి సాంకేతిక సహకారం తీసుకునేందుకు జెఎన్టీయూ కాకినాడ యూనివర్సిటీతో మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎంఓయూ చేసుకోవడం జరిగింది.

ఈ నెల 4 న శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, జేఎన్టీయూఅనంతపురం, ఏపీ ప్రొడక్టవిటీ కౌన్సిల్ తో కూడా ఒప్పందాలు చేసుకున్నామని మంత్రి వాసంశెట్టి సుభాష్ వివరించారు.

ఈ ఒప్పందాల్లో భాగంగా పరిశ్రమల్లో విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌కు అవకాశం కల్పిస్తామన్నారు.


## వైద్య కళాశాలల్లో ర్యాగింగ్ మాటే వినపడకూడదు

### - మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య కళాశాలల్లో ర్యాగింగ్ మాటే వినపడకూడదని ఏపీ వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ కీలకాదేశాలు జారీ చేసారు. అవగాహనా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో చైతన్యం తేవాలన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో రాష్ట్రంలోని వివిధ మెడికల్ కాలేజీల్లో ర్యాగింగ్ అంశంపై జరిగిన సమావేశంలో ర్యాగింగ్ అంశంపై మంత్రి అధికారులతో పలు అంశాలపై చర్చించి ఆదేశాలు జారీ చేసారు. వైద్య కళాశాలల్లో యాంటీ ర్యాగింగ్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో చైతన్యాన్ని తీసుకురావాలన్నారు.. కొత్తగా జాయిన్నైన విద్యార్థులతో సత్ప్రవర్తనతో మెలిగే వాతావరణాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో తీసుకు రావాలన్నారు. విద్యార్థులకు సద్భావన, ఆహ్లాదపూర్వకమైన వాతావరణం కలిగించే బాధ్యత సీనియర్ విద్యార్థులు తీసుకోవాలన్నారు. విద్యార్థులతో అభ్యంతరకరంగా, అసభ్యకరంగా, అనైతికంగా వ్యవహరించినట్లయితే అది ర్యాగింగ్ కిందకు వస్తుందన్నారు, సహచరులతో అమానుషంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకు నేందుకు వెనుకాడమన్నారు. ాతీయ వైద్య కమిషన్ తాజాగా జారీచేసిన మార్గదర్శకాల ప్రకారం మంగళవారం నుంచి ఈ నెల 18 వరకు యాంటీ ర్యాగింగ్ పై అవగాహనా కార్యక్రమాల్ని నిర్వహించాలి.

# తిరుమల సమాచారం

## టిటిడి ట్రస్ట్‌లకు రూ.20లక్షలు విరాళం




**తిరుమల,ఆగస్ట్ 11ప్రభాత వార్తప్రతి నిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు, పథకాలకు భక్తులైన దాతలు తమవంతుగా విరాళా లందించి అవసరమైన వారికి సేవలందించేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా రుచిగా శుచిగా అందిస్తున్న ఉచిత అన్నప్రసాదం ట్రస్ట్‌కు బెంగుళూరుకు చెందిన చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ఎస్ఎన్‌విఎల్ నరసింహరాజు దాత ఎస్వీ అన్నప్రసాదంకు 10లక్షలు, ఎస్వీ ప్రాణదానట్రస్ట్‌కు 10లక్షలు రూపాయలు విరాళం ఇచ్చాడు. 20లక్షలు రూపాయలు విరాళాల చెక్కులను సోమవారం ఉదయం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి తిరుమలలో అందజేశారు.

## 16న కృష్ణాష్టమి - 17న ఉట్లోత్సవం

**తిరుమల,ఆగస్ట్ 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలను టిటిడి ఘనంగా నిర్వహిస్తుంది. ప్రతి ఏడాది శ్రావణమాసంలో అష్టమితిధిన ఈ పర్వదినం జరుగుతుంది. సాక్షాత్తు ద్వాపరయుగంలో శ్రీకృష్ణపరమ్మాతుడే కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించారని పురాణాల కథనం. ఈ నేపథ్యంలో కృష్ణాష్టమిని అత్యంత వేడుకగా జరిపిస్తారు. ఈనెల 16వతేదీ శనివారం ఉదయం కృష్ణాష్టమి ఆస్థానం జరుగుతుంది. బంగారువాకిలిలోని ముఖమండపంలో రాత్రి 8గంటల నుండి గోకులాష్టమి ఆస్థానం నిర్వహిస్తారు. సర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామిని, ఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవిభూదేవి అమ్మవార్లకు కృష్ణస్వామికి ఏకాంత తిరుమంజనం జరిపిస్తారు,. ఆ తరువాత 17వతేదీ ఆదివారం ఉదయం గోగర్భమ్‌డ్యామ్ ఉద్యానవనంలో కాళీయ మర్ధనుడికి ఉద్యానవనవిభాగం ఆధ్వర్యంలో విశేష అభిషేకాలు, పూజలు చేస్తారు. ప్రసాద నివేదిన జరుగుతుంది. స్థానిక యువకులు ఉట్టి కొట్టడం పరిపాటి. తిరుమల స్థానికులు అన్నదానం చేస్తారు.

ఆ తరువాత శ్రీదేవి భూదేవి సమేతుడై మలయప్పస్వామి ఆలయం ముందుకు వచ్చి అక్కడ ఏర్పాటుచేసిన ఉట్లోత్స వంలో పాల్గొంటారు. అనంతరం ఆలయ మాఢవీధుల్లో ఉట్లను యువత ఉత్సా హంగా కొట్టడాన్ని స్వామివారు స్వయంగా పర్యవేక్షిస్తారు. ఈ సందర్భంగా 17వతేదీ ఆలయంలో జరిగే పలు సేవలు రద్దయ్యాయి.

## జోరువానలతో మాల్వాడిగుండం జలాశయం పరవశం



**తిరుమల,ఆగస్ట్ 11ప్రభాతవార్తప్రతినిధి:** అల్పపీడనం ప్రభావంతో గత ఐదురోజులుగా తిరుమల, తిరుపతిలో కురుస్తున్న బలమైన వర్షాలకు తిరుమల కొండల్లోంచి జల పాతాల హోయలు ప్రవాహం మారాయి. శేషాచలంఅడవిలోని సప్తగిరులపైనుండి ఎన్నో రకాల ఔషధమూలికలతో కూడిన వాననీరు కొండపై నుండి అవ్వాచారికోన, మాల్వాడి గుండం, కపిలతీర్థం జలాశయం దుముకుతున్నాయి. సోమవారం ఉదయం నుండి జలపాతాలు ప్రవహిస్తున్నాయి. ఈ తెల్లటిపాలనీటిపొంగు భక్తులను పరవశుల్ని చేస్తున్నాయి. తిరుమల నుండి దిగే మొదటిఘాట్‌లో చివరమలుపు దాటాక మల్వాడిగుండం ప్రవాహం వస్తోంది. దీన్ని చూడటానికి భక్తులు ఆసక్తిచూపుతున్నారు. అంతేగాక కొందరు వాహనదారులు సెల్ఫీలుతీసుకునేందుకు ఉత్సాహం చూపుతున్నారు. అక్కడ ఎలాంటి ప్రమాదం చోటుచేసుకోకుండా భద్రత సిబ్బంది ఉన్నారు.

## వైసిపి రవీంధ్రనాథ్‌రెడ్డి పై కేసు నమోదు

**తిరుమల,ఆగస్ట్ 11ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్య క్షేత్రం తిరుమలలో రాజకీయవ్యాఖ్యలు చేయ రాదని నిషేధం ఉన్నా, నిబంధనలు ఉల్లం ఘించి రాజకీయవ్యాఖ్యలు చేసిన మాజీ సిఎం వైఎస్ జగన్ మేనమామ కడప జిల్లా వైసిపి అధ్యక్షుడు రవీంధ్రనాథ్‌రెడ్డిపై టిటిడి విజిలెన్స్ అధికారులు సోమవారం కేసు నమోదు చేశారు. ఆలయం ముందు ఆదివారం ఉదయం ఆయన కూటమి ప్రభుత్వంపై రాజకీయంగా విమర్శలు చేయడం దుమారం రేపింది. విజిలెన్స్ అధికారుల ఫిర్యాదుపై తిరుమల పోలీసులు న్యాయాధికారుల అభిప్రాయం మేరకు కేసు నమోదు చేయడం సంచలనంగా మారింది.



## ప్రధానమంత్రి నరేంద్రమోడీని కలిసిన ఎంపి వేమిరెడ్డి

**నెల్లూరు రూరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ఢిల్లీలో ప్రధానమంత్రి కార్యాలయానికి ఇతర ఎంపీలతో కలిసి ఎంపీ వేమిరెడ్డి వెళ్ళారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డిని ప్రధాని నరేంద్ర మోడీ ఆప్యాయంగా పలకరించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆపరేషన్ సింధూర్ ద్వారా మన దేశ సైనిక పరాక్రమాలను ప్రదర్శించారని ప్రధానమంత్రిని కొనియాడారు. నరేంద్ర మోడీ సారధ్యంలో దేశం మరింత పురోగమిస్తుందని ఎంపీ వేమిరెడ్డి పేర్కొన్నారు.

# శ్రీవారి దర్శనంలో 'శ్రీవాణి'కి డిమాండ్



**అదనంగా మరో 400 టిక్కెట్లు ఆఫ్‌లైన్‌లో జారీకి యోచన!**

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రోజుకు సుమారుగా లక్షమంది వరకు భక్తులు ...30వేలమంది వరకు ఎటువంటి దర్శన టిక్కెట్లు, టోకెన్లు లేకుండా సాధారణ సర్వదర్శనంలో ప్రవేశం...20వేల మంది వరకు ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు...మరో 25వేల వరకు ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు....మరో ఐదారువేల వరకు ఆర్జితసేవలటిక్కెట్ కలిగిన భక్తులు, విఐపి బ్రేక్ దర్శనాలు ఇలా పలు రకాలుగా తిరుమలకు వస్తున్నారు. అయినా ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ఆనందనిలయంలో బంగారువాకిలిలో కులశేఖరపడివద్ద నిలబడి వీక్షించే అవకాశం ఉన్న "శ్రీవాణి బ్రేక్"(10,500 రూపాయలు టిక్కెట్)దర్శనాలకోసం విపరీతమైన డిమాండ్ భక్తుల నుండి కనిపిస్తోంది. రోజువారీగా ఆన్‌లైన్‌లో మూడునెలల ముందే వెయ్యిటిక్కెట్లు లెక్కన జారీచేసేశారు. అదేగాక ఆఫ్‌లైన్‌లో తిరుమలలోని అన్నమయ్యభవనం సమీపంలో ప్రత్యేక కౌంటర్‌లో 800 టిక్కెట్లు, రేణిగుంట విమానాశ్రయంలో 200 టిక్కెట్లు ఉదయం వేళ జారీఅవుతున్నాయి. తిరుమలలో ఉదయం 10గంటలకు జారీచేసే ఈ టిక్కెట్ల కోసం ఉదయం 6గంటలనుండే భక్తులు బారులుతీరి నిలబడుతున్నారు. ఎటువంటి సిఫార్సులు లేకుండా..ఎవరీ ప్రమేయం అవసరం లేకుండా నేరుగా క్యూలైన్‌కు చేరుకుంటే ముందు వచ్చినవారికి ముందు అన్న విధంగా టిక్కెట్లు జారీ చేస్తారు. 800 శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్ల కోసం వెయ్యమంది నుండి 1200మంది భక్తులు వరకు బారులుతీరి ఉంటున్నారు. అంత డిమాండ్ ఉండటంతో ప్రస్తుతం శ్రీవాణి టిక్కెట్లు మరో 400 వరకు ఆఫ్‌లైన్‌లో జారీ చేసేందుకు టిటిడి అధికారులు ఆలోచన చేస్తున్నారు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులకు ఏరోజుకారోజు సాయంత్రం 4.30గంటలకు వైకుంఠమ్ 1 క్యూ కాంప్లెక్స్ ద్వారా శ్రీవారి దర్శనం చేయిస్తున్నారు. ఇలా వెయ్యిమంది భక్తులు దర్శనానికి సుమారుగా రెండుగంటల సమయం కేటాయిస్తున్నారు. ఈ దర్శనం లిస్ట్ -1 ఆలయంలోపల స్వామివారి దగ్గరగా వెళ్ళి మరీ వివిఐపిల్లా ఆశీస్సులందుకునే భాగ్యం కలుగుతుంది. దీనికోసం సామాన్యభక్తులు ,ధనవంతులు భక్తులు శ్రీవాణిదర్శనాలకు సుముఖత చూపుతున్నారు. కలియుగప్రత్యక్ష దైవం వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామిని ఆలయంలోపల మరింత దగ్గరగా దర్శనం చేసుకునే సదుపాయం ఉన్న శ్రీవాణి దర్శనాల టిక్కెట్ కోసం భక్తులు భారీగా డిమాండ్ ఉంది. దీంతో టిక్కెట్లు జారీని మరింత సౌలభ్యం చేయడానికి వీలుగా భక్తులకు ముందుగానే టోకెన్ విధానం అమలుచేస్తున్నారు. ఉదయం 7గంటలకు క్యూలైన్‌లో నిలబడిన భక్తులకు టోకెన్ అందులో భక్తుని పేరు, వరుస సంఖ్య, చరవాణి నంబర్ వేస్తున్నారు. ఈ టోకెన్లు తీసుకున్న భక్తులు మధ్యాహ్నం 1గంట లోపు కౌంటర్‌వద్దకు చేరుకుని టిక్కెట్ పొందవచ్చు. దీనివల్ల ఎన్ని టిక్కెట్లు జారీ అయ్యాయి, ఎన్ని ఉన్నాయి అనే సమాచారం ముందుగానే భక్తులు తెలుసుకునే వీలుకలిగింది. ఉదయం నుండి గంటల తరబడి క్యూలో నిలబడే అవకాశం ఉండదు. ఈ క్యూలైన్ నిర్వహణ, టిక్కెట్ల జారీ విషయాన్ని స్వయంగా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పర్యవేక్షిస్తున్నారు. టోకెన్ జారీ వల్ల ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన టిక్కెట్లు అందుకునే వెసలుబాటు కలిగింది. ఇంకా రానున్న రోజుల్లో ఈ శ్రీవాణి దర్శనాల భక్తులకు వారివారి చరవాణిలకు (మొబైల్‌నంబర్లకు)టిక్కెట్ మెసేజ్ పంపితే టిక్కెట్లు పొందే సులభవిధానం అమలుచేసే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నారు. రానున్న రోజుల్లో సామాన్యభక్తులు కూడా దేవదేవుడిని మరింత దగ్గరగా ప్రశాంతంగా దర్శనం చేసుకునే వీలుకల్పిస్తున్నారు.

## శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే మృతి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 11 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యుడు తాటిపర్తి చెంచురెడ్డి (93) సోమవారం చికిత్స పొందుతూ మృతి చెందారు. శ్రీకాళహస్తినియోజకవర్గంలో అలుపెరగని రాజకీయ నాయకుడుగా ప్రజల గుండెల్లో నిలిచిన ఆయన చివరి దశలో వైకాపా మద్దతుదారుడుగా నిలిచారు. 1970 నుంచి న్యాయ వృత్తిలో రాణించిన ఆయన 1976-77లో జనతా పార్టీలో చేరటంతో రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. ఐదు సార్లు శాసనసభ్యుడుగా పోటీ చేసిన ఆయన 1988లో ఉప ఎన్నికల్లో సుమారు 4500 ఓట్లుతో గెలిచారు. నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడ్డారు. తాను, తనను నమ్ముకున్న వారికి న్యాయం చేయటంలో రెండవ అభిప్రాయం లేకుండా పని చేసే ఆయన కాంగ్రెస్ పార్టీలో రాణించారు. 1988 ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచారు. ఆ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి తరఫున సాక్షాత్తు ఎన్‌టిరామారావు మూడు రోజుల పాటు నియోజకవర్గంలోని గ్రామ గ్రామాల్లో ప్రచారం చేసినా ప్రయోజనం లేక పోయింది. 2019 తరువాత ఆయన వైకాపా పార్టీకి మద్దతుదారుడుగా నిలిచారు.


## అదుపు తప్పి బోల్తాకొట్టిన కారు.. ఒకరి మృతి - పలువురికి గాయాలు

**దగదరి (నెల్లూరు), ఆగస్టు 11, ప్రభాతవార్త :** దగదర్తి మండల ప్రాంతమైన సున్నబట్టి జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బంధువులు ఇచ్చిన సమాచారం మేరకు.. బెంగుళూరులోని యలహంక నందు నివాసముంటున్న పినపాటి రత్నరాజు(83) తన కుటుంబ సభ్యులతో కలిసి బెంగుళూరు నుంచి తెనాలికి కారులో వెళ్తూ ఉండగా సోమవారం ఉదయం సుమారు 6.30గంటల ప్రాంతంలో నెల్లూరు జిల్లా దగదర్తి మండలంలోని జాతీయ రహదారి 16పై నెల్లూరు నుంచి కావలికి వెళ్తు రోడ్డు నందు సున్నబట్టికి సుమారు 2 కిలోమీటర్ల ముందు రత్నరాజు ప్రయాణిస్తున్న కారుని నడుపుతున్న రత్నరాజు అల్లుడు వంశీ సదరు కారుని అతి వేగంగా అజాగ్రత్తగా నడపటం వలన కారు అదుపు తప్పి

రోడ్డు పక్కన తిరగబడగా.. అందులో ప్రయాణిస్తున్న రత్నరాజు అక్కడికక్కడే మృతి చెందగా రత్నరాజు భార్య విజయకుమారికి ఎడమ చెయ్యికి గాయం అయింది.

# రొయ్యల సాగుకు సాంకేతిక రుణ సౌకర్యం

### - నాబార్డ్, ఎపిజిబి, ఆక్వా ఎక్ఛేంజ్ ఒప్పందం



నాబార్డ్ ఏపీజీబీ ఆక్వా ఎక్ఛేంజ్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించిన కార్యక్రమంలో రూ.1.25కోట్లు రుణ మంజూరు పత్రాలను రొయ్యి సాగుదారులకు అందిస్తున్న దృశ్యం

**విజయవాడ.ఆగస్టు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఆక్వాకల్చర్ రంగంలో సాంకేతిక ఆధారిత రుణ సౌకర్యాలకు నాంది పలుకుతూ, నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్., రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్). ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ (ఏపీజీబీ)లు ఆక్వా ఎక్స్ఛేంజ్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. సోమవారం విజయవాడలో జరిగిన ఈ ఒప్పందం కింద రొయ్యల సాగుదారులకు ఐఓటీ పరికరాల వినియోగంతో కూడిన ప్రత్యేక రుణ మోడల్‌ను పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాబార్డ్ ఉప మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ.కె. సూద్ హాజరయ్యారు. నాబార్డ్ ఆంధ్రప్రదేశ్‌ప్రాంతీయ కార్యాలయచీఫ్ జనరల్ మేనేజర్(సీజీఎం) ఎం.ఆర్. గోపాల్, ప్రధాన కార్యాలయ సీజీఎంలు మణికుమార్, డాక్టర్ ఏ.వి. భవానీ శంకర్, ఏపీజీబీ ఛైర్మన్ శ్రీ ప్రమోద్‌కుమార్ రెడ్డి, శ్రీమతి రేణు నాయర్, జనరల్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఅలాగే ఆక్వా ఎక్స్ఛేంజ్ సీఈఓ పవన్ కృష్ణ కొసరాజుపాల్గొన్నారు.

ఈ భాగస్వామ్యం ద్వారా రొయ్యల సాగుదారులను తక్కువ వడ్డీ రేట్లతో అధికారిక రుణ వ్యవస్థలోకి తీసుకువస్తూ, అనధికార రుణాలపై ఆధారాన్ని తగ్గించనున్నారు. ఐఓటీ పరికరాల వాడకంతో నీటి నాణ్యత, ఆహార వినియోగం, వ్యాధి నియంత్రణ వంటి అంశాలను తక్షణమే పర్యవేక్షించవచ్చు. ఇది ఉత్పాదకతను పెంచి, ప్రమాదాలను తగ్గించి, సాంకేతిక ఆధారిత స్థిరమైన ఆక్వాకల్చర్‌కు సహకరిస్తుంది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, భారత రొయ్యల ఎగుమతుల్లో కీలక స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఆక్వాకల్చర్ రంగ సామర్థ్యాన్ని మరింతగా విస్తరించేందుకు సాంకేతికతను, సంస్థాగత మద్దతును సమన్వయంతో వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే, రాష్ట్రవ్యాప్తంగా స్థిరమైన ఆక్వాకల్చర్ ఫైనాన్సింగ్ నమూనాగా విస్తరించే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూ.1.25 కోట్లు విలువైన రుణ మంజూరు పత్రాలను ఐదుగురు రొయ్యల సాగుదారులకు అందజేయగా, ఐఓటీ పరికరాలను కూడా పంపిణీ చేశారు గ్రామీణాభివృద్ధికి తన అచంచల నిబద్ధతను ప్రతిబింబిస్తూ, నాబార్డ్ ఎలూరు జిల్లాలోని బుట్టాయగూడెం, పోలవరం మండలాల 10 గ్రామాల్లో గిరిజన అభివృద్ధి ప్రాజెక్టు కోసం 346.27 లక్షల గ్రాంట్ మంజూరు చేసింది.

## రాష్ట్ర స్థాయి కవితల పోటీలలో విజేత డి నాగజ్యోతి శేఖం

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** డా. వి.వి. శోభ స్మారక రాష్ట్ర స్థాయి కవితల పోటీ ఫలితాలును మచిలీపట్నం సాహితీ మిత్రుల సంస్థ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, ప్రోగ్రామ్ కమిటీ ఛైర్మన్ వారణాసి సూర్యకుమారి, భావ తరంగణి భవిష్య సోమవారం మచిలీపట్నంలో విడుదల చేశారు. ప్రపంచ శాంతి గురించి లేదా దేశభక్తి గురించి "మచిలీపట్నం సాహితీ మిత్రులు" సంస్థ కవితల పోటీ రాష్ట్రవ్యాప్త ఆన్లైన్ పోటీలను నిర్వహించింది. పోటీకి మొత్తం 64 మంది కవులు వచన కవితలు, పద్యాలు, గేయాలు, మినీ కవితలు పంపారు. ఈ పోటీలలో విజేతలుగా శ్రీమతి డి నాగజ్యోతి శేఖర్ "శిథిల స్వప్నాలు" (వచన కవిత) కాకినాడ... ప్రథమ బహుమతి. రూ.2500 డా. సూర్యదేవర రవికుమార్ "ప్రపంచ శాంతి" (పద్యాలు) గుంటూరుకు ద్వితీయ బహుమతి. రూ. 1500 ఎన్ లహరి (వచన కవిత) "శాంతి సౌరభం" హైదరాబాద్‌కు తృతీయ బహుమతిగా రూ. 1000 కోరాడ అప్పలరాజు (వచన కవిత) "అమరత్వం" అనకాపల్లికి ప్రత్యేక బహుమతి. 500 రూ.గండికోట సుధీర్ కుమార్ (వచన కవిత) "ఆనందాల విరి" నెల్లూరుకు ప్రత్యేక బహుమతి.

## పులివెందుల ఎన్నికల్లో జోక్యానికి హైకోర్టు తిరస్కృతి

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల మార్పులో జోక్యాన్ని ఏపీ హైకోర్టు నిరాకరించింది. మరికొన్ని గంటల్లో పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. అలాంటి వేళ ఈ ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల మార్పుపై జోక్యం చేసుకోవాలంటూ వైసీపీ నేత, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం ఏపీ హైకోర్టు విచారణకు స్వీకరించింది. ఈ జడ్పీటీసీ ఎన్నికల్లో ఆరు పోలింగ్ బూత్‌లు మార్చాలంటూ లేళ్ల అప్పిరెడ్డి తన పిటిషన్‌లో స్పష్టం చేశారు. అయితే మరికొన్ని గంటల్లో పోలింగ్ జరుగుతుందని హైకోర్టుకు ఎన్నికల సంఘం తరఫున న్యాయవాదులు స్పష్టం చేశారు. అంతేకాదు.. ఎన్నికల ప్రక్రియ సైతం ప్రారంభమైందని కోర్టుకు వారు వివరించారు. ఈ నేపథ్యంలో ఏపీ హైకోర్టు పై విధంగా కీలక నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి వైఎస్ఆర్ కడప జిల్లాలోని పులివెందుల్లో జరగనున్న జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు జిల్లా ఉన్నతాధికారులు వెల్లడించారు. సోమవారం పులివెందుల్లో ఉన్నతాధికారులు మాట్లాడుతూ.. మండల కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లతోపాటు ఇతర పోలింగ్ సామాగ్రి చేరుకున్నాయని వివరించారు. మంగళవారం పులివెందుల జడ్పీటీసీ పరిధిలోని ఆరు గ్రామ పంచాయతీల పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరగనుంది. మొత్తం 10,601 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

## పోలవరం పూర్తయితే రాష్ట్రం సస్యశ్యామలం

**చిత్తూరు, ఆగస్టు 11 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మాధవ్ పేర్కొన్నారు. చిత్తూరు పర్యటన నిమిత్తం వచ్చి న రాష్ట్ర బిజెపి అధ్య క్షులు మాధవ్ సోమ వారం చిత్తూరు చాయ్ పే చర్చ, తిరం గా ర్యాలీ, లో పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
సుమారు రూ.10.50 లక్షల విలువ గల 2 పనులకు నిట్ నెం. 39 మరియు 40/EE/R&B/GNT/2025-26, తేది: 05.08.2025 ద్వారా ఆహ్వానింపబడుచున్నవి. వివరములకు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.apeprocurement.gov.in నందు చూడగలరు. టెండర్లు దాఖలు చేయుటకు చివరి తేది: 20.08.2025, మ.3.30గం. వరకు.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజను, గుంటూరు.
DIPR.NO. 17240/CL/ADVT/1/1/2022-23 తేది: 11.08.2025

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నెం. 03/టి.ఓ/ఇ-ప్రొక్యూర్‌మెంట్/2025-26, తేది: 07.08.2025
కార్యపాలక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుధ్య డివిజన్, గుంటూరు వారి కార్యాలయ పరిధిలో గ్రాంట్ ద్వారా సామూహిక మరుగుదొడ్ల నిర్మాణమునకు సంబంధించిన ఒక పనికిగాను అంచనా విలువ: రూ.21.00 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరడమైనది. టెండరు డాక్యుమెంట్లను ఇ-సైటు నందు తేది: 13.08.2025 నుండి www.apeprocurement.gov.in లో చూడగలరు.
సం/-. కార్యపాలక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుధ్య డివిజన్, గుంటూరు.
DIPR.NO. 17237/CL/ADVT/1/1/2022-23 తేది: 11.08.2025

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governorpet, Vijayawada - 520 002 (A.P.)
NIT No. 18/MAU61-USI0HB(OTH)/321/2025-CETT Dt : 11.08.2025
E PROCUREMENT TENDER NOTICE
NAME OF WORK: "Providing of Housekeeping, Sanitation, Pest Control Services, Technical Services and for supply of house keeping material for sanitation etc., for the building of AP High Court i.e., High Court Main Building, Annexe building, Six Temporary Court Halls Building, High Court Digitization Center building & External area at Nelapadu for a period of One year"– Estimate Cost Rs.360.00 Lakhs. The bid can be downloaded on AP e-procurement portal from 14.08.2025 to 29.08.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid 29.08.2025 up to 15.00 Hrs, Technical bid opening 29.08.2025 @ 16.00 Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.
E PROCUREMENT SHORT TENDER NOTICE
NIT No.71/MAU61-ADMN0IS(APSW)/17/2025-IS Dt. 08.08.2025
NAME OF WORK: APCRDA-"RFP for Selection of Solution Provider to Configure, Customize, Integrate, Implement and Maintain ICT Platform for Construction Management for APCRDA and ADCL for the period of 2 years". The bid can be downloaded on AP e-procurement portal from 12.08.2025 to 20.08.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid is 20.08.2025 up to 15.00 Hrs, Technical bid opening 20.08.2025 @ 16.00 Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.
Sd/- Commissioner, APCRDA, Vijayawada

pnb Housing Finance Limited
Ghar Ki Baat
అనుబంధం-IV-A - స్థిరాస్తి/లు యొక్క ఇ-వేలం బహిరంగ విక్రయ ప్రకటన
011-23357171, 23357172, 23705414, www.pnbhousing.com
B.O: గుంటూరు: GB ప్రైమ్ 31-4-363, 1వ అంతస్తు, అరండల్‌పేట్, 4వ లేన్, గుంటూరు-522002 ల్యాండ్ మార్క్: హెల్స్ హాస్పిటల్ ప్రక్కన

| (A) | (B) | (C) | తనఖాపెట్టబడిన ఆస్తుల వివరణ (D) | (RP) (E) | (F) | (G) | (H) | (I) | (J) | (K) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| HOU/GNTR/0619/711668 | రూ. 4753424 & 11-01-24 | భౌతికంగా స్వాధీనం | ఫ్రైమ్ ఆర్కేడ్, రెండవ అంతస్తు, 302 (3వ బ్లాక్), ఫ్రైమ్ ఆర్కేడ్, డి.నం.496, బ్లాక్-5, గోరంట్ల గ్రామం, కొరిటెపాడు సబ్, గుంటూర్, ఆంధ్రప్రదేశ్-522034, ఇండియా. | రూ. 4152000 | రూ. 415200 | 29-08-2025 | రూ. 10,000 | 18.08.2025 ఉ.11.00 గం. నుండి సా.5.00 గం. | 30.08.2025 మ.02.00 గం. నుండి మ.3.00 గం. | తెలియదు |

www.bankeauction.com
ప్రదేశం: గుంటూరు, తేది: 12.08.2025

ఘర్షణల వల్ల శక్తి వృథా అవుతుంది. హెచ్చుతగ్గులు వస్తాయి. ఆందోళనలు చెలరేగుతాయి. అశాంతి కలుగుతుంది.

- ఐ.జాన్సన్

# 'సర్' కొత్త సవాళ్లు!

దేశంలో 'ఓట్ల చోరీ' జరుగుతోందన్న సరికొత్త ఆరోపణలతో 'కాంగ్రెస్' పార్టీ ఎన్నికల సంఘంతో ఓ చిన్న సైజు యుద్ధమే ప్రకటించింది. బీహార్ ప్రత్యేక ఓటర్ల రివిజన్ కార్యక్రమం మొదలెట్టక ముందు, తర్వాత జరుగుతున్న తతంగాన్ని విపక్షాలు ఏ విధంగానూ అంగీకరించలేకపోతున్నాయి. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ 'ఓట్ల దొంగతనం' విషయమై తీవ్ర ఆరోపణలకు కొనసాగింపుగా ఇప్పుడు 'ఓటు చోరీ' వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ఓటర్ల డిజిటల్ జాబితాలు బయటపెట్టాలని డిమాండ్ చేసిన నేపథ్యంలోనే ఈ వెబ్‌సైట్ రూపకల్పన జరిగింది. 'ఓటు చోరీ' వ్యవహారాన్ని బట్టబయలు చేయడం చాలా కీలకమంటూ రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా వీడియోను సమస్త ప్రజానీకానికి అందేలా విడుదల చేశారు. గత పదేళ్ల ఎలక్ట్రానిక్ ఓటర్ల జాబితాను, వాటికి సంబంధించిన వీడియో రికార్డింగ్‌లను అందించాలని కోరుతూ ఆగస్టు 8న బెంగుళూరు ఫ్రీడమ్ హాల్‌లో జరిగిన బహిరంగ సభలో రాహుల్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం బిజెపి కలిసి ఓటు అక్రమాలకు పాల్పడ్డాయని ఢంకా భజాయించి చెప్పారు. అంతకు ముందే కర్ణాటక రాష్ట్రంలోని మహదేవపురం అసెంబ్లీ సెగ్మెంట్ లెక్కలనా సరాగా చేసుకొని రాహుల్ ఢిల్లీలో పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ఇచ్చారు. తాజాగా కర్ణాటక ఎన్నికల కమిషన్ రాహుల్ గాంధీ ఆరోపణలకు సంబంధించి ఆధారాలను కోరారు. ఈ అంశంపై కాంగ్రెస్ ఢిల్లీలో పార్లమెంటు నుంచి ఇసి కార్యాలయానికి ర్యాలీ ప్రారంభించింది. రాజధాని నగరం విపక్షాల నినాదాలు, వాగ్వాదాలతో దద్దరిల్లింది. ఇండియా కూటమిలోని 25 పార్టీల ఎంపిలూ ఇందులో పాల్గొన్నారు. బిజెపి ఎలక్టోరల్ మోసాలకు పాల్పడి గెలుస్తోందన్న విషయంలో నిజనిర్ధారణ చేసే దిశగా కాంగ్రెస్ ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో డిజిటల్ ఓటరు జాబితా కోసం ఎన్నికల సంఘానికి ఎక్కడికక్కడ విజ్ఞప్తుల ద్వారా జాబితాలను పరిశీలించే కార్యక్రమాన్ని రూపొందించింది. అన్ని రాష్ట్రాలు ఇదే కార్యాచరణలోకి మళ్లాయి. ఎన్నికల సంఘంతో భేటీకి అనుమతి ఉంది. కానీ ఎంపీలు ర్యాలీగా వెళ్లేందుకు పోలీసుల సమ్మతి లేదు. దాంతో రాహుల్ గాంధీతోసహా మల్లిఖార్జున ఖార్గే, ప్రియాంక గాంధీ ప్రధాన ప్రతిపక్ష ఎంపీలు, విపక్ష భాగస్వామ్య పార్టీల ఎంపీలను అదుపులోకి తీసుకున్నారు. 'ఓటు చోరీ' అంశానికి కాంగ్రెస్ అనుకున్నంత ప్రచారానికి ఎన్నికల సంఘమే అవకాశమిస్తోంది. ఎన్నికలు దేశం గుండె చప్పుడని, అలాంటి పరిస్థితుల్లో ఒక్క ఓటు దొంగిలించబడినా అది ప్రజాస్వామ్యం గొంతు నొక్కడమేనని రాహుల్ స్పష్టంగానే విమర్శించారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యానికి నష్టంవాటిల్లుతోంటే కూటమి ఎంపీలు ఊరుకోబోమని చెప్పారు. రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందంటూ ప్రజల్ని చైతన్యపరిచే బాధ్యతను రాహుల్ గాంధీ తీసుకున్నారు. డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు తొక్కిపడుతున్నారు? నకిలీ ఓట్ల నమోదు సాకుతో అసలు సిసలైన ఓటర్ల ఓట్లను ఎందుకు తొలగించే ప్రయత్నం చేస్తున్నారు.ఇవీ రాహుల్ ప్రశ్నలు. దశాబ్దం కిందట బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు జరిగినప్పుడు మంది బలంతో రిగ్గింగ్, పోలింగ్ బూత్‌లు ఆక్రమించడం వంటి ఆరోపణలు ఉండేవి. వాటిలో ఏ మాత్రం లోపం జరిగిందని భావించినా ఎన్నికల అధికా రులు రీపోలింగ్‌కు ఆదేశించి, ఎన్నికలు సజావుగా జరిపించామని అనిపిస్తుంటారు. ఎప్పుడైతే ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టం వచ్చిందో అప్పటి నుంచి ఎన్నికలపై ఎన్నో సందేహాలు ఉన్నాయి. వాటిని సందేహించడంలో ఎవరూ తక్కువ వారు కాదు. వారెవరికీ మినహాయింపులు లేవు. గెలిచిన వారు ప్రజాస్వామ్యం గెలిచిందని సంబరపడితే, ఓడిన వారు ఇవి ఎంలలో లోపమని ఆరోపణలు చేయడం సర్వసాధారణమే. ఎప్పుడో ఒకప్పుడు ఏదో ఒక సంద ర్భంలో అన్ని పార్టీల వారూ ఇలాంటి మీమాంసలకు అర్థం తెలుసుకోవాలనుకుంటుంటారు. బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ కార్యక్రమం (ఎస్ఐ ఆర్) ప్రక్రియపై సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని ఎన్నికల కమిషన్‌ను సున్నితంగా మందలించింది. దాదాపు 65 లక్షల ఓటర్లు అక్కడ లేరని వారి కార్డులు తీసేయడాన్ని ఇప్పటికీ విపక్షాలు దుయ్యబడుతున్నాయి. బెంగుళూరులో నోరెత్తగానే ఎన్నికల సంఘం రాహుల్ గాంధీ ఆరోపణల్లో నిజాయితీ ఉంటే తాను చేసే వాదనలను ధృవీకరించే అధికార ప్రకటనపై రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్ రూల్స్ 20(బి)ప్రకారం ప్రమాణ పత్రాలపై సంతకం చేయాలని రాహుల్‌కు సవాల్ విసరారు. ఇలాంటి ఆరోపణలపై ఈసి ఈ విధంగా స్పందించడం ఇదే మొదటిసారి కాకపోవచ్చు. కాని మహదేవ్‌పూర్‌లో నకిలీ ఓట్లు, నకిలీ చిరునామాలు, ఒకే చిరునామాపై వందలకొద్దీ ఓటర్ల నమోదు వంటి అంశాలపై రాహుల్ గాంధీ పూర్తి ఆధారాలతో ఎన్నికల సంఘానికి వివరాలిచ్చినా సింపుల్‌గా కాదంటూ చాలా పెద్ద మొత్తంలో దొంగ ఓటర్లను తేల్చి చెప్పారు. వీటన్నిటినీ తగు ఆధారాలతో చూపెట్టినా ఎన్నికల సంఘం పెద్దగా పట్టించు కోవడం లేదు. ఇంతేగాక ఇసి విచిత్రమైన వాదనలు చేస్తోంది. గల్లంతైన ఓటర్ల జాబితా ప్రచురించాలనే నిబంధన ఏదీ లేదని ఎన్నికల సంఘం వాదిస్తోంది. తమ ఓట్ల తొలగింపు జరిగినా ఓటరుకు ఎలాంటి హక్కు లు ఉండవన్న రీతిలో ఎన్నికల సంఘం అడ్డగోలుగా వాదిస్తోంది. ఏది సహేతుకమో, ఏది అహేతుకమో తేల్చా ల్సింది సుప్రీంకోర్టులోనే. ఆందోళనలు ఓ హెచ్చరిక మాత్రమే.

జీవితం ఒక పాఠశాల వంటిది. ఇక్కడ ప్రతి బాధ, ప్రతి హృదయ విదారకత మనకు అమూల్యమైన పాఠాన్ని నేర్పుతుంది.



స్వామి వివేకానంద

చదువులో ఆనందాన్ని పొందితే, జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటావు.



మహాత్మా గాంధీ

# జీవ ఇంధన విప్లవంతో దేశానికి కొత్త దిశ!

*జీవ ఇంధనాల రంగంలో భారత దేశం సాధించిన పురోగతి ఆశాజనకంగా ఉంది. పర్యావరణ పరిరక్షణ, ఇంధన భద్రత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చడంలో జీవ ఇంధనాలు ఒక ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ప్రభుత్వ దృఢమైన విధానాలు, ఇథనాల్ మిశ్రమాన్ని పెంచాలనే లక్ష్యం, వ్యవసాయ వ్యర్థాల వినియోగంపై దృష్టి పెట్టడంవంటి చర్యలు భారతదేశాన్ని ఒక జీవఇంధన కేంద్రంగా మారుస్తున్నాయి. సవాళ్లను అధిగమించడానికి నిరంతర సాంకేతిక ఆవిష్కరణలు, ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యాలు, దీర్ఘకాలిక వ్యూహాలు అవసరం.జీవ ఇంధనా లను కేవలం ఒక ప్రత్యామ్నాయ ఇంధన వనరుగాకాకుండా భారతదేశ స్థిరమైన, పర్యావరణ అనుకూల భవిష్యత్తుకు పునాదిగా భావించవచ్చు. ఈ విధానాల కొనసాగింపుతో భారతదేశం తన జీవ ఇంధన విప్లవం ద్వారా ప్రపంచానికి ఒక మార్గదర్శిగా నిలబడుతుందనడంలో సందేహం లేదు.*

డి. జె. మోహన రావు

ప్రపంచం ప్రస్తుతం రెండు ప్రధాన సవాళ్లను ఎదుర్కొంటోంది. అవి వాతావరణ మార్పు, ఇంధన భద్రత. శిలాజ ఇంధనాల వినియోగం వల్ల పెరిగే కర్బన ఉద్గారాలు పర్యావరణానికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తుండగా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరల అస్థిరత ఆర్థిక వ్యవస్థలకు సవాలుగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో, భారతదేశం జీవ ఇంధనాల వినియోగాన్ని ఒక వ్యూహాత్మక పరిష్కారంగా చూస్తోంది. జీవ ఇంధనాల ద్వారా స్వయం సమృద్ధిని సాధించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వంటి బహుళ లక్ష్యాలను సాధించాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశం తన ఇంధన అవసరాల కోసం దాదాపు 85 ముడి చమురును దిగుమతి చేసుకుంటుంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర భారాన్ని మోపడంతో పాటు, అంతర్జాతీయ రాజకీయ ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల హెచ్చుతగ్గులకు భారత దేశాన్ని ప్రభావితం చేస్తుంది. జీవ ఇంధనాల వినియోగాన్ని పెంచడం ద్వారా శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడం సాధ్యమవుతుంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని ఇవ్వడమే కాకుండా ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించడానికి దోహదపడుతుంది. ఇది భారతదేశ జాతీయ భద్రతకు కూడా చాలా కీలకం. ఎందుకంటేఇంధన సరఫరాలో విఘాతం కలిగినప్పుడు తలెత్తే సంక్షోభాలను సమర్థవంతంగా ఎదుర్కోగలుగుతుంది. భారత ప్రభుత్వం జీవ ఇంధన రంగ అభివృద్ధికి ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను రూపొందించింది. 2018లో విడుదల చేసిన జాతీయ జీవ ఇంధన విధానం ఈ రంగంలో ఒక ముఖ్యమైన మలుపు. ఈ విధానం ప్రధాన లక్ష్యాలను చూస్తే పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమం చేసే కార్యక్రమాన్ని 2025 నాటికి 20కి పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. గతంలో 2030గా ఉన్న ఈ లక్ష్యాన్ని జీవ ఇంధనాల ప్రాముఖ్యతను గుర్తించి,ప్రభుత్వం ముందుకు జరిపింది. 2014 నాటికి కేవలం 1.5 ఉన్న ఇథనాల్ మిశ్రమం ప్రస్తుతం 12కు పైగా చేరుకుంది. జీవ ఇంధనాల ఉత్పత్తికి ఆహారేతర పంటలు, పాడైపోయిన ఆహార ధాన్యాలు, మిగులు ధాన్యం, చెరకు పిప్పి, ఉపయోగించిన వంట నూనె వంటి వాటిని ఉపయోగించడానికి ఈ విధానం అనుమతినిచ్చింది. ఈ విధానం ఆహార భద్రతకు భంగం కలగకుండా చూస్తుంది. వ్యవసాయ వ్యర్థాలైన వరి గడ్డి, గోధుమ గడ్డి, చెరకు పిప్పి వంటి వాటి నుండి రెండో తరం ఇథనాల్ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి భారీ పెట్టుబడులు, ఆర్థిక ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తోంది. ఇది రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటువ్యవసాయ వ్యర్థాల కాల్చివేత వల్ల కలిగే వాయు కాలుష్యాన్ని కూడా నివారిస్తుంది. ఉపయోగించిన వంట నూనె నుండి బయోడీజిల్ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి ఎస్ఎటిఎటి (సరసమైన రవాణా వైపు స్థిరమైన ప్రత్యామ్నాయం) పథకాన్ని ప్రవేశ



పెట్టింది. దీని ద్వారా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు బయో డీజిల్‌ను సేకరించి రవాణా రంగంలో వినియోగిస్తున్నాయి. భారతదేశం జీవ ఇంధన రంగంలో గణనీయమైన ప్రగతిని సాధించింది. ఇథనాల్ ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరిగింది. ఈ పురోగతి అనేక సానుకూల ఫలితాలను ఇస్తోంది. పర్యావరణ ప్రయోజనాలను చూస్తే పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమం చేయడం ద్వారా కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోకార్బన్ వంటి కాలుష్య కారకాల ఉద్గారాలు తగ్గుతాయి. ఇది వాయు కాలుష్యాన్ని తగ్గించి ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇంకా రైతులకు కొత్త మార్కెట్లు సృష్టించాయి. ఎలా అంటే ఇథనాల్ ఉత్పత్తి కోసం మిగులు చెరకు, మొక్కజొన్న, పాడైపోయిన ధాన్యాలను ఉపయోగించడం వల్ల రైతులకు అదనపు ఆదాయం లభిస్తుంది. ఇది వ్యవసాయ రంగానికి కొత్త ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది. అంతేకాక విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇథనాల్ మిశ్రమం ద్వారా సుమారు రూ. 22,600 కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఆదా అయింది. ఇథనాల్ మిశ్రమం పెరిగే కొద్దీ ఈ ఆదా మరింత పెరుగుతుంది. వ్యర్థాల నుంచి సంపద సృష్టి కూడా సాధ్యం అవుతుంది. వ్యవసాయ వ్యర్థాలు, పురపాలక వ్యర్థాలు, పశువుల పేడ నుండి జీవ ఇంధనాలను ఉత్పత్తి చేయడం ద్వారా వ్యర్థాల నిర్వహణ సమస్యకు ఒక సమర్థవంతమైన పరిష్కారం లభిస్తుంది. జీవ ఇంధన రంగంలో గణనీయమైన పురోగతి ఉన్నప్పటికీ కొన్ని సవాళ్లు ఉన్నాయి. వాటిని అధిగమించడం భవిష్యత్తు వృద్ధికి కీలకం. ఇథనాల్ ఉత్పత్తికి అవసరమైన ముడిపదార్థాల సరఫరాను స్థిరంగా కొనసాగించడం ఒక సవాలు. ఆహార పంటలకు, ఇంధన పంటలకు మధ్య సమతుల్యతను పాటించడం అవసరం. దీనికి పరిష్కారంగా రెండవ, మూడవ తరం జీవ ఇంధనాల ఉత్పత్తిని పెంచడంపై దృష్టి పెట్టాలి. ఈ జీవ ఇంధనాల ఉత్పత్తికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన అభివృద్ధికి భారీ పెట్టుబడులు అవసరం. ప్రభుత్వంతో పాటు ప్రైవేటు రంగం నుంచి కూడా పెట్టుబడులను ఆకర్షించాల్సిన అవసరం ఉంది. జీవ ఇంధన పంటలైన చెరకు, మొక్కజొన్న సాగుకు అధిక నీటి వనరులు అవసరం. దేశంలో ఇప్పటికే ఉన్న నీటికొరత సమస్యను దృష్టిలో ఉంచుకొని నీటి వినియోగం తక్కువగా ఉండే పంటలపై దృష్టి సారించాలి. జీవ ఇంధనాల రంగంలో భారతదేశం సాధించిన పురోగతి ఆశాజనకంగా ఉంది. పర్యావరణ పరిరక్షణ, ఇంధన భద్రత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చడంలో జీవ ఇంధనాలు ఒక ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ప్రభుత్వ దృఢమైన విధానాలు, ఇథనాల్ మిశ్రమాన్ని పెంచాలనే లక్ష్యం, వ్యవసాయ వ్యర్థాల వినియోగంపై దృష్టి పెట్టడంవంటి చర్యలు భారతదేశాన్ని ఒక జీవఇంధన కేంద్రంగా మారుస్తున్నాయి. సవాళ్లను అధిగమించడానికి నిరంతర సాంకేతిక ఆవిష్కరణలు, ప్రభుత్వప్రైవేటు భాగస్వామ్యాలు, దీర్ఘకాలిక వ్యూహాలు అవసరం.జీవ ఇంధనాలను కేవలం ఒక ప్రత్యామ్నాయ ఇంధన వనరుగాకాకుండా భారతదేశ స్థిరమైన, పర్యావరణ అనుకూల భవిష్యత్తుకు పునాదిగా భావించవచ్చు.ఈ విధానాల కొనసాగింపుతో భారతదేశం తన జీవ ఇంధన విప్లవం ద్వారా ప్రపంచానికి ఒక మార్గదర్శిగా నిలబడుతుందనడంలో సందేహం లేదు. ●

# పార్టీ ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి తలవంపులు

జి. అజయ్ కుమార్

పదవులు కోసం సిద్ధాంతాలను తాకట్టు పెట్టి ప్రజల విశ్వాసాన్ని వంచించే రాజకీయ సంస్కృతి, ప్రజాస్వామ్యంలో కేవలం ఎన్నికల్లో గెలుపు మాత్రమే కాదు గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కూడా చాలా ముఖ్యం. ప్రజాస్వామ్యం అనేది ప్రజల నమ్మకం మీద నిలిచే వ్యవస్థ. ఒక అభ్యర్థి ఏ పార్టీకి చెందినవాడో చూసి, అతని సిద్ధాంతాలను విశ్వసించి ఓటు వేస్తారు. కానీ ఎన్నికల తర్వాత ఆ ఎమ్మెల్యే లేదా ఎంపీ ఒక్కసారిగా మరో పార్టీకి మారిపోతే ఆ ఓటరు విశ్వాసం సన్నగిల్లుతుంది. ఇటీవల తెలంగాణలో ఈ ఫిరాయింపుల పర్వం పతకాస్థాయికి చేరింది. పార్టీ పిరాయింపులు కొత్తవి ఏమి కావు, త్రేతాయుగంలో విభీషణుడు రావణుని విడిచి శ్రీరాముని వద్దకు చేరాడు. ద్వాపరయుగంలో కర్ణుడిని శ్రీకృష్ణుడు పక్షం మార్చమని కోరినా, కర్ణుడు స్నేహబంధం కోసం తిరస్కరించాడు. అలా పురాతన కాలం నుంచే ఈ ఫిరాయింపుల పర్వం కొనసాగుతుంది. ఆధునిక కాలంలో 1967లో హర్యానాలో గయాలాల్ అనే రాజకీయ నాయకుడు ఒకే ఏడాదిలో మూడు సార్లు పార్టీ మార్చడంతో "ఆయా రామ్, గయా రామ్" అనే పదం పుట్టింది. ఇలాంటివి అడ్డుకోవడానికి 1985లో రాజీవ్ గాంధీ ప్రభుత్వం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం తీసుకువచ్చింది. ఒక ఎమ్మెల్యే లేదా ఎంపీ తన పార్టీని విడిచిపెట్టి మరో పార్టీలో చేరితే అనర్హత వేటు తప్పదు. కానీ 2/3 వంతు గుంపుగా మారితే చట్టరీత్యా సరైనదే అనే విషయాన్ని ఈ చట్టం చెబుతుంది.ఇదే కొన్ని రాజకీయ పార్టీలకు బ్రహ్మాస్త్రంగా మారింది. ఈ నిబంధన వలన గుంపుగా ఫిరాయింపులు పెరిగిపోయాయి. ప్రభుత్వాలు అస్థిత్వాన్ని కోల్పోయే పరిస్థితులు కూడా కొన్ని సార్లు ఏర్పడ్డాయి. అసోసియేషన్



ఆఫ్ డెమొక్రాటిక్ రిఫార్మ్స్ నివేదిక ప్రకారం 2016 నుంచి 2021 సంవత్సరాల మధ్య కాలంలోసుమారు 443 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారారు. వీరిలో అధిక శాతం అధికార పార్టీలలో చేరారు. కర్ణాటక, మధ్యప్రదేశ్,మహారాష్ట్ర, గోవా, మణిపూర్‌లలో ప్రభుత్వాలు కూలిపోయాయి. ఈగణాంకాలు ప్రజాస్వామ్యాన్ని, ఓటరును అపహాస్యం చేసేలా ఉన్నాయి. ఇది ప్రజాస్వామ్య ఉనికిని ప్రశ్నార్థకం చేసేలా వుంది. ఇటీవల బిఆర్ఎస్ పార్టీ నేతలు పార్టీ మారారు. ఈ సందర్భంలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ ఫిరాయింపులను నిలువరించలేకపోతే ప్రజాస్వామ్యానికి నష్టం కలుగుతుందని వ్యాఖ్యానించారు. అలాగే స్పీకర్‌ను 3 నెలల్లో నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్ల విశ్వాసం దెబ్బతింటుంది. ఎన్నికల్లో ఇచ్చిన తీర్పు వక్రీకరించబడుతుంది. ప్రజాస్వామ్యం వ్యక్తిగత ప్రయోజనాలకు బానిసఅవుతుంది. అభివృద్ధి మరుగున పడుతుంది. చట్టాన్ని కఠినతరం చేయాలి. పార్టీ మారిన వారిని వెంటనే అనర్హులను చేయాలి. అలాగే తప్పనిసరిగా ఉపఎన్నికలు నిర్వహించి ఫిరాయించిన నేత మళ్లీ ప్రజల తీర్పు పొందేలాచేయాలి. ఓటర్లు ఇలాంటి నేతలకు బలమైన గుణపాఠం చెప్పాలి.వ్యక్తుల కన్నా సిద్ధాంతాలకు విలువ ఇవ్వాలి. అలా అయితే ప్రజాస్వామ్యం బలపడుతుంది మంచి పరిపాలన అందించబడుతుంది. ప్రజాస్వామ్యానికి నిజమైన బలం ఓటు పవిత్రలో ఉంది. ఫిరాయింపులు ఈపవిత్రతను కలుషితం చేస్తున్నాయి. ఓటరును అపహాస్యం చేస్తున్నాయి. అలాంటి వాటిని చట్టపరమైన చర్యలతో పాటు విచక్షణతో కూడిన ఓటరు తీర్పు మాత్రమే ఆపగలదు. స్వార్థంకోసం పార్టీలు మారే రాజకీయ నాయకులను భవిష్యత్‌లో ఎన్నికల్లో పోటీకి అనర్హుడిగా ప్రకటిస్తేనే ఇలాంటి వాటికి శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. నమ్మకంతో ఓటు వేసిన ప్రజలను వంచించడం ప్రజాస్వామ్యానికే పెనుప్రమాదం. ●

# బ్లూ ఎకానమీతో దేశ సుస్థిరాభివృద్ధి!

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

రెండువేల ముప్పై నాటికి భారత భవ్య వెలుగులకు ముఖ్యమైన 6వ అంశంగా బ్లూ ఎకానమీ (నీలి ఆర్థిక వ్యవస్థ) దోహదపడాలని భారత ప్రభుత్వ సైన్స్, టెక్నాలజీ, ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వశాఖ లక్ష్యంగా నిర్ణయించుకోవడం ముదావహం. 2010లో గుంటర్ పౌలీ రచించిన ది బ్లూ ఎకానమీ 10 ఇయర్స్, 100 ఇన్నొవేషన్స్, 100 మిలియన్ జాబ్స్ అనే పుస్తకం ద్వారా బ్లూ ఎకానమీ గూర్చి ప్రస్తావన చేశారు. ప్రపంచవ్యాప్తంగా సముద్ర జలాలు సాలీనా 5 ట్రిలియన్ల అమెరికన్ డాలర్ల వ్యాపారం చేయడం జరుగుతున్నదని, 2032 నాటికి 10 ట్రిలియన్లకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. విశ్వవ్యాప్తంగా 350 మిలియన్ల ప్రజలు మత్స్య పరిశ్రమతో జీవనోపాధి పొందుతున్నారు. 2025 నాటికి 34 శాతం ముడి చమురు తీర ప్రాంతాల ద్వారా లభిస్తుంతుందని అంచనా. ఆక్వాకల్చర్ పరిశ్రమ ద్వారా 50శాతం సముద్ర ఆహారం దొరుకుతున్నదని విశ్లేషిస్తున్నారు. మత్స్య పరిశ్రమ ఉత్పత్తులు పెంచడానికి చేస్తున్న ప్రయత్నాలను 'నీలి విప్లవం లేదా బ్లూ రెవల్యూషన్'గా పిలుస్తారు. దేశ ఆర్థికాభివృద్ధి పెరుగుదల, జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, ఉద్యోగ ఉపాధుల కల్పన, ఆరోగ్యకర సముద్ర జీవ వ్యవస్థలు వంటి లక్ష్యాలను అధిగమించడానికి సముద్ర వనరులను సుస్థిరాభివృద్ధికి వినియోగించడాన్నినీలి ఆర్థిక వ్యవస్థ లేదా బ్లూ ఎకానమీ అని నిర్వచిస్తారు. సముద్రాల ఆరోగ్యాన్ని రక్షించుకుంటూనే మహా సాగరాల వనరులను మానవాళి సుస్థిరాభివృద్ధికి, ఉత్పత్తులను పెంచకపోవడానికి బ్లూ ఎకానమీ దోహదపడుతుంది. సమాజాభివృద్ధికి సుస్థిర సముద్ర శక్తిని వినియోగించడం, మత్స్యపరిశ్రమ ఉత్పత్తులను పెంచుకోవడం, సముద్ర ఉపరితల రవాణాను సమర్థవంతంగా వాడుకోవడం, సముద్ర తీరాలను పర్యాటక పరిశ్రమలుగా వాడుకోవడం, కార్బన్ ఉద్గారాలను సముద్ర జలాలు శోషణం చేసుకోవడం, వ్యర్థ జలాల నిర్వహణ లాంటి అంశాలు బ్లూ ఎకానమీ పరిధిలోకి వస్తాయి. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు కలిగేలా సముద్రాలను, తీరప్రాంతాలను సమర్థవంతంగా, నవ్య ఆవిష్కరణలతో పర్యావరణ హితంగా వినియోగించుకోవడమే బ్లూ ఎకానమీ అని అర్థం చేసుకోవాలి. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో 14వ అంశంగా 'సుస్థిరాభివృద్ధిలో సముద్ర వనరులు అనబడే విషయాన్ని తీసుకున్నారు. భూగోళ ఉపరితలంలో 75 శాతం జలాలతో ఆక్రమించబడి, 97 శాతం జలం సముద్రాల రూపంలోనే ఉండడం మనకు తెలుసు. ప్రపంచవ్యాప్తంగా విడుదల అవుతున్న కార్బన్ డై ఆక్సైడ్‌లో 30 శాతం వరకు సముద్రాలు శోషణం చేసుకుంటూ జీవ వ్యవస్థను కాపాడుతూ భూతాపాన్ని తగ్గిస్తున్నాయి. ప్రపంచ జిడిపిలో 35 శాతం సముద్ర వనరుల నుంచే రావడం జరుగుతున్నది. ఆదాయ వనరులుగా, ఉద్యోగ ఉపాధులను కల్పిస్తూ మానవాళి జీవన ప్రమాణాలు పెరగడానికి సముద్రాలు సహకరిస్తున్నాయి. ఆహార భద్రతకు, తరగని శక్తి ఉత్పత్తులకు, నూతన ఔషధాల తయారీకి, ప్రోటీన్ ఆహారం అందించడానికి, సముద్ర గర్భం లోంచి ఖనిజ లవణాలను పొందడానికి, దేశ భద్రతకు సముద్ర వనరులు ఉపకరిస్తున్నాయి. రాబోయే రోజుల్లో సముద్రాలను సన్‌రైజ్ సెక్టార్‌గా కూడా పరిగణించడం జరుగుతుందని ఆశిస్తున్నారు. చమురు అక్రమ రవాణా, ప్రమాదకర ఆయుధాల రవాణా, సముద్రాలు ఉగ్రవాద



కేంద్రాలుగా మారడం, మానవ అక్రమ రవాణా, స్మగ్లింగ్ లాంటి అంశాలు సముద్ర జలాలతో ముడిపడి ఉంటాయి. ప్రతి ఏటా సునామీలు, తుఫాన్లు, హరికేన్లు, టైకూన్స్ లాంటి ప్రకృతి విపత్తులతో లక్షలాది మంది మానవాళి ఉపాధిని కోల్పోతున్నారు. మానవ ప్రేరేపిత చమురు లీకేజ్, వాతావరణ మార్పులతో సముద్ర ఆరోగ్యం దెబ్బతింటున్నది. వాతావరణ ప్రతికూల మార్పులతో సముద్ర ఉష్ణోగ్రతలు, ఆమ్ల గుణం, జల ప్రాణుల మనుగడ సమస్యలు లాంటివి పెరగడం నిరంతరం జరుగుతూనే ఉందని మరువరాదు. మురికి నీరు, వ్యవసాయ వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్ర జలాలతో కలిసి తీవ్ర కాలుష్యానికి కారణం అవుతున్నాయి. సముద్ర వనరులను స్వార్థ ప్రయోజనాలకు దుర్వినియోగం చేయడంతో మహా సముద్రాల సహజ ఆరోగ్యం ప్రశ్నార్థకంగా మారుతున్నట్లు గమనిస్తున్నాం. భారత ప్రభుత్వం నీలి విప్లవం లేదా బ్లూ రెవల్యూషన్ పేరుతో సముద్ర ఆహారం, ఆక్వాకల్చర్ పరిశ్రమలను పెంచడానికి నీలి కాంతి మిషన్‌ను 7వ పంచవర్ష ప్రణాళికలో (1985-90) ప్రవేశ పట్టడం జరిగింది. మత్స్య పరిశ్రమను ప్రోత్సహిస్తూ మత్స్యకార వర్గాన్ని కాపాడే ప్రయత్నాన్ని నీలి విప్లవం పేరుతో తీసుకోవడం జరిగింది. ఇండియాలో ఆక్వాకల్చర్ పరిశ్రమ ప్రతి ఏటా గణనీయంగా పెరగడం గమనించబడుతున్నది. పర్యావరణ పరిరక్షణ, జీవ వ్యవస్థ భద్రత, సుస్థిరాభివృద్ధి దిశగా నీలి విప్లవ అడుగులు పడడం హర్షదాయకం. నీలి విప్లవ ఫలితంగా మత్స్య, ఆక్వాకల్చర్ పరిశ్రమలు విస్తరించడం జరుగుతూ పేదరిక నిర్మూలనకు దారులు పడుతున్నాయి. నేడు ఇండియాలో 4.7మిలియన్ టన్నుల చేపల ఉత్పత్తి జరుగుతూ, ప్రతి ఏటా 14.8 శాతం వృద్ధిని రికార్డు చేస్తున్నది. ప్రపంచ దేశాల్లో మత్స్య పరిశ్రమలో ఇండియా 2వ స్థానంలో నిలుస్తూ 47,000కోట్ల రూపాయల ఎగుమతులను నమోదు చేస్తున్నది. సముద్రవనరులు భారత జిడిపీలో 4 శాతం వాటాను కలిగి ఉన్నాయి. భారత ఉప ఖండానికి 9 రాష్ట్రాల్లో 7,516 కిమీ సముద్ర తీరప్రాంతం ఉండగా, 12 భారీ పోర్టులు, 200లకు పైగా మైనర్ పోర్టులు ఉన్నాయి.భారతదేశానికి 80శాతం చమురు సముద్రఉపరితల రవాణాద్వారా మాత్రమే జరగడం గమనార్హం. సాగర వనరుల వినియోగ వ్యాపారంలో పెట్టిన పెట్టుబడిలో 5రెట్ల లాభాలు వస్తాయని పరిశోధన ఫలితాలు వివరిస్తున్నాయి. లైఫ్ బిలో వాటర్ అనే 14వ అంశాన్ని ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా తీసుకోవడం జరిగింది. సముద్రతీరాల్లో పవన శక్తిఉత్పత్తి, అలల శక్తి ఉత్పత్తి లాంటి పునరుత్పత్తి చేయగల శక్తి కేంద్రాలుగా మహా సముద్రాలు మానవాళికి సహజంగానే అందుబాటులో ఉన్నాయి.భారతంలో సముద్ర జలవనరులతో లక్షల కుటుంబాలు జీవనోపాధి పొందుతూ జీవన ప్రమాణాలను పెంచుకుంటున్నారు.పేదరిక నిర్మూలనలో సముద్రవనరులుప్రధాన భూమికను నిర్వహిస్తున్నాయి. డీప్ సీమిషన్‌ద్వారా సముద్ర వనరుల సులభ వినియోగానికి నూతన టెక్నాలజీలను రూపొందించడం జరుగుతున్నది. 2020 నుంచి నార్వేతో కలిసిన భారతం సుస్థిర బ్లూ ఎకానమీకి బాటలు వేస్తున్నది. సాగర్మలా ప్రాజెక్ట్ 2015 వేదికగా పోర్టుల టెక్నా లజీలో ఆధునిక మార్పులను చేయడం జరుగుతున్నది. సముద్ర వనరుల వినియోగానికి ఓ స్మార్ట్‌అనే పథకాన్ని ప్రవేశపెట్టారు. సముద్ర తీర జనాభా జీవన ప్రమాణాలు పెంచడానికి తీర ప్రాంతాలతో పాటు సముద్రాలను ఇంటిగ్రే టెడ్ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ స్థాపించడం జరిగింది. బ్లూగ్రోత్ ఇనిషియేట్వ్‌లో భాగంగానేషనల్ ఫిషరీస్ పాలసీ తేవడం తెలుసు.2025నాటికి భారతంలో 10 మిలియన్ల ఉద్యోగాల కల్పన జరుగుతుందని అంచనా వేస్తూ వడివడిగా అడుగులు పడుతున్నాయి. పర్యావరణ పరిరక్షణకు లోబడి సముద్రాలను, తీరప్రాంతాలను మానవాళి సంక్షేమానికి వాడుకోవడం, సముద్ర వనరుల వినియోగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలను వాడడం, దేశ భద్రతకు సముద్రాలను వాడుకోవడం, దేశ ఆర్థికాభివృద్ధిలో సముద్ర వనరులను భాగం చేయడం,ఉపరితల రవాణా రంగాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు సముద్రజలాల కాలుష్యాన్ని కట్టడి చేయడం భవిష్యత్తులో వేగంగా జరగాలి. ●

# ప్రజావాక్కు



### నియమావళి అతిక్రమిస్తే శిక్షే

భారత ప్రధానమంత్రి మన జాతీయ జెండాకు ప్రాధాన్యత కల్పించటానికి 'హర్‌ఘర్ తిరంగా' నినాదంతో పౌరులను చైతన్య పరచటానికి 2022వ సంవత్సరంలో జాతీయ పతాక నియమావళి నిబంధనలను సరళీకృతం చేసి పౌరులందరూ ఎల్లవేళలా తమ తమ ఇళ్లపై జెండా ఎగరేసుకోవటానికి అవకాశం కల్పించారు. అనేకమంది పతాక నియమావళిని అతిక్రమిస్తున్నారు. నేడు చాలా మందిఇళ్లపై పీలికలు అయిపోయిన,వెలిసిపోయిన, మాసిపోయిన, మట్టికొట్టుకుపోయిన జెండాలు దర్శనం ఇస్తున్నాయి.పౌరులు జాతీయ పతాకానికి ఇవ్వవలసిన గౌరవంఇవ్వక బాధ్యతమరచి ప్రవర్తిస్తున్నారు.జాతీయ పతాక నియమావళి అతిక్రమిస్తే అపరాధ రుసుముతోపాటు మూడేళ్ల కారాగార శిక్ష విధించే అవకాశం ఉంది.

- కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

### తారు రోడ్లు వేయాలి

భారత ప్రభుత్వం ప్రతి వీధికి, ప్రతి నగరానికి ముఖ్యంగా ప్రతి మారుమూల గ్రామానికి తారు రోడ్లు వేయాలి. ప్రస్తుతం మారుమూల గ్రామాలకు రోడ్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు లేక డోలిలో ఎంతో చెమటోడ్చి పట్టణాలకు వెళ్లే పరిస్థితి ఉంది. ప్రస్తుతం ప్రభుత్వ నగర వీధుల్లో , గ్రామాల్లో సిమెంట్ రోడ్లు వేస్తున్నారు. కానీ సిమెంటు రోడ్లను మంచినీరు కనెక్షన్‌కోసం పైప్‌లైన్ కోసం సిమెంట్ రోడ్లు తొవ్వుతున్నారు. పైగా సిమెంట్ రోడ్ వేయడానికి ఖర్చు అవుతుంది. కొత్తగా తారు రోడ్ వేయాలి.

- డి చాంద్ బాషా, కర్నూలు

### ముందస్తు హెచ్చరిక వ్యవస్థ లేకపోవడం..

ప్రతి సంవత్సరం వర్షాకాలంలో భారత్‌లోపలు రాష్ట్రాలు భారీ వరదలకు గురవుతున్నాయి. ఇటీవలి ఉత్తరాఖండ్ రాష్ట్రంలోసంభవించిన ఘోరమైన వరదలు ప్రజల ప్రాణాలు, ఆస్తులకు తీవ్ర నష్టం కలిగించాయి. వరదల తీవ్రత, తరచుగా సంభవించే విపత్తులు పెరుగుతున్న నేపథ్యంలో, దేశానికి సమగ్రం, కఠినం,శాస్త్రీయ వరద నిర్వహణ వ్యవస్థ అత్యవసరమైంది. ఇప్పుడు పట్టణప్రాంతాలలో అనియంత్రిత నిర్మాణాలు,నదుల సహజప్రవాహానికి అవరోధాలు, వంటి కారణాలతో వరదలు మరింత విధ్వంసకరంగా మారుతున్నాయి.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### రాహుల్ గాంధీ ఆరోపణలు ఆలోచించాల్సిందే?

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గురువారం నాటి మీడియా సమావేశంలో, దేశంలో భారీగా ఓటింగ్ మోసం జరుగుతోందని, ఎన్నికలను తప్పుదారి పట్టించడానికి ఎన్నికల సంఘం (ఈసీ)బీజేపీతో చేతులు కలిపిందని సంచలన ఆరోపణలు చేశారు. 'డెమొక్రసీ డిస్ట్రాయ్డ్' అనే శీర్షికతో రాహుల్ గాంధీ ఇచ్చిన ప్రెజెంటేషన్‌లో బూత్ స్థాయిలో ఎన్నికల ఫ్రాడ్ ఎలా జరిగిందో వివరించారు. రాహుల్ వెల్లడించిన వివరాలను పరిశీలిస్తే కర్ణాటకరాష్ట్రం బెంగుళూరులోని 'మహదేవ్ పుర' నియోజకవర్గంలో జరిగిన వ్యవహారాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఓటర్ల జాబితాలో 40,900 బూటకపు చిరునామాలు ఉన్నాయని రాహుల్ రుజువులతో సహా నిరూపించారు. నెలలు తరబడి డేటా అనలైజ్ చేసిన తర్వాతే తాము ఈ ఆధారాలు చూపిస్తున్నామన్నారు.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### అసెస్మెంట్ బుక్స్ వల్ల ఇబ్బందులున్నాయి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు తమ పరీక్షలను అసెస్మెంట్‌బుక్స్‌లో నిర్వహించాలని నిర్ణయించి పుస్తకాలను సిద్ధం చేసి పాఠశాలలకు చేర్చింది. సంవత్సరం పాటు జరిగే పరీక్షలు అన్నీ ఆ పుస్తకాల్లోనే రాయవలసి ఉంటుంది. అయితే అస్సెస్మెంట్ బుక్స్‌లోరాస్తే అనేక సమస్యలు తలెత్తుతున్నాయని ఉపాధ్యాయులు చెబుతున్నారు. 2025-2026 విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఈ నెల 11వ తేదీ నుండి నిర్వహించే ఫార్మేటివ్ అసెస్మెంట్ 1, తదుపరి పరీక్షలకు సంబంధించి నూతనంగా విద్యాశాఖ ప్రవేశపెట్టిన అస్సెస్మెంట్ బుక్స్‌లోరాయాల్సి ఉంటుంది. ఒకే బుక్‌లో ఎఫ్.ఏ 1, ఎఫ్.ఏ 2 పరీక్షల ప్రశ్నలకు సంబంధించిన జవాబులుంటాయి. ఇవే ప్రశ్నలు తిరిగి ఎస్.ఏ 1 కి వస్తాయి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### ప్రపంచీకరణలో పలుచబడుతున్న ట్రంప్

అమెరికా అధ్యక్షుడు ఒక చపల చిత్తుడు క్షణానికి ఒక మాట మాట్లాడతాడు. విచిత్ర ప్రవర్తన,ఎప్పుడ ఏం మాట్లాడుతాడో ఆయనకే తెలియదు.ఆయన ఆకారం, చేష్టలు చూస్తుంటే వానరమే నయమనిపిస్తుంటుంది. పటిష్టమైన భారత ఆర్థిక వ్యవస్థను చూసి,అరగంటలోపే ఆపరేషన్‌సిందూర్ పేరుతో పాకిస్థాన్ ఉగ్రమూకలను మట్టి కరిపించిన భారత రక్షణశక్తినిచూసి, సర్పం' లా తయారౌతాడు ట్రంపు.

-డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# గుంటూరు వార్త



## 'హర్ ఘర్ తిరంగా'ను విజయవంతం చేయాలి: మేయర్ 'కోవెలమూడి'

గుంటూరు తూర్పు, ఆగస్టు 11 (ప్రభాతవార్త) : కుల, మతాలకు అతీతంగా హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఈనెల 14న 9అడుగుల వెడల్పుతో 10కిలో మీటర్ల పొడవైన జాతీయ జెండా రికార్డ్ ప్రదర్శనలో నగర ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర కోరారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో నగర కమీషనర్ పులి శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ షేక్ సజీలతో కలిసి విలేఖర్ల సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దేశంలో తొలిసారిగా 10కిలో మీటర్ల జాతీయ జెండా ప్రదర్శన గుంటూరు నగరంలో జరుగునున్నదని, ఇటువంటి ప్రతిష్టాత్మకమైన దేశ భక్తియుత కార్యక్రమంలో నగర ప్రజలు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని కోరారు. దేశ ప్రజలలో ఐక్యత మరియు దేశభక్తి చాటేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. కమీషనర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశాల మేరకు, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఆజాదీ అమృతోత్సవాల్లో భాగంగా ఈనెల 9వ తేది నుండి 16వరకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు రంగోలి, వ్యాసరచన, వక్తృత్వం, పెయింటింగ్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా జిల్లా స్థాయి కార్యక్రమంగా ఈనెల 14మధ్యాహ్నం 3గంటలకు 10కిలో మీటర్ల జాతీయ జెండా ప్రదర్శన చేపడుతున్నామన్నారు. గతంలో 9 కిలో మీటర్ల జెండా ప్రదర్శన రికార్డ్‌గా ఉందని, గుంటూరు నగరపాలక సంస్థలో 10కిలో మీటర్ల ప్రదర్శన ద్వారా నూతన రికార్డ్ స్థాపన జరుగుతుందన్నారు. జెండా ప్రదర్శనకు 3మార్గాలు గుర్తించి, జిల్లా పోలీసు అధికారులకు అందించామని, ట్రాఫిక్ ఇతర అంశాల మేరకు వారు ఫైనల్ చేసిన మార్గంలో ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. జాతీయ జెండా ప్రదర్శనలో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యా సంస్థలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ప్రజల్లో జాతీయతా భావం, విద్యార్థులు, యువతలో నాటి స్వాతంత్ర్య పోరాట గాధను తెలిపేందుకు హర్‌ఘర్ తిరంగా కార్యక్రమం దోహదపడుతుందన్నారు. 10కిలో మీటర్ల జాతీయ జెండా ప్రదర్శనలో తప్పని సరిగా ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. సమావేశంలో కార్పోరేటర్లు, ఈరంటి వరప్రసాద్, షేక్ మీరావలి, బి.స్మితపద్మజ, డి.లక్ష్మీదుర్గ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే 'డయల్ యువర్ కమిషనర్'

గుంటూరు తూర్పు, ఆగస్టు 11 (ప్రభాతవార్త) : సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమీషనర్, పిజిఆర్ఎస్‌లో ప్రజలు అందించే అర్జీలను నిర్ధేశిత గడువులోగా పరిష్కారం చేయాలని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు విభాగాధిపతులకు స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కమీషనర్ ఛాంబర్‌లో డయల్‌యువర్ కమీషనర్, కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ నిర్వహించారు.



ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రజల నుండి అందిన 28ఫిర్యాదులు తీసుకుని అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరు వేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. డయల్ యువర్ కమీషనర్‌కి అందిన అర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్ళాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమీషనర్ ఛాంబర్‌కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకుని కమీషనర్ అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలని, ఆయా అర్జీలను ర్యాండమ్‌గా క్షేత్రస్థాయి పరిశీలన చేస్తామన్నారు. అర్జీలు బియండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్ళడానికి వీలు లేదన్నారు. ప్రతి విభాగంలో పిజిఆర్ఎస్, గ్రీవెన్స్, అర్జీల పరిష్కారంపై ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించాలన్నారు. అర్జీల పరిష్కారంపై జిఎంసి, పిఎంయు బృందం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్షేత్రస్థాయి అధికారులు అర్జీలను నేరుగా వెళ్ళి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియజేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా 32 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 11, ఇంజనీరింగ్ విభాగం 13, రెవెన్యూ విభాగం 3, ప్రజారోగ్య విభాగం 2, ఉపాసెల్ విభాగం 2, అకౌంట్స్ విభాగానికి సంబంధించి 1 ఫిర్యాదులు అందాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ రాంబాబు, ఇన్‌చార్జి ఎస్ఈ సుందరరామిరెడ్డి, ఇన్‌చార్జి ఎంఒహెచ్ రామారావు, మేనేజర్ బాలాజీ బాష తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు స్మార్ట్ స్ట్రీట్ బజార్లు: కమిషనర్


గుంటూరు తూర్పు, ఆగస్టు 11 (ప్రభాతవార్త) : డ్వాక్రా మహిళల ఆధ్వర్యంలో స్మార్ట్ స్ట్రీట్ బజార్లు ఏర్పాటు చేయనున్నామని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం కాకాని రోడ్ వై జంక్షన్ నుండి ఆటోనగర్ వరకు స్మార్ట్ బజార్ ఏర్పాటుకు ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులతో కలిసి పరిశీలించారు.



ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళలను ఆర్థికంగా ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు వారి ఉత్పత్తుల విక్రయానికి స్మార్ట్ స్ట్రీట్ బజార్లు ఏర్పాటు చేయడానికి నిర్ణయించిందన్నారు. అందులో భాగంగా గుంటూరు నగరంలో కూడా పలు ప్రాంతాలను పరిశీలించి అనుకూలమైన ప్రాంతాలను బజార్ల ఏర్పాటుకు ఫైనల్ చేస్తామని తెలిపారు. స్మార్ట్ స్ట్రీట్ బజార్లలో మెప్మా ద్వారా శిక్షణ పొందిన డ్వాక్రా మహిళలకు షాప్‌లు కేటాయిస్తామన్నారు. అనంతరం స్తంభాల గరువులోని పాదఖానా పరిశీలించి అందులో ఉన్న నిర్మాణదారులకు నోటీసులు జారీ చేయాలని, వారు ఇచ్చే వివరణ మేరకు చర్యలు తీసుకోవాలని సిటీ ప్లానర్‌ని ఆదేశించారు. ఆయన వెంట సిటీ ప్లానర్ రాంబాబు, ఇన్‌చార్జి ఎస్ఈ సుందరరామిరెడ్డి, డిసిపి సూరజ్‌కుమార్, ఏసిపి రెహ్మాన్, డిఈఈ హనీఫ్, పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 'కళారంగానికి మంచి గుర్తింపు'

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్ట్11, (ప్రభాతవార్త): దేశ విదేశాల్లో కళా రంగానికి మంచి గుర్తింపు ఉందని బ్రూనే దేశానికి చెందిన డాక్టర్ రమణారావు అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఫెర్ఫార్మెన్స్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో 8రోజులుగా కేరళ



రాష్ట్రం యొక్క కలరిపట్టు అనే అంశంపై శిక్షణా తరగతులు జరుగుతున్నాయి. సోమవారం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ రమణారావు మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర ప్రజలకు కళారంగాలపై మక్కువ ఎక్కువగా ఉంటుందని, ఆ మక్కువతో దేశ విదేశాల్లో రాణిస్తున్నారని కొనియాడారు. విభిన్న అంశాల్లో నటనపై ఫోకస్ పెంచుకుని మరింత పేరుప్రఖ్యాతలు పొందాలని ఆకాంక్షించారు. ఇటువంటి శిక్షణ తరగతులు ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలుకుతాయని పేర్కొన్నారు. విభాగాధిపతి ఆచార్య ఎల్.వి.నాగభూషణరావు మాట్లాడుతూ కేరళ రాష్ట్రం కలరిపట్టు విన్యాసాలపై ఉదయకుమార్, తమిళనాడుకు చెందిన డాక్టర్ రూప శీలమ్ బాటమ్, కంగు పూ ఫణీంద్రకుమార్‌లు ఆయా ప్రక్రియలపై వివిధ అంశాలను బోధించారన్నారు. శిక్షణ తరగతుల్లో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు.

## నాగార్జునసాగర్ కుడి కాలువలో యువకుని గల్లంతు



మాచర్ల, ఆగస్టు 11 ప్రభాతవార్త: నాగార్జునసాగర్ కుడి కాలువలో ఈతకు దిగి ఓ యువకుడు గల్లంతైన ఘటన సోమవారం మాచర్ల తాళ్లపల్లి కుడి కాలువ వద్ద చోటు చేసుకుంది. దాచేపల్లి మండలం వీరాపురం గ్రామానికి చెందిన యానాల శివ (28) అవివాహితుడు. మాచర్లలో ఇంటర్నెట్ టెక్నీషియన్‌గా పనిచేస్తుంటాడు. నాగార్జునసాగర్ క్రస్టుగేట్లు ద్వారా నీటిని విడుదల చేయడంతో వీక్షించడానికి వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో తాళ్లపల్లి కుడి కాలువ వంతెన వద్ద ఈత కొట్టేందుకు కాలువలోకి దిగాడు. ఈత కొడుతుండగా నీటి ఉధృతికి శివ నీటిలో గల్లంతయ్యాడు. శివ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గుంటూరు సుందరీకరణకు ప్రణాళికలు: మేయర్ 'కోవెలమూడి'

గుంటూరు తూర్పు, ఆగస్టు 11 (ప్రభాతవార్త) : రానున్న రోజుల్లో గుంటూరు నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దుటకు ప్రణాళికలు సిద్ధం చేశామని, పశ్చిమ నియోజకవర్గ పరిధిలో రూ.54లక్షలతో వివిధ అభివృద్ధి పనులు చేయుటకు శంకుస్థాపన చేశామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 34వ డివిజన్ కొబాల్ట్ పేట 3వ లైన్ నందు సిసి డ్రైన్లు, నిర్మించుటకు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గల్లా మాధవితో కలిసి శంకుస్థాపన చేశారు.



ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. గత 5సంవత్సరాలు రాష్ట్రంలో జరిగిన విధ్వంసాన్ని దృష్టిలో పెట్టుకని రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి కృషి చేస్తున్నారని తెలియజేశారు. పశ్చిమ నియోజకవర్గంలో 34వ డివిజన్లోని కొబాల్ట్ పేట నందు స్థానిక ప్రజా ప్రతినిధుల ప్రతిపాదనలతో సిసి డ్రైన్లు నిర్మించుటకు శంకుస్థాపన చేశామన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నగరంలో అభివృద్ధి పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నామని, స్థానిక కార్పోరేటర్ల అభిప్రాయాల మేరకు వారు ప్రతిపాదించిన ప్రాంతలలో ప్రజావసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులు చేస్తున్నారు. శివారు ప్రాంతాలలో డ్రైన్లు, రోడ్లు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో త్రాగునీరు మరియు పారిశుద్ధ్య సమస్యలు లేకుండా నగరపాలక సంస్థ అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తాళ్ళ వెంకటేష్ యాదవ్, డివిజన్ పార్టీ అధ్యక్షులు అన్వర్, కార్పోరేటర్లు ఈరంటి వరప్రసాద్, బూసి రాజలత, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని అసైన్డ్ భూముల రైతులకు తక్షణమే కౌలు చెల్లించాలి

తుళ్ళూరు,ఆగష్టు 11,ప్రభాతవార్త : రాజధాని ప్రాంత అసైన్డ్ రైతులకు తక్షణమే కౌలు చెల్లించాలని అమరావతి దళిత బహుజన జేపిసి కన్వీనర్ చిలకా బసవయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.సోమవారం తుళ్ళూరు మండలం పరిధిలోని రాయపూడిలో బసవయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో కూడా అసైన్డ్ రైతులైన దళితులు, ఇతర పేదలకు వార్షికకౌలు పెండింగ్‌లో ఉండడం భాదాకరమన్నారు.



రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన అసైన్డ్ రైతులు 3,139మంది ఉండగా సాంకేతిక కారణాలను సాకుగా చూపి కౌలు చెల్లించక పోవడం సరైంది కాదన్నారు. ఉపాధి, వ్యవసాయ పనులు లేక అసైన్డ్ రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని,సత్వరమే కౌలు చెల్లించి వారిని ఆదుకోవాలని కోరారు.రాయపూడి సిఆర్డీఏ కాంపిటెంట్ అథార్టి కార్యాలయ యూనిట్ 14,15కు సంబంధించి అసైన్డ్ రైతులకు లాటరీ నిర్వహించాలని,అనంతరం ప్లాట్లను వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలన్నారు.అసైన్డ్ కేటగిరి 2,4లోని ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ అమలుకు కూడా చర్యలు చేపట్టాలన్నారు.సిఆర్డీఏ అధికారులు అసైన్డ్ రైతుల సమస్యలపై స్పందించకుంటా తగు కార్యాచరణ రూపొందించి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.కార్యక్రమంలో షేక్ ఖాశీం బుడే,కంభంపాటి అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## మీడియా అకాడమీ జర్నలిజం డిప్లమో పరీక్షలు ప్రారంభం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్ట్11, ప్రభాతవార్త: వర్సిటీలో సిఆర్ మీడియా అకాడమీ -ఏఎన్‌యుల సంయుక్త ఆద్వర్యంలో సోమవారం నుంచి డిప్లమో ఇన్ జర్నలిజం కోర్సు పరీక్షలు ప్రారంభమయ్యాయని పీజీ పరీక్షల తాత్కాలిక కోఆర్డినేటర్ ఆచార్య యం.సుబ్బారావు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పాత్రికేయ వృత్తిలో నైపుణ్యాలు మెరుగుపర్చుకునేందుకు ఈ కోర్సులో ప్రవేశాలు పొందిన వారికి పరీక్షలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పరీక్షలు సజావుగా జరుగుతున్నాయని సుబ్బారావు వివరించారు.



**ఎల్ఎల్‌బి పరీక్షల షెడ్యూల్ విడుదల**

వర్సిటీ పరిధిలో ఎల్ఎల్‌బి కోర్సుల పరీక్షల షెడ్యూల్‌ను సిఇ ఆలపాటి శివప్రసాదరావు సోమవారం విడుదల చేశారు. 2024- విద్యా సంవత్సరానికి సంబంధించి 253ఏళ్ళ ఎల్ఎల్‌బిలో 2వ సెమిస్టర్, 5ఏళ్ళ ఎల్ఎల్‌బిలో 6వ సెమిస్టర్, 5ఏళ్ళ బిఏ ఎల్ఎల్‌బి, బిబిఏ ఎల్ఎల్‌బి, బిఏ ఎల్ఎల్‌బి హానర్స్, బిబిఏ ఎల్ఎల్‌బి హానర్స్ కోర్సుల 2వ సెమిస్టర్ పరీక్షలు సెప్టెంబరు 9వ తేదీ నుంచి జరుగుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఈనెల 28లోగా ఫీజులు చెల్లించాలని, రూ.100 అపరాదంతో 30వ తేదీ వరకు ఫీజు చెల్లించే అవకాశం ఉందని సూచించారు.

**స్పెషల్ బియిడి 4వ సెమిస్టర్ ఫలితాలు**

వర్సిటీ పరిధిలో స్పెషల్ బియిడి కోర్సు 4వ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను సిఇ విడుదల చేశారు. 31మందికి 31మంది ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. బి.టెక్ 4/4 1వ సెమిస్టర్ పరీక్షల్లో 28మందికి 28మంది ఉత్తీర్ణులయ్యారని పేర్కొన్నారు. రీవాల్యూయేషన్‌కు రూ.2070, పర్సనల్ వెరిఫికేషన్/ జవాబుపత్రం జిరాక్స్ కాపీకు రూ.2190లను ఈనెల 19లోగా చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

## ఘనంగా బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ జన్మదిన వేడుకలు

గుంటూరు విద్య,ఆగష్టు 11,ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని గుంటూరు ఎస్సీ మోర్చా కార్యాలయంలో కేక్ కట్ చేసి జ్యూస్ ప్యాకెట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి గుంటూరు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ దారా అంబేద్కర్ అధ్యతన జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిధిగా జిల్లా బిజేపి అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు హాజరైయ్యారు.వారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ సారధ్యం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న యాత్ర కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని క్షేత్రస్థాయిలో కార్యకర్తలు బలపడుతున్నారని వారు మరిన్ని జన్మదినాలు ఆ భగవంతుని ఆశీస్సులతో జరుపుకోవాలని అన్నారు.జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ దారా అంబేద్కర్ మాట్లాడుతూ

**మాధవ్ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ**

ఆంధ్రప్రదేశ్‌లో సొంతంగా జెండా ఎగరవేస్తుందని మోడీ వికసిత భారత్ 2047 లక్ష్యం నెరవేరుతుందన్నారు.అనంతరం పేదలకు నిత్యావసర సరకులు బియ్యం,కూరగాయలు తిరుపతిరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు.కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం నాలుగో మండలం అధ్యక్షుడు ఒక్కలగడ్డ తిరుమలరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి భజరంగ్ రామకృష్ణ,దళిత యువసేన రాష్ట్ర అధ్యక్షులు రాయపూడి ప్రసాద్,ఎస్సీ మోర్చా నాయకులు లేమల్ల ప్రవీణ్,ఆశా వర్కర్లు,సంఘ నాయకురాలు రమణ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత మగ్గానికి ఊపిరిపోశాం: -చెప్పింది చెప్పినట్లు అమలు చేశాం

### --గుంటూరు 'తూర్పు' ఎమ్మెల్యే నసీర్

గుంటూరు తూర్పు, ఆగస్టు 11 (ప్రభాతవార్త) : చేనేత మగ్గానికి ఆయువుపోసి, నేతన్న జీవితాల్లో వెలుగులు తీసుకొచ్చింది సిఎం చంద్రబాబునాయుడు మాత్రమేనని తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఎన్నికల సమయంలో చేనేతలకు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం అమలు చేసిన సందర్భంగా సోమవారం స్థానిక వీవర్స్ కాలనీ పదోలైను సీఎం, నసీర్ ఆధ్వర్యంలో చేనేత కుటుంబాలు సీఎం చంద్రబాబునాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ నేతన్న భరోసా పథకం ద్వారా ప్రతి చేనేత కుటుంబానికి సంవత్సరానికి రూ.25వేలు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు.



ఇది చేనేత కార్మికులకు ఆర్థిక భద్రత కల్పిస్తుందని తెలిపారు. ఉచిత విద్యుత్ పథకం ద్వారా చేనేత కార్మికుల కుటుంబాలకు నెలకు 200యూనిట్లు, మరమగ్గాలకు నెలకు 500యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తారని పేర్కొన్నారు. థ్రిఫ్ట్ ఫండ్ పథకం పునరుద్ధరణతో చేనేత కార్మికుడు నెలకు రూ.1000పొదుపు చేస్తే ప్రభుత్వం మరో రూ.2వేలు జమ చేస్తుందని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ మొత్తం కార్మికుడి ఖాతాలో జమవుతుందన్నారు. చేనేత వస్త్రాలపై ఉన్న జీఎస్టీ భారాన్ని పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. టెక్స్‌టైల్స్ పాలసీ ద్వారా రూ.10వేల కోట్ల పెట్టుబడితో 1.51లక్షల మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కంకణం కట్టుకున్నారని తెలిపారు. మంగళగిరిలో చేనేత కుటుంబాలకు నారా లోకేష్ పెద దిక్కుగా నిలిచారని పేర్కొన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో చేనేతలు మాట్లాడుతూ తమ జీవితాలకు ఆర్థిక భద్రత కల్పించిన ఘనత సీఎం చంద్రబాబునాయుడుదేనని ఆయనకు రుణపడి ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కన్నా మాస్టర్, దాసరి రాజా మాస్టర్, కార్పోరేటర్ ఆయిశెట్టి కనకదుర్గ, క్లస్టర్ ఇన్‌చార్జి బత్తిన శంకర్, డివిజన్ అధ్యక్షులు ముకుందరావు, జనసేన డివిజన్ అధ్యక్షులు పులిగడ్డ నాగేశ్వరరావు, గుంటి నరసింహారావు, లోకేశ్వరి, యర్రగోపు నాగేశ్వరరావు, బిట్రగుంట మల్లికా, అరివేపల్లి శ్రీను, సముద్రాల గణేష్, గొడుగు శంకర్, ఆనందపు వెంకటేశ్వరరావు, వెంకట వాసు, పడవల రఘురాం, కోటా సత్యం, సూర్యపల్లి ఈశ్వరరావు, వెంకటేశ్వర్లు, వి.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## కోబాల్ట్‌పేట అభివృద్ధికి రూ.54.8లక్షల పనులకు ఎమ్మెల్యే మాధవి శంకుస్థాపన

గుంటూరు క్రైమ్,ఆగష్టు 11,ప్రభాతవార్త : పశ్చిమ నియోజకవర్గంలోని 34వ డివిజన్ లోని కోబాల్ట్‌పేట ప్రాంతం ఎప్పటినుంచో అభివృద్ధి పనులకు నోచుకోక వెనుకబడిన ప్రాంతంగా ఉన్నప్పటికీ,కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి డివిజన్‌కు సమానప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తున్నామని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు.



34డివిజన్‌లోని 3వ లైన్ నుండి 1వ లైన్ వరకు ,కోబాల్డ్‌పేట మెయిన్‌రోడ్డు వెస్ట్ సైడ్ వరకు సిసి డ్రెయిన్ మరియు కల్వరుట్ల నిర్మాణానికి రూ.26.60లక్షలు,అదే విధంగా హవామంజిల్ నుండి పరిమణ మెడికల్ షాప్ వరకు సిసి డ్రెయిన్ మరియు కల్వర్ట్ల నిర్మాణానికి రూ.28.20లక్షలు మొత్తం రూ.54.8లక్షల పనులకు శంకుస్థాపన చేశాం అన్నారు.నియోజకవర్గంలో ప్రజా సమస్యలను పరిష్కరించడమే మా విధానం కోబాల్ట్‌పేటలో ప్రధానం ఉన్న కుక్కల సమస్య,బ్లాక్ అయిన డ్రెయిన్ల సమస్యలు,ఎలిమెంటరీ స్కూల్ దగ్గర పిల్లల భద్రత కోసం స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు వంటి అంశాలను మేయర్ దృష్టికి తీసుకెళ్ళాము.వీటన్నింటికి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కోబాల్ట్‌పేట ఇక వెనకబడిన డివిజన్ కాదు-అభివృద్ధి,ఆధునిక సౌకర్యాల దిశగా దూసుకుపోతుంది.అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.కార్యక్రమంలో మేయర్ కోవెలమూడి రవీంద్ర,తాళ్ళ వెంకటేష్‌యాదవ్,షేక్ అన్వర్,మానుకొండ శివప్రసాద్,బూసి రాజలత,సుభాని,మువ్వా వేణు,గుర్రం ప్రసాద్ మరియు ఎన్డీయే కూటమి నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'క్రీడలు, కళలతో పనిఒత్తిడి దూరం'


గుంటూరు కల్చరల్,ఆగష్టు 11,ప్రభాతవార్త : స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుంటూరు జోనల్ క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాల పోటీలో ఉద్యోగులు కుటుంబ సభ్యుల సమక్షంలో రెవెన్యూ కళ్యాణమండపంలో ఆహ్లాదకరంగా జరిగాయి.అందులో భాగంగా ఆడంబరాల వల్ల వచ్చే తంటాలను తెలియపరుస్తూ కోటిరెడ్డి దర్శకత్వంలో గరికపాటి శ్రీనివాసరావు రచించిన కలహాల కాపురం నాటకం,పిల్లల నృత్య ప్రదర్శన మరియు ఫ్యాన్సీ డ్రెస్ కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.




ఉత్తమ ప్రతిభ కనబరిచిన పెండ్యాల రమేష్,విజయ సంపత్,చెరుకూరి వీరాంజనేయులు తదితరులకు గుంటూరు పట్టణ రీజనల్ మేనేజర్ కిషోర్ కుమార్,చీఫ్ మేనేజర్ ఆనంద్ కిషోర్,పావులూరి రంగసాయి బహుమతులను అందజేశారు.నాటకరంగాన్ని ప్రోత్సహిస్తున్న స్టేట్ బ్యాంక్ ఉద్యోగులను నాటక రంగ ప్రముఖులు జంపని కిషోర్ బాబు,వరికూటి శివప్రసాద్ అభినందించారు.

## ఎస్సీ,ఎస్టీలకు అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం అమలుచేయాలి

గుంటూరు విద్య,ఆగష్టు 11,ప్రభాతవార్త : అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి ఎస్సీ ఎస్టీలకు విదేశీ విద్యాభివృద్ధి పరంగా ఒక వరమని,తక్షణం ఆ పథకాన్ని అమల్లోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ విజ్ఞప్తి చేశారు.



విదేశాల్లో ఉన్నత విద్య చదివే విద్యార్థులకు ఆర్థిక చేయూత అందించేందుకు ప్రభుత్వం అప్పట్లో అంబేద్కర్ ఓవర్సీస్ పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చిందన్నారు.ఎస్సీ ఎస్టీల్లోని ప్రతిభావంతులైన పేద పిల్లలకు విదేశాల్లో ఉన్నత విద్య చదవాలనే కలను నెరవేర్చేలా ఇటీవల ముఖ్యమంత్రి విదేశీ విద్య పథకాన్ని మరలా ప్రారంభిస్తున్నట్లు కొద్దికాలం క్రితం ప్రభుత్వం ప్రకటించిందని అమల్లోకి తీసుకురావడంలో జాప్యం జరుగుతుందని ఈ సందర్భంగా ఏసుబాబు మాదిగ ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు.ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ఈ పథకం కింద రూ.25లక్షల మంజూరు అవుతాయని ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు మరో రూ.5లక్షలు నిర్వహణ ఖర్చుల కింద అదనంగా ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచించడం అభినందనీయమన్నారు.ఈ పథకానికి అంబేద్కర్ మహానీయుల పేరు నిర్వహించడం పథకానికి అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిది పేరు పెట్టడం అభినందనీయమన్నారు.2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం అంబేద్కర్ ఎన్టీఆర్ పేర్ల మీద ఈ పథకాన్ని అమలుచేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.వైసీపీ అధికారంలోనికి వచ్చిన తర్వాత ఈ పథకం పై పలు ఆరోపణలు వచ్చాయి.పథకానికి ఉన్న అంబేద్కర్ ఎన్టీఆర్ పేర్లను తొలగించి జగనన్న అనేపేరు పెట్టినట్లు విమర్శలు వచ్చాయి.ఆర్థికసాయం పెంచినట్లు చూపించి విద్యార్థుల సంఖ్య పెరగకుండా నిబంధనలు పెట్టి ఆ పథకాన్ని ఎస్సీ ఎస్టీలకు దూరం చేసినట్లుగా పలు ఆరోపణలు గత ప్రభుత్వం ఎదుర్కొందని ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు.

## ఓబిసి విద్యా ఉపాధి రిజర్వేషన్ల పరిరక్షణకు చర్యలు చేపట్టాలి

గుంటూరు విద్య,ఆగష్టు 11,ప్రభాతవార్త : దేశ వ్యాప్తంగా ఓబిసి విద్యా,ఉపాది రిజర్వేషన్‌ల పరిరక్షణకు వెంటనే తగు చర్యలు చేపట్టాలని అఖిల భారత ఓబిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ నాయకత్వంలో ఓబిసి సంక్షేమ సంఘం ప్రతినిధి బృందం జాతీయ బిసి కమీషన్ ఛైర్మన్ హన్స్‌రాజ్ అహిర్ గంగారామ్‌ను ఆయన చాంబర్‌లో కలసి వినతిపత్రం అందజేశారు.దేశవ్యాప్తంగా 63కేంద్ర ప్రభుత్వ శాఖల్లోని 1,43వేల ఓబిసి బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని వరప్రసాద్ యాదవ్ ఛైర్మన్ ఆహిర్ గంగారామ్ ను కోరారు.3,4సంవత్సరాలుగా వివిధ రాష్ట్రాల్లో నీట్ సీట్ల భర్తీలో తీవ్ర అన్యాయం జరిగిందని,దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని కమీషన్ ఛైర్మన్‌కు వరప్రసాద్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.దీనిపై ఛైర్మన్ హన్స్‌రాజ్ స్పందిస్తూ ఏపి రాష్ట్ర ప్రభుత్వం నివేదిక తమకు అందిందని,మహారాష్ట్రలో 9కులాలను,ఏపిలో రాష్ట్ర ప్రభుత్వ నివేదిక ప్రకారం ఓబిసి జాబితాలో చేర్పులపై త్వరలో విధాన నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.ఛైర్మన్ హన్స్‌రాజ్‌ను కలసినవారిలో ఓబిసి సంక్షేమ సంఘం ఏపి రాష్ట్ర కార్యదర్శి కృష్ణంరాజు,రాష్ట్ర నాయకులు ఉరిటి అశోక్‌కుమార్,ముంగమూరి హైమారావు,ఖాశీం,సయ్యద్ పెదఖాజా,పోసిబాబు,బత్తుల వెంకటేష్,ఎం.లలిత,గిద్ద నాయుడు,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త





## సాగర్ నాలుగు క్రెస్టుగేట్ల ద్వారా నీటి విడుదల

విజయపురిసౌత్, ఆగస్టు 11 ప్రభాతవార్త: నాగార్జునసాగర్ జలాశయానికి శ్రీశైలం నుంచి 65,800 క్యూసెక్కుల వరద నీరు వస్తుండటంతో సాగర్ నాలుగు క్రస్టుగేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. సాగర్ ప్రధాన జలవిద్యుత్తు కేంద్రం ద్వారా 28,785, కుడి కాలువకు 7086, ఎడమ కాలువకు 5800 క్యూసెక్కులు, ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 1800 క్యూసెక్కులు నీటిని వదులుతున్నారు. సాగర్ నుంచి మొత్తం 75,879 క్యూసెక్కుల నీరు దిగువకు వదులుతున్నారు.



సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 589.30 అడుగుల వద్ద కొనసాగుతుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 309.9530 టీఎంసీల వద్ద కొనసాగుతుంది.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



విజయపురిసౌత్, ఆగస్టు 11 ప్రభాతవార్త: విజయపురిసౌత్‌లోని డౌన్ మార్కెట్‌కు చెందిన మత్స్యకారుడు దోనె ధనరాజు (40) ఇటీవల అనుపు జలాశయంలో చేపల వేటకు వెళ్లి గల్లంతై మృతి చెందాడు. స్థానిక మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు మైలపల్లి అప్పలరాజు మృతుడి భార్య రాజేశ్వరికి సొసైటీ తరఫున రూ.6 వేలు నగదును అందజేశారు. తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేపల భూలోక, అప్పారావు, దేవుడు, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగోలుగా పార్కింగ్: రోజుకో గొడవ

గురజాల, ఆగస్టు 11 ప్రభాతవార్తః గురజాలలో అందరూ అధికారులే.. వారందరూ చోద్యం చూస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. 2014–2019 టీడీపీ ప్రభుత్వ హయాంలో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సారథ్యంలో ఇరుకుగా ఉన్న రోడ్డుపై ఆక్రమణలు తొలగించి డివైడర్లు ఏర్పాటు చేసి విశాలమైన రోడ్డుగా తీర్చిదిద్దారు. అసెంబ్లీ కేంద్రం గురజాలకు నాడు ఒక గుర్తింపు వచ్చింది. ఇక్కడ సబ్‌రిజిస్ట్రార్, రెవెన్యూ డివిజనల్, సబ్ డివిజినల్ పోలీసు కార్యాలయం, కోర్టు భవనాలు, ఎక్సైజ్ కేంద్రం, ఎల్ఐసీ కార్యాలయాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో వివిధ పనుల నిమిత్తం ప్రజలు గురజాలకు వస్తుంటారు. అలాగే ఇటీవల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మూడు రోడ్ల కూడలి బ్రహ్మనాయుడు విగ్రహం వద్ద గల గ్రామ సచివాలయంలోకి మారింది. గ్రామ సచివాలయాన్ని ఇదే ఆవరణలో ఏర్పాటు చేశారు. వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు తమ ద్విచక్ర వాహనాలను రోడ్లపై అడ్డగోలుగా పార్కింగ్ చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. స్థానిక బ్రహ్మనాయుడు విగ్రహం వద్ద అడ్డగోలు పార్కింగ్‌తో రోజుకో గొడవ జరుగుతుందని ప్రజలు వాపోతున్నారు. మరోవైపు మైనర్లు, ఇతరులు రోడ్లపై అడ్డదిడ్డమైన డ్రైవింగ్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. స్థానిక కారంపూడి రోడ్డు, మాచర్ల–గుంటూరు రహదారిలో నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. పోలీసు శాఖ చేపడుతున్న డ్రంకెన్ డ్రైవ్, రాత్రివేళ బహిరంగ ప్రదేశాలలో మందుబాబులపై దృష్టి సారిస్తున్నారో అదే తరహాలో అడ్డగోలు పార్కింగ్, అడ్డగోలు డ్రైవింగ్‌పై దృష్టి సారించాలని ప్రజానీకం కోరుతోంది. స్థానిక బ్రహ్మనాయుడు విగ్రహం నుంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వరకు గల డివైడర్ ఎత్తును తగ్గించి వాహనాల పార్కింగ్‌కు సౌకర్యం కల్పించే దిశగా ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది.







## ఘనంగా 'హర్ ఘర్ తిరంగా'



గురజాల, ఆగస్టు 11 ప్రభాతవార్తః గురజాల నగర పంచాయతీ పరిధిలో సోమవారం స్వాంతంత్ర్య దినోత్సవ సంబరాల్లో భాగంగా హర్‌ఘర్ తిరంగ్ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలో జాతీయ జెండాలు చేతబూని ప్రదర్శన జరిపారు. ఈ ప్రదర్శన నగర పంచాయతీ నుంచి మొదలై హైస్కూల్, బ్రహ్మనాయుడు సెంటర్ మీదుగా సాగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ బడేజాని, కమిషనర్ శివనారాయణరావు, నేలవెల్లి బొల్లయ్య, అదపా శ్రీను, నరమాల హనుమంతరావు, కటకం అంకారావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా దినోత్సవ పోటీలలో వాగ్దేవి కళాశాల విద్యార్థుల ప్రతిభ

రొంపిచర్ల, ఆగస్టు 11 ప్రభాతవార్త : వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు – 2025 జాతీయ క్రీడా దినోత్సవం సెలెక్షన్స్‌లో మంచి ప్రతిభను చూపారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలతో పాటు అథ్లెటిక్స్‌లో మంచి ప్రతిభను చూపారు. వివరాలను సోమవారం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ఒగూరి నాగేశ్వరరావు తెలియజేశారు. ఆగస్టు 8,9 తేదీలలో స్థానిక జిల్లా స్టేడియంలో శాప్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారని తెలిపారు. అండర్–22 విభాగంలో ఖోఖోలో తమ కళాశాలకు చెందిన ముగ్గురు బాలికలు, ముగ్గురు బాలురు, కబడ్డీలో ముగ్గురు బాలికలు, ఇద్దరు బాలురు, వాలీబాల్‌లో ఒక బాలుడు, అథ్లెటిక్స్‌లో 11 మంది బాలికలు, ఆరుగురు బాలురు అత్యుత్తమ ప్రతిభతో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. మంచి ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాల్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్‌లతో పాటు డైరెక్టర్ కపలవాయి రాజేంద్రప్రసాద్, రామకోటేశ్వరరావు, పాశం కృష్ణారావు, అమృతరావు, ఫిజికల్ డైరెక్టర్ రాయల ఆంజనేయులు అభినందించారు.



## ప్లాస్టిక్ వినియోగ నిర్మూలనపై అవగాహన ర్యాలీ

నకరికల్లు, ఆగస్టు 11 ప్రభాతవార్త : ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాల విద్యార్థులు సోమవారం ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని పట్టణంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల కార్యదర్శి ఆట్లూరి కాంతి - శ్రీనివాసరెడ్డి పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వలన పర్యావరణానికి కలిగే నష్టాలను తెలియజేశారు. మానవులపై వారి జీవన విధానాలపై చూపే ప్రతికూల ప్రభావాలను తెలియజేశారు. ప్లాస్టిక్ వ్యర్థాల వలన నీరు, మట్టి, వాయు కాలుష్యాలు జరుగుతాయన్నారు. ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే నష్టాలను గుర్తించి వాడకాన్ని నిలిపివేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో ప్రిన్సిపాల్ భార్గవభూషణ్‌రావు, అశోక్‌కుమార్‌రెడ్డి, అధ్యాపకులు హిమశ్రీ, ఫిరోజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇస్సపాలెం ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్

నరసరావుపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త : మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానానికి ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఆలయ ఈవో నలబోతు మాధవీదేవి సోమవారం తెలియజేశారు. దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ నెల 7వతేదీన నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. ధర్మకర్తల మండలిలో సభ్యులుగా ఉండేందుకు ఆసక్తి ఉన్నవారు ఈ నెల 27వతేదీలోపు తమ దరఖాస్తులను నియమ నిబంధనలకు లోబడి అందజేయాలని ఈవో మాధవీదేవి తెలియజేశారు. తమ దరఖాస్తులను ఫారం–2లో పూర్తి చేసి జిల్లా దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని ఈవో మాధవీదేవి సూచించారు.

## ఆర్టీసీ స్థలం చౌకగా లూలూ కంపెనీకి కేటాయించడం దుర్మార్గం : ఎంప్లాయీస్ యూనియన్

రొంపిచర్ల, ఆగస్టు 11 ప్రభాతవార్త : విజయవాడ నడిబొడ్డులో ఉన్న నాలుగు ఎకరాలకు పైగా ఆర్టీసీ స్థలాన్ని కారుచౌకగా కమిషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం లూలూ షాపింగ్ మాల్‌కు కేటాయించడం దుర్మార్గమని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు అన్నారు. సోమవారం ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో నాయకులు షేక్.ఖాజా, ఎంకెరావు, కాసా రాంబాబు, ఆసిఫ్, శ్రీధర్, శ్రీనివాసరావు, సాంబశివరావు, చందు, బొల్లయ్య తదితరులు విలేకర్లతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధిక విలువైన ఆర్టీసీ స్థలాలను అప్పనంగా తన స్వార్థంతో ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తుందని తెలిపారు. 14 నెలలు గడిచినా బకాయిలు ఇవ్వలేదన్నారు. పీఆర్‌సి కమిషన్ వేయలేదన్నారు. ఐఆర్ ఇస్తామని మొండి చేయి చూపారన్నారు. ఆర్టీసీ సంస్థలో కనీసం కొత్త బస్సులు తీసుకురాలేదన్నారు. ఆర్టీసీని ప్రజలకు దూరం చేస్తున్నారని విమర్శించారు. ఉచిత బస్సు పథకానికి బస్సుల సంఖ్య రెట్టింపు చేయాల్సిన అవసరం ఉందని, స్థలాలు ఎంతో అవసరమని తెలిపారు. కూటమి ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ పోరాటాలు చేస్తామని నాయకులు పిలుపునిచ్చారు.



## ఘనంగా 'హర్‌ఘర్ తిరంగా' ర్యాలీ- పాల్గొన్న కలెక్టర్

నరసరావుపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త : పట్టణంలో సోమవారం వాగ్దేవి విద్యాసంస్థల ఆధ్వర్యంలో హర్‌ఘర్ తిరంగ ర్యాలీని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఆర్డీవో కె.మధులత కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.అరుణ్‌బాబు మాట్లాడుతూ ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా 500 మీటర్ల జాతీయ జెండాకు



వాగ్దేవి విద్యార్థులు ర్యాలీ నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. దేశం క్షేమంగా ఉంటేనే అందరూ క్షేమంగా ఉంటారని ఈ సందర్భంగా తెలియజేశారు. జాతీయ సమైకత్యను చాటాలని, ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అరుణ్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సె క్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ఒగూరి నాగేశ్వరరావు, పాశం కృష్ణారావు, కపలవాయి రాజేంద్రప్రసాద్ తదితరులతో పాటు డిఆర్‌ఓ మురళీ, కమిషనర్ జశ్వంత్‌రావు పాల్గొన్నారు.

## జిల్లా 'ఎస్పీ గ్రీవెన్స్' కు 90 అర్జీలు

నరసరావుపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించి గ్రీవెన్స్‌కు మొత్తం 90 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఎస్పీ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్థి తగాదాలు, మోసం తదితర సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయన్నారు. జిల్లాలోని పోలీస్ అధికారులు వచ్చిన అర్జీలకు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చి వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు. సమస్య పట్ల శ్రద్ధ వహించారు. గురజాల మండలం నుండి వెంకట్రావు తనకు జరిగిన మోసాన్ని తెలియజేశారు. మాచర్ల పట్టణం నుండి ఘంటా సుజాత ఆర్‌ఎంపి వైద్యుడు బంగారం తీసుకొని మోసం చేశాడని తెలిపారు. కారంపూడి మండలానికి చెందిన శ్రీనివాసరావు ఇస్సపాలెం శివారులో వెంచర్‌లో జరిగిన మోసం గురించి ఫిర్యాదులో పేర్కొన్నారు. యడ్లపాడు గ్రామానికి చెందిన శామ్యూల్ ఉద్యోగాల పేరిట జరిగిన మోసాన్ని తెలియజేశారు. వినుకొండ పట్టణానికి చెందిన శ్రీనివాసరావు తన కుమారుని వలన ఎదురవుతున్న ఇబ్బందులను తెలియజేశారు.



## రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంట్‌లో ఐడిపిఎస్ విద్యార్థుల విజయం

నరసరావుపేట టౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త : రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంట్‌లో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ విద్యార్థులు ఘన విజయం సాధించారు. సోమవారం వివరాలను ఛైర్మన్ డాక్టర్ నాగోతు ప్రకాష్, డైరెక్టర్ నాగోతు సబిత తెలియజేశారు. ఆగస్టు 10న అమరావతిలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ ర్యాంకింగ్ ఓపెన్ అండ్ గరల్స్ చెస్ టోర్నమెంట్–2025లో తమ పాఠశాల విద్యార్థులు పాల్గొని 2వ స్థానం సాధించారని తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన ఆటగాళ్ళతో తమ విద్యార్థులు పోటీపడి అద్భుతమైన ఏకాగ్రత, వ్యూహంతో ప్రతిభను చాటారన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ తమ విద్యార్థులు రాణించేందుకు తగిన శిక్షణ అందిస్తున్నామని ప్రిన్సిపాల్ రేఖపూలేకర్ తెలియజేశారు.



## అంబేద్కర్ స్ఫూర్తితో ప్రధాని నరేంద్ర మోడీ పాలన : బిసీ సంక్షేమ సంఘం

నరసరావుపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త : అంబేద్కర్ స్ఫూర్తితో దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ పాలన చేస్తున్నారని బిసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్‌రావు అన్నారు. పట్టణంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు బాదుగున్నల శ్రీనివాసరావు, కొల్లిపర బాలజీ, విశ్వేశ్వరరావు, సాంబశివరావులతో కలిసి వారు మాట్లాడారు. ఓబీసీ వర్గానికి మేలు చేసే కార్యక్రమంలో భాగంగా రిజర్వేషన్లు కల్పించే దిశగా కేంద్రం అడుగులు వేస్తుందన్నారు. బిజెపి అంటే కొన్ని సామాజిక వర్గాల వారికే పరిమితం కాదని వెనుకబడిన వర్గాలకు ఆ పార్టీలో మంచి ప్రాధన్యత కల్పిస్తున్నారని తెలిపారు. దేశంలో విప్లవాత్మక మార్పుల దిశగా మోడీపాలన సాగుతుందన్నారు. ఓబీసీల కొరకు ప్రధాని నరేంద్ర మోడీ తీసుకునే నిర్ణయాలకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని ఈసందర్భంగా బిసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్‌రావు అన్నారు.



## ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో మార్కెటింగ్ వ్యూహాలపై సెమినార్

నకరికల్లు, ఆగస్టు 11 ప్రభాతవార్త : ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు మార్కెటింగ్ వ్యూహాలపై సెమినార్‌ను సోమవారం నిర్వహించారు. వివరాలను కళాశాల డైరెక్టర్ షరీఫ్, కార్యదర్శి కరీమ్ తెలియజేశారు. విద్యార్థులు పరిశోధనాత్మక ఆలోచనలు, వినూత్న వ్యాపార మార్గాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. బిడ్‌ఎలర్ట్ సంస్థ సిఈవో కె.అజయ్‌కుమార్ మాట్లాడారు. కొత్త ఆవిష్కరణల వలన స్టార్టప్‌లను యువత ప్రారంభించి ఉపాధి అవకాశాలను కల్పించాలన్నారు. ఛైర్మన్ షేక్.మీరావలి మాట్లాడుతూ ఇటువంటి వర్క్‌షాప్‌లతో రాబోయే రోజుల్లో విద్యార్థులు తమ ఉద్యోగాలతో పాటు మరొకరికి ఉపాధి కల్పించే అవకాశం ఉంటుందన్నారు. కళాశాల కార్యదర్శి కరీమ్‌తో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, ప్రిన్సిపాల్ జి.నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## క్యాన్సర్ లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తించాలి : డాక్టర్ మన్నే గౌతమ్

నరసరావుపేట, ఆగస్టు 11 ప్రభాతవార్త : కడుపు క్యాన్సర్ యొక్క లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తించాలని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు డాక్టర్ మన్నే గౌతమ్ అన్నారు. సోమవారం వైద్యశాలలో జరిగిన క్యార్యక్రమంలో డాక్టర్ గౌతమ్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధికి సంబంధించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సరైన చికిత్సతో ప్రాణపాయం నుండి రోగులను కాపాడుకోవచ్చున్నారు. అకస్మాత్తుగా బరువు తగ్గడాన్ని గుర్తించాలన్నారు. ఎక్కువగా చిన్న చిన్న పనులకు సైతం అలసట రావడం, మలంలో రక్తం పడటం, వాంతులు కావడం జరుగుతుందన్నారు. నిరంతర జీర్ణ సమస్యలు ఇబ్బంది పెడతాయన్నారు. ఆకలి లేకపోవడం, వికారంగా ఉండటం వంటి లక్షణాలు కూడా గుర్తించవచ్చున్నారు. అదే విధంగా పదేపదే వాంతులు అవ్వడం వంటి వాటిని నిర్లక్ష్యం చేయవద్దని, ప్రాథమిక లక్షణాలు గమనించిన వెంటనే గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్య నిపుణులను సంప్రదించాలన్నారు. క్యాన్సర్‌కు సంబంధించి పట్టణంలోని మ్యాక్సికేర్ సాయి తిరుమల సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌లో అందిస్తున్న అత్యాధునిక వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మన్నే గౌతమ్ సూచించారు.



## టిడిపి నాయకుడు కొండ్రగుంట కోటేశ్వరరావుకు ఘననివాళి



చిలకలూరిపేట, ఆగస్టు11, ప్రభాతవార్త: మండలంలోని వేలూరు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు కొండ్రగుంట శ్రీనివాసరావు తండ్రి కోటేశ్వరరావు అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సోమవారం వేలూరు గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి కోటేశ్వరరావు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం శ్రీనివాసరావును వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, టిడిపి నాయకులు మానం వెంకటేశ్వర్లు, నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్‌మోహన్ గ్రామ పార్టీ నాయకులు పాల్గొని కోటేశ్వరరావు భౌతికకాయానికి నివాళులు అర్పించారు.

## అన్నదాతా సుఖీభవా - చంద్రబాబు జయీభవ : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, ఆగస్టు11, ప్రభాతవార్త: అందరికి కడుపునింపే రైతన్నకు ఏ కష్టం రాకూడదని శ్రమతో సేద్యం చేస్తూ రక్తంతో పంటలు పండిస్తున్న అన్నదాతక అండగా నిలిచి అతని కష్టంలో కొంతైనా పంచుకోవాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నదాతా సుఖీభవా పథకం ప్రవేశపెట్టారని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. కూటమి ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన అన్నదాత సుఖీభవ పథకం కింద ఆర్థిక సాయం రైతుల్లో ఆనందాన్ని నింపిందని అన్నారు. పంటలకు గిట్టుబాటు ధర సహ అన్ని అంశాల్లో ఆరుగాలం శ్రమించే రైతులకు ప్రభుత్వం అండగా ఉంటే ఆ శ్రమజీవులు నేలనుంచి బంగారం పండిస్తారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. సోమవారం చిలకలూరిపేట మండలం మురికిపూడి గ్రామంలో జరిగిన అన్నదాత సుఖీభవ విజయోత్సవ వేడుకలకు ప్రత్తిపాటి హాజరయ్యారు. ఈ సందర్భంగా 100 ట్రాక్టర్లతో చేపట్టిన ర్యాలీలో స్వయంగా ప్రత్తిపాటి ట్రాక్టర్ నడిపి రైతులను ఉత్సాహపరిచారు. అనంతరం అన్నదాతలతో కలసి ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు ధాన్యంతో కలిసిన అభిషేకం చేశారు. టిడిపి ఆవిర్భావంలోనే రైతు కష్టానికి చిహ్నమైన నాగలి ఉందని, స్వర్గీయ ఎన్టీఆర్ రైతుల కష్టాన్ని గుర్తించిన నాయకుడు కాబట్టే తన పాలనలో రైతాంగానికి ఎంతో మేలు చేశారని ప్రత్తిపాటి అన్నారు. ఇన్‌పుట్ సబ్సిడిలు, ఉచిత విద్యుత్ అందించారని రైతులకు అన్నగారు అన్నివేళలా అండగా నిలిచారని తెలిపారు.



చంద్రబాబు పాలన నిజంగా రైతులకు స్వర్ణయుగమని ప్రత్తిపాటి అన్నారు. రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లేనప్పుడు ముఖ్యమంత్రి ఎన్నో సందర్భాలలో ప్రభుత్వం ద్వారా కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకున్నారని అన్నారు. తాజాగా మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోళ్లు జరిపించిన చంద్రబాబు రైతులు నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకున్నారని అన్నారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన ధాన్యం కొనుగోళ్ల సొమ్ము రూ 1674 కోట్లు చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే రైతులకు చెల్లించినట్లు తెలిపారు. బిజెపి నియోజకవర్గ సమన్వయకర్త టి జయరామి రెడ్డి, టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, రూరల్ మండలాల అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, యడ్లపాడు మండలం అధ్యక్షుడు కామినేని సాయిబాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, సొసైటీల అధ్యక్షులు కోడె హనుమంతురావు, నల్లమోతు హరిబాబు, పెంటేల శేషయ్యలు మండల ప్రధాన కార్యదర్శి జాకోబ్ రాజు మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాలు రైతులకు అండగా నిలవాలి



చిలకలూరిపేట, ఆగస్టు11, ప్రభాతవార్త: ప్రాథమిక సహకార సంఘాలు అన్నివేళలా రైతులకు అండగా నిలవాలని, వారిని ఆదుకోవడంలో ఉదారంగా వ్యవహరించాలని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. మండలంలోని మురికిపూడి పిఎసిఎస్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని కార్యవర్గాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని, పాలకుల ఆలోచనలకు అనుగుణంగానే రైతు సంఘాలు, సహకార సంఘాలు అన్నదాతలకు అండగా నిలవాలని ప్రత్తిపాటి సూచించారు. 1923వ సంవత్సరంలో ప్రారంభమైన మురికిపూడి ప్రాథమిక సహకార సంఘానికి ఎంతో మంచి చరిత్ర ఉందన్నారు. సంఘంలో రూ 8కోట్ల డిపాజిట్‌లు ఉన్నాయని తెలిపారు. ఇది చాలా గొప్ప విషయమని సంఘం చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన చిగురుపాటి రాజబాబు, డైరక్టర్లు తమ్మిశెట్టి నాగేశ్వరరావు, గుత్తికొండ సాంబశివరావులను అభినందించారు. రైతులతో పాటు చిరువ్యాపారులకు కూడా సంఘం అండగా నిలవాలని అన్నారు. నూతన కార్యవర్గాన్ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్‌యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, టిడిపి నాయకులు జవ్వాజి మదన్‌మోహన్, కామినేని సాయిబాబు, పిల్లి కోటి, కొమరవల్లిపాడు సొసైటీ అధ్యక్షుడు కోడె హనుమంతురావు, నాదెండ్ల, గణపవరం సొసైటీల అధ్యక్షులు నల్లమోతు హరిబాబు, పెంటేల శేషయ్య, మండల ప్రధాన కార్యదర్శి జాకబ్‌రాజు, బిజెపి నియోజకవర్గ సమన్వయకర్త టి జయరామిరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా దండా గోపి

చిలకలూరిపేట, ఆగస్టు11, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం (ఎపిజెఎఫ్) రాష్ట్ర కమిటి ఎన్నికలు విజయవాడ గాంధీనగర్‌లోని ఎన్‌జిఓ భవన్‌లో జరిగాయి. ఈ సమావేశంలో రాష్ట్రంలోని 26 జిల్లాలనుంచి ఎపిజెఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశానికి ఎపిజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెవుల కృష్ణాంజనేయులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా మహాటివి సియండి, ఎపిజెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెళ్ల వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర నూతన కమిటిని ఎన్నుకున్నారు. కమిటి అధ్యక్షులుగా ఒంగోలుకు చెందిన శివరాజేష్‌ను ఎన్నుకున్నారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా మారెళ్ల వంశీకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎపిజెఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా ఇప్పటివరకు పనిచేసిన దండా గోపిని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా చెవుల కృష్ణాంజనేయులు, అన్నవరపు బ్రహ్మయ్యలను ఎన్నుకున్నారు. ఎపిజెఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులుగా మద్దినేని అనీల్ (మహ టివి), రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనాథ్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. సమావేశంలో మహాటివి సియండి వంశీకృష్ణ మాట్లాడుతూ జర్నలిస్ట్‌ల సమస్యలు పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాలు అమలు కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం ఎపిజెఎఫ్ కృషి చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్ట్‌లకు శిక్షణా శిబిరాలు, సదస్సులు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు. కోవిడ్ సమయంలో మరణించిన జర్నలిస్ట్‌లకు గత ప్రభుత్వం పరిహారం ఇస్తామని ప్రకటించింది కానీ వాటిని అందించలేదని, తక్షణమే మరణించిన పాత్రికేయ కుటుంబాలకు నష్టపరిహారం అందించాలని సమావేశంలో జర్నలిస్ట్ ప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్ట్‌లకు ఎటువంటి ఆంక్షలు లేకుండా హెల్త్‌కార్డ్‌లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




## కోటేశ్వరరావుకు ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ నివాళి

చిలకలూరిపేట, ఆగస్టు11, ప్రభాతవార్త: మండలంలోని వేలూరు గ్రామానికి చెందిన కొండ్రగుంట్ల కోటేశ్వరరావు గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారు. కాగా సోమవారం ఆయన అంతిమ యాత్ర సందర్భంగా వేలూరులోని వారి నివాసానికి శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ వెళ్లి కోటేశ్వరరావు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కోటేశ్వరరావు తమ్ముడు ప్రముఖ న్యాయవాది కొండ్రగుంట రామకృష్ణ, కోటేశ్వరరావు కుమారుడు కొండ్రగుంట శ్రీనివాసరావులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. రాజశేఖర్‌తో పాటు నార్నె హనుమంతురావు, జాలాది సుబ్బారావు, గడిపూడి దశరథరామయ్య, చింతల సింగయ్య, కట్టా నాగేశ్వరరావు, కంతేటి హనుమంతురావు, వూట్ల సాంబయ్య, కందిమళ్ల సత్యనారాయణ, తాళ్లూరి సింగారావు, యడవల్లి రామారావు, దేవరకొండ గోపిలు పాల్గొని నివాళులు అర్పించారు.



## శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి గ్రంథాలయం పునఃప్రారంభం

చిలకలూరిపేట, ఆగస్టు11, ప్రభాతవార్త: పట్టణంలోని ఇనుపకొట్ల బజారులో 90 సంవత్సరాలుగా శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ధర్మసంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న గ్రంథాలయం మరమ్మత్తులకు గురైంది. ధర్మసంఘం గౌరవ అధ్యక్షులు గుర్రం సాంబశివరావు అధ్యక్షులు పసుమర్తి సూర్యప్రకాశరావుల ఆధ్వర్యంలో మరమ్మత్తులను వేగంగా పూర్తిచేశారు. సోమవారం మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గ్రంథాలయాన్ని పునఃప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరూ ఐక్యంగా ఉండి గత 90 సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని పూర్తిచేయడం హర్షణీయమని అన్నారు. గ్రంథాలయం బజారుగా ఎంతో గుర్తింపు ఉందని గుర్తుచేశారు. అంతేకాకుండా ధర్మసంఘం ఆధ్వర్యంలో నడుపుతున్న దేవాలయాలు, గోశాల, గ్రంథాలయం పట్టణ ప్రజలకు ఎంతో ఉపయోగ కరంగా, ఆధ్యాత్మికతను పెంపొందించేలా ఉన్నాయని, అటువంటి సంస్థలను నడుపుతున్న ధర్మసంఘం సభ్యులను ప్రత్తిపాటి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ధర్మసంఘం గౌరవాధ్యక్షుడు గుర్రం సాంబశివరావును, అధ్యక్షుడు పసుమర్తి సూర్యప్రకాశరావులను ప్రత్తిపాటి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం నాయకులు కనమర్లపూడి రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు కూనల ప్రమీల, లక్ష్మీతిరుమల, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కొత్తమాసు శ్రీనివాసరావు, కొంజేటి వెంకటరత్నం, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



బాపట్ల జిల్లా వార్త



## రైతు పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

### రైతు సంతోషంగా ఉంటే రాష్ట్రం సుబిష్టంగా ఉంటుంది

### రైతే రాజు రైతు లేనిదే రాజ్యం లేదు

### వర్షాన్ని సైతం లెక్కచేయకుండా 'అన్నదాత సుఖీభవ' ట్రాక్టర్ ర్యాలీ

బాపట్ల,ఆగస్టు11,ప్రభాతవార్త:రైతు ను రాజును చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సోమవారం టిడిపి అధ్వర్యంలో అన్నదాత సుఖీభవ ట్రాక్టర్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు.ఈ ర్యాలీని వేగేశన నరేంద్రవర్మ స్వయంగా ట్రాక్టర్‌ను తొలి ప్రారంభించారు. పట్టణ శివారు ప్రాంతంలోని ఇంజనీరింగ్ కళాశాల నుంచి సుమారు 100కు పైగా ట్రాక్టర్లతో



రైతులు,నాయకులు,కార్యకర్తలు ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ రైతును మహారాజు చేయాలనే దృక్పదంతో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలనుఅ మలు చేస్తుందన్నారు.రాష్టం క్లిష్ట పరిస్దితులలో ఉన్నా రైతుకు రూ.20వేలే రైతుకు అసరాగా మేమున్నామంటూ అన్నదాత సఖీభవి పదకం ద్వారా అందిస్తుందన్నారు. రాష్టం మొత్తం పాలాభిషేకాలు,ట్రాక్టర్లతో సంఘీభావం తెలిపే పరిస్దితి నేడు రాష్టంలో నెలకొందన్నారు. చంద్రన్న బాగుండాలి,కూటమి ప్రభుత్వం బాగుండాలి,వ్యవసాయంబాగుండాలన్నారు.రాష్టంలో ఉద్యోగ ,ఉపాది కల్పన,వ్యవసాయరంగం అభివృద్ది అనే నినాదంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.అన్ని శాఖలను పరుగులు తీయించి రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంచాలని ఆహర్నిశలు పాటుపడుతున్నారన్నారు. చంద్రబాబు నాయుడు రోజుకు 15 నుంచి 18 గంటలకు రాష్ట్ర అభివృద్ది,ప్రజల సంక్షేమం కోసం కష్టపడుతున్నారన్నారు. ఆయనను స్పూర్తిగా తీసుకుని మేము కూడా రోజుకు 14 గంటలు కష్టపడుతున్నామన్నారు. నియోజకవర్గంలో వివిరి భూములకు కూడా నీరు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రానున్న నాల్గు సంవత్సరాలు నియోజకవర్గంలో అవినీతికి తావు లేకుండా కూటమి ప్రభుత్వం అన్ని పార్టీల సమన్వయం చేసుకుంటూ అభివృద్ది పథంలో నడిపిస్తామన్నారు. ఈ ప్రభుత్వం బాగుండాలని దేశంలో గొప్ప ప్రభుత్వంగా తీర్చిద్దాలని తప్పకుండా కూటమి ప్రభుత్వంపనిస్తుందన్నారు. రైతు సంతోషంగా ఉండాలనే ఉద్దేశ్యంతో అన్నదాత సుఖీభవ పథకం కింద మొదటి విడతగా రూ.7వేలు రైతుల ఖాతాలో వేస్తున్నారు. రాష్ట్రంలో రెండు కాదు మూడు పంటలను పండించాలని రైతు ఆర్థిక స్థితి గతులు మార్చాలని కూటమిప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అన్నదాత సుఖీభ ట్రాక్టర్ ర్యాలీ వర్షాన్నిసైతం లెక్కచేయకుండా బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల నుంచి పట్టణంలోని బీచ్ రోడ్డు వరకు సాగింది.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ముక్కామల శివ,పట్టణ పార్టీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,సీనియర్ నాయకులు ఇనగంటి గాంధీ,పమిడి భాస్కరరావు,జనసేనపార్టీ సమన్వయ కర్త నామన శివన్నారాయణ,నాయకులు,కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు, మహిళల ఫిర్యాదులను ప్రాధాన్యతతో పరిష్కరించాలి

బాపట్ల,ఆగస్టు11,ప్రభాతవార్త: వృద్ధులు, మహిళల ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతతో వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పీజీఆర్ఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. జిల్లాలోని నలుమూలల నుండి వచ్చిన 54 మంది అర్జీదారులు తమ సమస్యలను జిల్లా ఎస్పీకి విన్నవించారు.



వృద్ధాప్యంతో నడవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న బల్లికురవ మండలం చెందిన ఆలకుంట గురవయ్య అనే వృద్ధుడు ఎస్పీ కార్యాలయానికి రావడంతో విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ స్వయంగా ఆయన వద్దకు వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఆయన ఆస్తిని ఇద్దరు కుమారులకు సమానంగా పంచి, కొంత భాగాన్ని తన అవసరాల కోసం ఉంచుకున్నానని, అయితే పెద్ద కుమారుడు ఆ భాగాన్ని దక్కించుకునేందుకు ఇబ్బందులు కలిగిస్తున్నాడని వాపోయారు. జిల్లా ఎస్పీ తక్షణమే సంతమాగులూరు సీఐకి ఫోన్ చేసి, పూర్తి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని వృద్ధుడికి భరోసా కల్పించారు. మహిళలు, వృద్ధులకు సంబంధించిన ఫిర్యాదులను ముఖ్య ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి పరిష్కరించాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను నిర్దిష్ట గడువులోపు చట్టపరిధిలో విచారించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై సంపూర్ణ నివేదికను జిల్లా పోలీస్ కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమన్నారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్, పీజీఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ యు.శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మా భూమిని మాకు ఇప్పించండి సారూ..

బాపట్ల,ఆగస్టు11,ప్రభాతవార్త: మా భూమి మాకు ఇప్పించండి . బలవంతంగా వేసిన రాళ్లను, గట్టును తొలగించండి అంటూ దంపతులు అమ అవేదనను జిల్లా అధికారులకు విన్నవించుకున్నారు.స్థానిక జిలాన కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో బాధితులు అధికారులను వేడుకున్నారు.



వివరాలలోకి వెళితే కర్లపాలెం మండలం చింతాయపాలెం కు చెందిన దంపతులు ఇనకొల్లు విజయకుమారి,భర్త సుబ్బారావు లు మాట్లాడుతూ కోలా చంద్రశేఖర్. వెంకాయమ్మ, అరుణ అనువారు అన్యాయంగా మా భూమిని ఆక్రమించారు అన్నారు.అన్యాయంగా మా పట్టా భూముల లో కి వచ్చి హద్దురాలు మార్చి గట్టుపెట్టి న వాటిని తొలగించి మమ్ములను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు.ఈ మేరకు తమకు న్యాయం చేయాలంటూ జిల్లా కలెక్టర్ ,ఎస్పీ లకు అర్జీని అందించారు. .ఈ సందర్భంగా బాధ్యులు మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుంచి పొలం కొని రిజిస్ట్రేషన్ చేసుకొని సాగు చేసుకుంటున్నాం మా భూమి లోనికి అన్యాయముగా రాళ్ళు పాతి, గట్టు పెట్టారని వాటిని తీసివేసి అధికారులు స్పందించి ఒక న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.

## కాలేయ వ్యాధులపట్ల అవగాహన అవసరం

తాడేపల్లి,ఆగస్టు 11,ప్రభాతవార్త : హెపటైటిస్ (కాలేయం) వ్యాధిపట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని,కొని ్ న జాగ్రత్తలు పాటిస్తే కాలేయ వ్యాధిని నివారించవచ్చని కెఎల్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.సుధీర్ తెలిపారు.సోమవారం దుగ్గిరాల మండలంలోని పెదకొండూరు గ్రామంలోయూనివర్శిటీ



ఎన్ఎస్ఎస్,ఫార్మసీ విభాగాల అధ్వర్యంలో కాలేయ వ్యాధుల పట్ల ఫార్మసీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటికి వెళ్ళి అవగాహన కల్పించినట్లు ఆమె పేర్కొన్నారు.లివర్ ఫంక్షనింగ్‌టెస్టు,హెపటైటిస్ ప్యానల్,పిసిఆర్ టెస్ట్,తదితర పరీక్షల ద్వారా వా ్యధిని గుర్తించవచ్చని, హెపటైటిస్‌లో ఎ,బి,సి,డి,ఈ రకాలు ఉన్నాయన్నారు.ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్,వాలంటీర్లను యూనివర్సిటీ విసి డాక్టర్ జి.పార్ధసారధి వర్మ,ప్రో విసిలు డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎన్.వెంకట్రామ్,డాక్టర్ కె.రాజశేఖర్‌రావు,ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.చక్రవర్తి,విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్,డీన్ సలహాదారులు డాక్టర్ హబీబుల్లా ఖాన్ ,ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి తదితరులు అభినందించారు.

## చదరంగంలో అయాన్ అహమ్మద్‌కు ద్వితీయస్థానం

పొన్నూరు, ఆగస్టు 11,ప్రభాతవార్త: ఆర్కే ఇంటర్నేషనల్ స్కూల్‌లో నాలుగో తరగతి చదువుతున్న షేక్ అయాన్ అహమ్మద్‌కు అండర్-8బాలుర విభాగంలో ద్వితీయస్థానం లభించిందని ప్రిన్సిపాల్ షేక్



నజీర్‌ఖాన్ తెలిపారు. ఇటీవల గుంటూరు పట్టణంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్‌లో అయన్ అహమ్మద్‌కు ఈ స్థానం లభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అయాన్ అహమ్మద్‌ను అభినందించారు. చెస్ కోచ్ బాజిబాషా మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనంలోనే చదువుతోపాటు చదరంగం పోటీల్లో కూడా శిక్షణ ఇప్పించినట్లయితే జ్ఞాపకశక్తి పెరగడంతోపాటు పాఠ్యాంశాలపై కూడా అభిరుచి పెరుగుతుందన్నారు. చదరంగం ఆటలో అయాన్ అహమ్మద్ చాలా చురుగ్గా ఉండేవాడన్నారు.

## వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ ధ్యేయం

### -తహాశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్

పొన్నూరు, ఆగస్టు 11,ప్రభాతవార్త: వ్యవసాయ, అనుబంధ రంగాలను బలోపేతం చేయడంతోపాటు, రైతులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించేందుకే కేంద్ర ప్రభుత్వం చిన్న తరహా నీటి గణనను చేపట్టిందని తహాశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ అన్నారు. స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో చిన్న తరహా నీటి గణనపై విఆర్వోలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ శిక్షణ పొందిన విఆర్వోలు ఇందుకు సంబంధించిన సర్వేని పక్కాగా నిర్వహించాలన్నారు. ప్రతి విఆర్వో సంబంధిత ప్రాంతానికి వెళ్ళి జియోట్యాగింగ్ విధానం ద్వారా యాప్‌లో వివరాలను నమోదు



చేయాలన్నారు. మండల సహాయ గణాంకాధికారి నల్లాని ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతి ఐదేళ్ళకు ఒకసారి ఈ సర్వేని నిర్వహిస్తుందన్నారు. ప్రస్తుతం ఇప్పుడు చేపట్టబోయే సర్వే ఏడవ గణన అని చెప్పారు. గ్రామాల్లో బోర్లు,బావులు, చెరువులు ఎన్ని ఉన్నాయి. వాటిలో నీటి పరిస్థితి ఏంటి..? ఎన్ని అడుగుల లోతులో నీరు లభిస్తుంది...? తదితర వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ సర్వే ప్రకారమే రాబోయే రోజుల్లో రైతులకు అవసరమైన బడ్జెట్‌ను కేటాయించేందుకు అవకాశం ఉంటుందన్నారు. బోర్లపై ఎంత మంది ఆధారపడి వ్యవసాయ సాగు చేస్తున్నారు...? తదితర వివరాలను యాప్‌లో నమోదు చేయాలన్నారు. నెల రోజుల్లోపు ఈ సర్వేని పక్కాగా చేపట్టాలని ప్రభుత్వాధికారులు ఆదేశించారని చెప్పారు. గతంలో 18వందల వరకు బోర్లు ఉన్నట్లు రికార్డుల ప్రకారం తెలుస్తుందన్నారు. ఈ సర్వే పూర్తయితే పక్కాగా సమాచారం లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ ఆలేటి మాధవి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామారావు తదితరులున్నారు.

## సమస్యల వలయంలో కసుకర్రు!

### -ఎన్నిమార్లు మొరపెట్టుకున్నా స్పందించిన అధికారులు- అనేక ఇబ్బందులు పడుతున్న ప్రజానీకం

పొన్నూరు, ఆగస్టు 11,ప్రభాతవార్త: ప్రభుత్వాలు మారినా....పాలకులు మారినా...తమ బ్రతుకులు మాత్రం మారడం లేదని ప్రజానీకం ఆవేదన, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని





కసుకర్రు గ్రామం సమస్యల వలయంలో చిక్కుకుపోయింది. రోడ్లు గుంతలమయంగా మారి వాహనదారులను, పాదచారులను అనేక ఇబ్బందులకు గురిచేస్తుంది. ఇక గ్రామంలో ఏ వీధిలో కూడా మురుగుపారుదలకు సంబంధించి కాలువలు లేక ఎక్కడ మురుగు అక్కడే ఆగి దుర్గంధం వెదజల్లుతోంది. కాలువలను శుభ్రం చేసే నాధుడే కరువయ్యారు. పన్నులు కట్టించుకోవడంలో చూపించే చొరవ సమస్యలను పరిష్కరించడంలో చూపడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. మురుగునీరు కాలువల్లో ఆగిపోయి మురుగు తెట్టలు కట్టి దర్శనమిస్తున్నాయి. బ్లీచింగ్, సున్నం వేసిన దాఖలాలు కూడా లేవు. గత ప్రభుత్వ హయాంలో రోడ్లన్నీ గుంతల మయంగా మారినా పట్టించుకోలేదు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అయినా పట్టించుకొని సమస్యలను పరిష్కరిస్తుందని ఆశపడుతున్నామంటున్నారు. రోడ్లు గుంతల మయంగా మారడంతో చిన్నారులు, వృద్ధులు రోడ్లపై నడవాలన్నా కష్టంగా ఉందని పలువురు చెప్తున్నారు. రాత్రి వేళల్లో అయిన ఈ గతుకుల రోడ్లపై ఎంతో మంది పడి గాయాలు పాలైన సంఘటనలు కోకొల్లలని చెప్తున్నారు. అధికారులకు ఎన్నిమార్లు విన్నవించినా ఫలితం లేదని చెప్తున్నారు. ఇక ఎండిఓ కానీ, ఈఓపిఆర్డీ కానీ తమ గ్రామం వైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదంటున్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయానికే పరిమితమవడంతో కింది స్థాయి సిబ్బంది కూడా సక్రమంగా పనిచేయడంలేదనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తమ గ్రామంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రజానీకం కోరుతున్నారు.

## అధిక ధరలకు ఎరువులు అమ్మితే షాపు సీజ్..లైసెన్సురద్దు..



కొల్లిపర,అగష్టు 11 ప్రభాతవార్త: ఎరువులను ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మినట్లు తెలిస్తే ఆ షాపును సీజ్ చేయటంతో పాటు లైసెన్స్‌ను కూడా రద్దు చేయనున్నట్లు మండ వ్యవసాయాధికారి.ఎన్.శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. సోమవారం మండలంలో తూములూరు, కొల్లిపర,మున్నంగి,వల్లభాపురం గ్రామాల్లో ఎరువుల షాపులను ఆయన తనిఖీ చేసారు.గోడౌన్‌లో ఉన్న ఎరువులను ..రిజిష్ట్రర్లను పరిశీలించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని తెలియజేసారు.నానో యూరియాని..డిఎపిని రైతులు అన్ని పంటలకు ఉపయోగించుకోవచ్చని తెలిపారు.

## అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కొల్లిపర,అగష్టు 11 ప్రభాతవార్త: అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని..ఆరోగ్య సిబ్బంది కూడా సీజన్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కలిగించాలని మండల వైద్యాధికారి నేహ అన్నారు.సోమవారం మండల కేంద్రం కొల్లిపరలో ఆయుష్మాన్ భారత్ సెంటర్‌ను ఆమె తనిఖీ



చేసారు.రికార్డులను పరిశీలించి ఆరోగ్య సిబ్బందికి తగిన న సూచ నలు, న లహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా నేహ మాట్లాడుతూ గర్భిణీస్త్రీలు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలియజేసారు. అదేవిధంగా చిన్నారులకు తగిన సమయంలో టీకాలు వే యిం చా ల న్నా రు. వాతావరణంలో వస్తున్న మార్పుల వలన అంటు వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌పి నాగమణి,డీఈవో బొమ్ము కోటిరెడ్డి,ఏఎన్ఎంలు,ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దావులూరుపాలెం ఎల్లమ్మతల్లి ఆలయంలో చోరీ

కొల్లిపర,అగష్టు 11 ప్రభాతవార్త: మండల పరిధిలోని దావులూరుపాలెం గ్రామంలో రేణుక ఎల్లమ్మతల్లి ఆలయంలో ఆదివారం అర్ధరాత్రి రాత్రి దొంగలు పడి సుమారు.15 వేల నుండి రూ.20 వేల వరకు దొంగతనం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు.సోమవారం ఉదయం గుడి తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించిన గ్రామపెద్దలు..హుండీని పరిశీలించగా అందులోని నగదు కనిపించక పోవటంతో పోలీసులకు సమాచారం అందించారు.దీంతో వెంటనే ఎస్ఐ ఆలయం వద్దకు చేరుకుని విచారణ చేపట్టారు.

## ప్రజాసమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలి

బాపట్ల,ఆగస్టు11,ప్రభాతవార్త: ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఇన్చార్జ్ జిల్లా సంయుక్త కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్ అధికారులకు సూచించారు. సోమవారం, స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా సంయుక్త కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని తక్షణమే పరిష్కరించేలా పనిచేయాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. మొత్తం 160 వినతులు రాగా పలు సమస్యలకు తక్షణమే పరిష్కార మార్గం చేశారు.మిగిలిన వాటిని సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు తెలిపారు.పి జి ఆర్ ఎస్ లో వచ్చే సమస్యలను నాణ్యతతో పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత చూపని అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అధికారులను హెచ్చరించారు.

స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా




స్టాల్స్ ఏర్పాటు చేయాలని జిల్లా ప్రగతిని చాటి చెప్పేలా శకటాల ప్రదర్శన ఉండాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించే పోలీస్ కవాతు మైదానాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడానికి అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని పలు సూచనలు చేశారు. సాంస్క ృతిక కార్యక్రమాలు అతిధులను అలరించేలా ఉండాలన్నారు. అతిధులకు, అధికారులకు గ్యాలరీ ఏర్పాటు చేయాలన్నారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. కార్యాలయంలో విశిష్ట సేవలు అందిస్తున్న అధికారులు, ఉద్యోగులకు అవార్డుల ప్రదానం జరుగుతుందన్నారు. ఇందుకోసం అన్ని శాఖలలో ఉద్యోగులను గుర్తించి వారి పేర్లను వెంటనే కలెక్టరేట్ కు పంపాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించడానికి ఘనంగా ఆహ్వానించాలన్నారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ వారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకోవడానికి జిల్లాలో విశిష్ట సేవలు అందిస్తున్న వ్యక్తుల, సంస్థల వివరాలను తెలుపవలసిందిగా ఆయన అధికారులకు సూచించారు.

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల ద్వారా నిర్వహించే వినూత్న కార్యక్రమాలలో జాతీయ జెండా ప్రస్ఫుటంగా కనిపించే విధంగా ఫోటోలు తీయాలన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా గ్రామ, మండల స్థాయిలో పాఠశాల విద్యార్థులకు నా దేశం నా జెండా అనే అంశంపై వ్యాసరచన పోటీలు, పెయింటింగ్ పోటీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మండల స్థాయి విజేయతలకు జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహించి విజేయతలైన వారికి ఆగస్టు 15వ తేదీన బహుమతులు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మండల స్థాయిలో విజేయతలైన విద్యార్థులతో వారు వేసిన పెయింటింగ్ లతో, జాతీయ జెండాలతో స్థానిక కలెక్టరేట్లో ప్రదర్శన నిర్వహించారు. ఆర్ టి జి ఎస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారులందరూ వారి కార్యాలయంలోని డాక్యుమెంట్లు, ప్రభుత్వ ఉత్తర్వులు, సర్క్యులర్ మెమోలు, కార్యాలయ ఉత్తర ప్రత్యుత్తరముల నన్నింటిని ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. గత వారం రోజుల నుండి ఎవరూ డాక్యుమెంట్లను అప్లోడ్ చేయడం లేదని అన్నారు. రోజుకు సుమారు 100 డాక్యుమెంట్లను అప్లోడ్ చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, ఉప కలెక్టర్ లవన్న మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## టిడ్కో గృహాలకు మౌలిక వసతులు కల్పించండి: సీపిఎం


తెనాలి టౌన్ ఆగస్ట్11 (ప్రభాతవార్త): టిడ్కోకాలనీ వాసుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఆంధ్రప్రదేశ్ పట్టణ నివాస సముదాయం మరియు మోలికసదుపాయాల అభివృద్ధి సంస్థ ఏపీ టిడ్కో ద్వారా పురపాలక సంఘ పరిధిలో అర్బన్ పేదలకి ఇళ్ల పథకం ఏహెచ్పి క్రింద 2016వ సంవత్సరంలో జి +3,మూడు కేటగిరిల క్రింద 948ప్లాట్లను నిర్మాణం చేసి కొన్ని ఫ్లాట్ లు అసంపూర్తిగా వదిలేశారని,2022వ సంవత్సరంలో మరి కొంతమంది లబ్దిదారులకు ఫ్లాట్ లను



అందజేశారని అందులో ప్రస్తుతం మూడువందల కుటుంబాలు నివసిస్తున్నారని,వారంతా పట్టణానికి రెండుకిలోమీటర్ల దూరంలో పొలాల మధ్య కాలనీ నిర్మాణం జరిగింది.దానికి రహదారులు రవాణా ప్రయాణ సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,నివాసానికి అనుగుణంగా కాలనీ లో మోలిక వసతులు కల్పించు కుండా ప్రారంభించారని వారు తెలిపారు.ప్రభుత్వం వెంటనే ప్రజల సాధారణ జీవనానికి ప్రాథమిక మోలిక వసతులు సౌకర్యాలు కల్పించాలని అన్ని రకాల ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో తహసీల్దార్ కేవి.గోపాలకృష్ణ కి విజ్ఞప్తి చేశారు.అలాగే టిడ్కో కాలనీలో నివాసం ఉంటున్న వారికి ఇంటివద్ద ఫించనులు, ఇవ్వాలని రేషన్ ఇంటి వద్ద ఇవ్వాలని అర్బన్ హెల్త్ సెంటర్, యేర్పాటు చేయాలని,108 సేవలు అందించాలని, అంగన్వాడీ, ప్రాథమిక పాఠశాల యేర్పాటు చేయాలని, అందరి పేర్లు మ్యాపింగ్ చేయాలని, రికార్డు లలో నమోదు చేయాలని,అసంపూర్తిగా వదిలి వేసిన వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని,విద్యుత్ వాటర్ లైన్ లను మరమ్మతులు చేయాలని,అంతేకాకుండా పట్టణము నుండి రహదారి సౌకర్యం కల్పించాలని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద పడమర కాల్వ మీద వంతెన నిర్మాణం చేపట్టాలని కోరారు.ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు కేబీ.ప్రసాద్,షేక్ హుస్సేన్ వలి,టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ నాయకులు కే.శ్రీను బాబు,షేక్.నాగూరు, తదితరులు పాల్గొన్నారు.

## 'గ్రీవెన్స్'లో ఫిర్యాదులకు వెంటనే పరిష్కారం: మున్సిపల్ అధికారులు:

తెనాలి మున్సిపాలిటీ ఆగస్ట్11 (ప్రభాతవార్త): గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నట్టు మున్సిపల్ అధికారులు తెలిపారు. సోమవారం మునిసిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రస్సల్ సిస్టమ్ (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ప్రజలు వివిధ విభాగాలకు సంబంధించిన తమ అర్జీలు ఇంజనీరింగ్




విభాగానికి సంబంధించి మంచినీటి కొళాయి ఉన్నప్పటికీ సరఫరా లేకపోవడం,మంచినీరు అందని పరిస్థితిలో వాటర్ ట్యాక్స్ (మంచినీటి పన్ను)ను మాఫీ చేయాలని,టౌన్ ప్లానింగ్ విభాగం నుండి బహిరంగ ప్రదేశాల్లో ఉన్న అక్రమ ఆక్రమణలను తొ ల గిం చా ల ని, ఫి ర్యా దు లు వచ్చినవని,ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపించబడిందని,వాటిపై తగిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు తెలిపారు.

## లారీ ఢీకొని విరిగిన విద్యుత్ స్తంభం:

తెనాలి టౌన్ ఆగస్ట్ 11 (ప్రభాతవార్త): పట్టణంలోని ఐతానగర్ లింగారావు సెంటర్లో సోమవారం



భారీలారీ ఢీకొని విద్యుత్ స్తంభం పడిపోయి ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.ఐతానగర్ లోని లింగారావు సెంటర్ నుండి పేరెంటాలమ్మ గుడివరకు, విద్యుత్ నిలిపివేసి మారమ్మత్తులు చేపట్టారు. నూతన విద్యుత్ స్తంభం ఏర్పాటుచేసి,విద్యుత్ తీగలకు అడ్డువచ్చిన కొమ్మలను నరికి వేశారు.రోడ్డుపై వేసిన కొమ్మలతో పలువురు వాహనదారులు,పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# విజయవాడ వార్త



## గణపవరంలో పేపర్‌ప్లేట్స్ యూనిట్ ప్రారంభం



నాదెండ్ల,ఆగస్టు11,ప్రభాతవార్త: మండలంలోని గణపవరం గ్రామంలో సోమవారం జెఎస్ఆర్ పేపర్ ప్లేట్స్ యూనిట్‌ను జనసేన యువనాయకుడు మండలినేని చరణ్‌తేజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఇలాంటి స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఆర్థికంగా బలపడటంతో పాటు మరికొంతమందికి ఉపాధి అవకాశాలు కల్పించవచ్చునని తెలిపారు. జెఎస్ఆర్ పేపర్‌ప్లేట్స్ యూనిట్ యజమానులకు ఆయన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## సంకురాత్రిపాడు హైస్కూల్‌కు తోట శ్రీరాములు ఆటో బహూకరణ

నాదెండ్ల,ఆగస్టు11,ప్రబాతవార్త: మండలంలోని సంకురాత్రిపాడు గ్రామానికి చెందిన దివంగత విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు తోట వెంకటసుబ్బయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, మాజీ వైస్ యంపిపి తోట శ్రీరాములుగ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థుల ప్రయాణ అవసరాలకుగాను రూ లక్ష వ్యయంతో ఆటోను కొనుగోలు చేసి సోమవారం పాఠశాలకు బహుకరించారు. మండలంలోని పలు గ్రామాలనుంచి పాఠశాలకు అనేకమంది విద్యార్థులు నడిచివస్తూ



పడుతున్న ఇబ్బం దులను గమనించిన తోట శ్రీరాములు ఈ సౌకర్యం కల్పించారు. కాగా దాతను హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు జానకీధరరావు, గ్రామస్తులు అభినందించారు.

## అమీన్‌సాహెబ్‌పాలెంలో స్వచ్ఛ ఎపి కార్యక్రమం

నాదెండ్ల,ఆగస్టు11,ప్రభాతవార్త: స్వచ్ఛాంధ్రప్రదేశ్‌లో బాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపుమేరకు స్ధానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి ఆదేశాల మేరకు మండలంలోని అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామంలో అన్ని కాలువలలోని పూడికతీత కార్యక్రమాన్ని సోమవారం గ్రామ సర్పంచ్ కామినేని లలితా



నాగేశ్వరరావు కార్మికుల చేత తీసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలోని అన్ని మురుగుకాలువలలోని పూడికను తొలగించనున్నట్లు సర్పంచ్ లలిత ఈ సందర్భంగా వివరించారు. గామ పంచాయితీ కార్యదర్శి ఇంద్రాణీ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాలు మరువ లేనివి : రైతు సంఘం నాయకులు


యడ్లపాడు, అగస్టు 11, ప్రభాతవార్త : రైతాంగ అత్మహత్యలకు వ్యతిరేకంగా ప్రత్యేక వ్యవసాయ కమీషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరినా ప్రభుత్వం అంగీకరించకపోవడంతో నా రైతు సంఘమే ఏర్పాటుచేసి రైతుల సమస్యలను అధ్యయనం చేసిందని, దానిలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి పోపూరి రామారావు అని, అదేవిధంగా ఈ దేశంలో అకలిచావుల నుండి ప్రజలను రక్షించడంకోసం అహార రంగంలో స్వయం సంవృద్ధిని సాధించడంలో ప్రముఖ పాత్ర పోషించిన వ్యక్తి ఎంఎస్ స్వామీనాధన్ అని ఇటు వంటి మహనీయుల త్యాగాలను మరవ కూడదని రైతు సంఘం



రాష్ట్ర నాయకులు వై కేశవరావు, కౌలురైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకృష్ణ, ప్రొఫెసర్ వేణుగోపాలరావు, ఆలోకం పెద్దబ్బాయి తదితర నాయకులు పేర్కొన్నారు. యడ్లపాడు గ్రామంలోని పీఆర్ విజ్ఞాన కేంద్రంలో నూతలపాటి కాళిదాసు అధ్యక్షతన నిర్వహించిన పోపూరి రామారావు 6వ వర్ధంతి, ఎంఎస్ స్వామినాధన్ శత జయంతి కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. ఇరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో జరిగిన మిర్చి రైతుల పోరాటంలోను, ఒంగోలు లో జరిగిన పొగాకు రైతుల ఉద్యమంలోనూ రాష్ట్ర రైతాంగ సమస్యలపై జరిగే చర్చల్లో అన్ని రకాల పంటలపై అనాటి రైతాంగ సమస్యలపై సమగ్రంగా చర్చించేవారని, జిల్లా రైతు సంఘం అధ్యక్షులుగా అన్ని రైతాంగ ఉద్యమంలో ముందుండి నడిపించిన వ్యక్తి రామారావు అని కొనియాడారు. శాస్త్ర సాంకేతిక విజ్ఞానం ద్వారా దిగుబడులను పెంచడం ద్వారా ఆహార ధాన్యాలలో స్వయం సంవృద్ధిని సాధించారని, ప్రభుత్వం వ్యవసాయ కమీషన్ డాక్టర్ ఎంఎస్ స్వామినాధన్ అధ్యక్షతన ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. కమీషన్ రైతాంగ సమస్యలను, అత్మహత్యలను పరిశీలించి రైతుల అప్పుల కారణాలను గుర్తించి అద్భుతమైన ఫార్ములాను తయారు చేసి ప్రభుత్వం ముందు ఉంచిందన్నారు. కార్యక్రమంలో పోపూరి సుబ్బారావు, సిహెచ్ సృజన, గోగడ హరిబాబు, బి పీటర్, కె రోశయ్య, ఆలోకం సుబ్బారావు, కల్లూరి రామారావు, ముత్తవరపు రామారావు, పేరుబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యల సత్వర పరిష్కారానికి అధికారుల సమావేశం

యడ్లపాడు, ఆగస్టు 11, ప్రభాతవార్త : వివిధ గ్రామాల నుండి విచ్చేసే రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు సారంగా ప్రతి సోమవారం మండల, గ్రామ స్థాయి



అధికారులు అందరూ కార్యాలయంలోనే అందుబాటులో ఉంటారని, రైతులు అందించే సమస్యలను సత్వర పరిష్కారం చేసేవిధంగా చర్యలు చేపట్టటం జరుగుతుందని తహశీల్దార్ విజయశ్రీ తెలిపారు. ఇందులో భాగంగానే అధికారులు అందరూ హాజరు కావటం జరిగిందన్నారు. సర్వేకు సంబంధించి అర్జీ ఒకటి రావటం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అనూరాధ, ఆర్ఐ సుబ్బారావు, సర్వేయర్ సురేంద్రనాథ్, విఆర్వోలు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

## బీఎస్ఎన్ఎల్ మహిళా ఉద్యోగి బైఠాయింపు

తెనాలి టౌన్ ఆగస్ట్ 11 (ప్రభాతవార్త): పట్టణంలోని టెలిఫోన్ ఎక్స్చేంజ్ రోడ్డులోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద,తెలికాం రెవిన్యూ ఇన్స్పెక్టర్ వద్దాతి పద్మావతి సోమవారం నిరసనకు దిగారు. వివరాల్లోకి వెళితే బీఎస్ఎన్ఎల్ కస్టమర్ సర్వీస్ సెంటర్ ను టెండర్ ద్వారా ప్రైవేట్ సంస్థలకు కేటాయించటాన్ని వ్యతిరేకిస్తూ,నడిరోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.అనంతరం కార్యాలయం అధికారులు నచ్చచెప్పే ప్రయత్నం చేసినా,తనపట్టు విడవలేదు. ఖాతాదారులకు నష్టంకలిగే చర్యలు చేయవద్దని,ఆమె తన నిరసన కొనసాగించారు.వేసవికాల సిబ్బంది సమస్యను పైఅధికారుల దృష్టికి తీసుకువెళతామన్నారు.



## చెత్త బుట్టలో వ్యర్థాలను సక్రమంగా నిర్వహించాలి : కమీషనర్ ధ్యానచంద్ర

విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 11,ప్రభాతవార్త : ఏ వేడుకైనా సరే సంబంధిత ప్రాంతంలోని శానిటరీ ఇనస్పెక్టర్‌తో మాట్లాడి చెత్త బుట్టలో వ్యర్థాలను సక్రమంగా నిర్వహించాలని ప్రజారోగ్య శాఖాధిపతి డాక్టర్ కె.అర్జునరావును మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. సోమవారం



ఉదయం తన పర్యటనలో భాగంగా టిక్కిలి రోడ్డు,క్రీస్తురాజపురం,ఎన్టీఆర్ కాలని,కనకదుర్గ వారధి,కృష్ణలంక ప్రాంతాలలో ఉన్న పారిశుధ్య నిర్వహణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కూడ తమ ఇంట్లో లేదా కళ్యాణమండపంలో కాని వేడుకలు నిర్వహించుకున్నప్పుడు రోడ్డు మీద వ్యర్థాలను పారవేయకుండా,వ్యర్థాల సక్రమంగా నిర్వహించాలని,పాటించని పక్షంలో జరిమానాకు అర్హులన్నారు. అనంతరం కృష్ణలంక ఎపిఎస్ఆర్ఎం స్కూలులో ఉన్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. అన్న క్యాంటీన్‌లో ఎటువంటి మరమ్మత్తులు ఉన్నా వెంటనే పూర్తి చేయాలని, మరమ్మత్తుల విషయంలో నిర్లక్ష్యం వహించరాదని, అన్న క్యాంటీన్‌కు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూసుకునే భాధ్యత అధికారులదేనన్నారు.

## ఇళ్లల్లో హాఫ్ హెచ్‌పి అనధికార విద్యుత్ మోటార్లను తొలగించాలి..

### - పబ్లిక్ కుళాయిల వినియోగదారుల డిమాండ్

ఎ కొండూరు, ఆగష్టు 11, ప్రభాతవార్త : ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో అనేక ఆవాస ప్రాంతాల్లో పంచాయతీ పబ్లిక్ వాటర్ సరఫరా పైప్‌లైన్ ఇళ్లలోని కుళాయిలకు హాఫ్ హెచ్‌పి విద్యుత్ మోటార్లు అమర్చడంతో పబ్లిక్ కుళాయిలకు నీరు అందడం లేదని దీని వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పబ్లిక్ కుళాయిల వద్ద తాగునీరు వినియోగించుకునే ప్రజలు ఆరోపించారు. ఈ గ్రామంలో అన్ని ఆవాస ప్రాంతాల్లో ప్రతి ఇంట్లో హాఫ్ హెచ్‌పి మోటార్లు అనధికారికంగా అమర్చడం వల్ల ముఖ్యంగా ఎండాకాలంలో తీవ్ర తాగునీటి ఎద్దడి ఏర్పడుతుందని పబ్లిక్ కుళాయిలు వినియోగించే మహిళలు ఆందోళన చెందుతున్నారు. అలాగే గ్రామంలోని ముత్యాలమ్మ గుడి గ్రామ దేవత వద్ద డ్రైనేజి నీరు నిల్వ ఉండడంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నామని భక్తులు ఆరోపించారు. ఇకనైనా ఈ గ్రామ పంచాయతీ సర్పంచ్ సెక్రటరీ గ్రామంలోని అనధికారికంగా ఇళ్లల్లో ఉన్న విద్యుత్ మోటార్లను తొలగించాలని అలాగే ముత్యాలమ్మ దేవత గుడి వద్ద నిల్వ ఉన్న డ్రైన్ మురుగునీరు పారుదలకు చర్యలు తీసుకొని దోమల నివారణ సీజనల్ వ్యాధులు అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌కు డిపివో డిఎల్‌పివో విజయవాడ గొల్లపూడి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## క్వాంటంవ్యాలీతో ఎల్‌టిఐ మైండ్ ట్రీ భాగస్వామ్యం

విజయవాడ, ఆగష్టు 11, ప్రభాతవార్త : అమరావతిలో ఇటీవల నిర్వహించిన కార్యక్రమంలో తన మాతృసంస్థ అయిన భారతదేశపు ప్రముఖ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సంస్థ లార్సెన్ అండ్ టుబ్రోతో కలసి అమరావతిని భారతదేశంలోని ప్రప్రథమ క్వాంటం హబ్‌గా రూపొందించడానికి గ్లోబల్ కన్సల్టింగ్ మరియు డిజిటల్ సొల్యూషన్స్ కంపెనీ ఎల్‌టిఐ మైండ్ ట్రీ (ఎన్ఎస్ఇ, ఎల్‌టిఐఎమ్, బిఎస్ఇ, 540005) ఒప్పందం చేసుకున్నదని ఎల్‌టిఐ మైండ్ ట్రీ సిఈవో మరియు ఎండి వేణు లంబు పేర్కొన్నారు.

## ఢిల్లీలో అలుమెక్స్ ఇండియా 2025

విజయవాడ, ఆగష్టు 11, ప్రభాతవార్త : అల్యూమినియం వెలికితీత పరిశ్రమ వృద్ధిపరంగా దక్షిణ భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఈ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. దేశంలో మొట్టమొదటి ఏకైక ప్రత్యేక వేదిక అయిన అలుమెక్స్ ఇండియా 2025 ద్వారా సెప్టెంబరు 10 నుండి 13వరకు ప్రత్యక్షంగా ప్రదర్శించనున్నారు.

## జియోహాట్‌స్టార్ ఓటిటి ఎన్ఎక్స్‌టిల్లో పీరమల్ ఫైనాన్స్ సమీక్ష

విజయవాడ, ఆగష్టు 11, ప్రభాతవార్త : పీరమల్ ఫైనాన్స్ కంపెనీ ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్న వినియోగదారుల నిజ జీవిత కథలను సమర్పిస్తూ ఆర్థిక చేరికను ప్రోత్సహించడం మరియు దేశవ్యాప్తంగా వ్యక్తులు చిన్న వ్యాపారాలను శక్తివంతం చేయడంలో అచంచల నిబద్ధత లక్ష్యాన్ని బలోపేతం చేయడానికి ఓటిటి ప్లాట్‌ఫామ్‌ల్లో జియోహాట్‌స్టార్ ఓటిటి ఎన్ఎక్స్‌టిల్లో సమీక్ష ప్రారంభించి ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశవ్యాప్తంగా విస్తృత ప్రేక్షకులకు సౌలభ్యం సౌకర్యం అందించాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతుందని సంస్థ మార్కెటింగ్ హెడ్ అరవింద్ అయ్యర్, చీఫ్ బిజినెస్ ఆఫీసర్ జగదీప్ మల్లారెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు.

## పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక కోసం జగన్మోహన్ రెడ్డి, వైకాపా నాయకులు దాదాపు వంద కోట్లు ఖర్చు: : మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి

అమరావతి, ఆగస్టు 11, ప్రభాతవార్త: పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక కోసం వైసీపీ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, నాయకులు ఇప్పటివరకు దాదాపు వంద కోట్లు ఖర్చు చేశారు. ఇంకా డబ్బులు పంచుతూనే ఉన్నారు. ముక్కుపుడకలు, చీరలు పంపిణీ చేస్తున్నారు. అవినీతి సొమ్ము ను పులివెందుల జడ్పీటీసీ ఎన్నిక కోసం కుమ్మరిస్తున్నారు. జగన్ మేనమామ, కమలాపురం మాజీ ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షుడు రవీంద్రనాథరెడ్డి పోలింగ్ సిబ్బందిని బెదిరించారు. వైసీపీకి అనుకూలంగా చేయకపోతే వచ్చేది మా ప్రభుత్వమే మీ అంతు చూస్తానని పోలీసు అధికారులను బెదిరించారు. తొలుత ప్రలోభపెట్టారు. వినని పక్షాన బెదిరిస్తున్నారు. అనేక రకాలుగా దౌర్జన్యాలు చేశారు. ఈ 35 సంవత్సరాల్లో తొలిసారి స్వేచ్ఛాయుత వాతావరణంలో 11 నామినేషన్లు వేయించి నేడు ప్రజాస్వామ్యయుతంగా పోటీకి దిగుతుంటే.. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగితే వైసీపీకి ఓట్లు రావని టీడీపీ మీద ఇష్టమొచ్చినట్లు వారి సొంత మీడియా లో దుష్ప్రచారం చేశారు. పులివెందుల ప్రజలు అన్నీ గ్రహించారు. జరగబోయే పోలింగ్ లో ప్రజలు మావైపే ఉన్నారు.

## 23ఏళ్లుగా పనిచేస్తున్న తనను విధుల నుంచి తొలగించి.. వైసీపీ మద్దతుదారులను నియమించారని గ్రీవెన్స్ లో ఫిర్యాదు

### భూ సమస్యలు పరిష్కరించాలంటూ ఫిర్యాదులు ... .అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ అలడగారు స్వామి నాయుడు

అమరావతి, ఆగస్టు 11, ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా యాదమరి మండలం చిన్నిరెడ్డిపల్లె హరిజన వాడకు చెందిన కె. రజిని నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తన భర్త మృతి చెంది 13 సంవత్సరాలు అయింది. ముగ్గురు కుమార్తెలు, ఒక్క అబ్బాయితో కుటుంబ బారాన్ని నెట్టుకొస్తున్నాను. తమ గ్రామంలో 23 ఏండ్లుగా ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం కింద వంట మనిషిగా పనిచేస్తున్నాను. గత 10 రోజుల క్రితం వైసీపీ నాయకుడు కబీర్ బాయ్ చొరవతో హెడ్ మాస్టర్ భాస్కర్ రావు తనను తొలగించి వైసీపీకి చెందిన మాలినిబీని వంట మనిషిగా నియమించారు. ఈ విషయంపై విచారణ జరిపించి న్యాయం చేయాల్సిందిగా నేతలు బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ స్వామి నాయుడులకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.ప్రకాశం జిల్లా, కొమరోలు గ్రామస్తుడైనా మాలేపాటి వెంకటేశు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తనకు ఆర్మీ కోటా కింద కడప జిల్లా బద్వేల్ మండలం తిరువెంగళాపురం గ్రామ పొలం సర్వేనెంబర్ 695 నందు 5.00 ఎకరాల భూమిని గతంలో ఉన్నటువంటి కడప జిల్లా కలెక్టర్, బద్వేల్ మండల తహసీల్దార్ కేటాయించారు. కానీ అప్పట్లో పట్టా తన పేరున జారీ చేయమని అడగగా అప్పటి తహసీల్దారు నీవు భూమిని సాగు చేసుకుంటూ ఉండు కొద్ది రోజుల్లో మీ పేరుతో భూమికి పట్టా ఇస్తాను అని చెప్పారు. సదరు భూమిని రూ. 2 లక్షలు ఖర్చు పెట్టి వ్యవసాయ యోగ్యంగా మార్చుకొని వర్షాధార పంటలైన కంది, జొన్న పంటలను పండించుకుంటున్నాను. అయితే ప్రస్తుతం సదరు గ్రామానికి ఉన్నటువంటి గ్రామ రెవెన్యూ అధికారి, సర్వేయర్ సదరు భూమిని తనకు చెందకుండా అడ్డుకుంటున్నారు. దయచేసి వారిపై చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరాడు. కృష్ణా జిల్లా బాపులపాడు మండలం కొత్తమల్లవెల్లి గ్రామానికి చెందిన కాటూరి వెంకటేశ్వరరావు గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నం. 209. 1లో 0.70 సెంట్లు 209.3లో 1.87 సెంట్లు వ్యవసాయ భూమి కలదు. ఈ భూమి తమ తండ్రి పేరుమీద కలదు. ఆయన మరణించిన తర్వాత తమ భూమిని మేనమామ నీలాపు సాంబశివరావు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. తమ భూమి తమకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశాడు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 13 ఫిర్యాదులను అందుకున్న కమీషనర్ ధ్యానచంద్ర

విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 11,ప్రభాతవార్త: పతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో మున్సిల్ కార్పొరేషన్ కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ రూంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను కమీషనర్ ధ్యానచంద్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల





నుండి 13 ఫిర్యాదులను స్వీకరించారు. ఇందులో పట్టణ ప్రణాళికకు సంబంధించి 10,ఇంజనీరింగ్‌కు సంబంధించి-1,రెవిన్యూ-1,పబ్లిక్ హెల్త్-1,మొత్తం 12 ఫిర్యాదులను అందుకున్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్‌రత్నకుమార్,చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి,చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు,పర్యవేక్షణ ఇంజనీర్లు పి.సత్యకుమారి, పి.సత్యన్నారాయణ,డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్) చంద్రశేఖర్,ఎస్టేట్ ఆఫీసర్ ఎ.శ్రీధర్,బయోలజిస్ట్ కామేశ్వరరావు,వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బిఎస్ఎస్ సోమశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 73 ఫిర్యాదులు

విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 11,ప్రభాతవార్త: ప్రతి సోమవారం లాగే సత్వరంగా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలను సిపి కార్యాలయంలో సిపి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు డిసిపి ఏబిటిఎస్ ఉదయరాణి నిర్వహించారు. ఈ సందర్భంగా భాధితుల నుండి ఆమె 73 ఫిర్యాదులను అందుకున్నారు. ఫిర్యాదుల గురించి ఆమే స్వయంగా భాధితులతో మాట్లాడారు. దివ్యాంగులు,వృద్ధుల వద్దకు నేరుగా వెళ్ళి వారి సమస్యల గురించి అడిగి



తెలుసుకొని వాటిని త్వరగా పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. సోమవారం అందిన ఫిర్యాదుల్లో భూవివాదాలు,ఆస్థి వివాదాలు,నగదు లావాదేవీలకు సంబంధించి 36,భార్యాభర్తలు,కుటుంబ కలహాలకు సంబంధించి-07,కొట్లాటలకు సంబంధించి-3,వివిధ మోసాలకు సంబంధించి-5,చోరీలకు సంబంధించి-3,మహిళా సంబంధిత నేరాలకు సంబంధించి-05,ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు సంఘటనలకు సంబంధించి-16,మొత్తం 73 ఫిరాదులను స్వీకరించారు. కార్యక్రమంలో డిసిపి ఏబిటిఎస్ ఉదయరాణితో ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొని,ఫిర్యాదులను పరిష్కరించడంలో సహకారాన్ని అందించారు.

## అంబరాన్నంటిన కూరగాయలు, నిత్యావసరాల ధరలు

ఎ కొండూరు, ఆగష్టు 11, ప్రభాతవార్త :
కేంద్రంలో రాష్ట్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వాలు పారిశ్రామిక వేత్తల ఊడిగం వల్ల నిత్యవసర ధరలు కూరగాయల ధరలు చుక్కలనంటుతుండటంతో సామాన్య పేద మధ్యతరగతి ప్రజల జీవితాలు పాతాళంలోకి దిగజారుతున్నాయి. వ్యాపార వాణిజ్య సంస్థల్లో వారి ఇష్టానుసారంగా సరుకులు మరియు కూరగాయలు ధరలు పెంచడంతో పేద మధ్య తరగతి ప్రజలకు అంబరంలో చుక్కలు కనబడుతున్నాయి. టమాటా ధరకూడా విపరీతంగా ఉండటంతో పచ్చడి మెతుకులకు కూడా



నోచుకోలేని దౌర్భాగ్యం అనుభవిస్తున్నారు. కేంద్రం రాష్ట్రం ఈ వ్యాపారులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో వ్యాపారులు ఆడిందే ఆట పాడిందే పాటగా ఉంది. ప్రజా పాలకులు పారిశ్రామిక ఊడిగాన్ని విస్మరించి, ధరల భారంతో జీవన మనుగడ కష్టమై ఆందోళన చెందుతున్న ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోయలేని ధరల భారాల నుండి ఊరట కలిగిస్తారని ఎదురుచూస్తూ పాలకుల అధికారుల వైఖరిని తీవ్రంగా విమర్శిస్తున్నారు.

## మున్సిపల్ కౌన్సిలర్ పదవికి రాజీనామా లేఖ సమర్పించిన కంచేటి గీతారాణి


### -అధికారపార్టీకి గన్‌షాట్ !



జగ్గయ్యపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త : అభివృద్ధి, గౌరవ మర్యాదల పట్ల అసంతృప్తితో రగులుతున్న మున్సిపల్ కౌన్సిలర్ కంచేటి గీతారాణి తన పదవికి రాజీనామచేస్తూ కమిషనర్‌కు సోమవారం లేఖ సమర్పించారు. అధికార తెలుగుదేశం పార్టీ నుండి 29వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన గీతారాణి తన వార్డును అభివృద్ధిపథంలో నడిపించాలని కలలు కన్నారు. అయితే అభివృద్ధి పనుల విషయంలో పాలకులు, అధికారులకు సహకరించటం లేదంటూ ఇంతకు ముందే ఆమె హెచ్చరికచేశారు. ఇదే ధోరణి కొనసాగితే తాను కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తానంటూ గత జూలై నెలలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆమె ప్రకటించారు. అయినప్పటికీ చైర్మన్‌కు తమ వార్డు సమస్యలపై ఎన్నోసార్లు చెప్పినా, అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా నిర్లక్ష్యం చేశారని, వార్డు ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని పరిస్థితుల్లో తాను కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తున్నానంటూ మున్సిపల్ కమిషనర్‌కు లేఖ అందజేవారు. అధికార తెలుగుదేశం పార్టీలో ఈసంఘటన జరుగటం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. పట్టణాభివృద్ధికి, వార్డు అభివృద్ధికి నిధులు వరదలా వస్తున్నాయంటూ ప్రతినిత్యం ఎమ్మెల్యే, చైర్మన్ వార్డు పర్యటనల్లో పేర్కొంటూ మీడియాకు సమాచారాలను చేరవేస్తున్న నేపథ్యంలో తమ పార్టీ మహిళా కౌన్సిలర్ అత్మాభిమానంతో అభివృద్ధి లేదంటూ పదవికి రాజీనామా చేయటం గమనార్హం.

# కొత్త ఐటి బిల్లుకు లోక్‌సభ ఆమోదం

## మూజువాణి ఓటుతో చర్చలేకుండానే బిల్లు ఓకే..



**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** కొత్త ఆదాయపు పన్ను బిల్లుకు లోక్‌సభ ఆమోదంతెలిపింది. బైజయంత్ పాండా నేతృత్వంలోని 31 మంది సభ్యులతో కూడిన సెలక్షన్‌కమిటీచేసిన సిఫారసులమేరకు నవీకరించిన బిల్లును ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బిల్లుప్రవేశపెట్టిన కొన్ని గంటల్లోనే ఎలాంటిచర్చ జరగకుండానే మూజువాణి ఓటుతో సభ ఆమోదం పొందింది. బీహార్ ఓటర్ల సమగ్ర సవరణపై విపక్షాలు ఆందోళన నిర్వహిస్తుండటంతో దీనిపై చర్చకు తావులేకుండా పోయింది. బిల్లు పాస్ అయిన తర్వాత సభ మంగళ వారానికి వాయిదావేసారు. ఆరుదశాబ్దాలుగా అమలులో ఉన్న ఆదాయపు పన్ను చట్టం 1961 స్థానంలో ఈఏడాది ఫిబ్రవరిలోనే కేంద్రం లోక్‌సభలో ఆదాయపుపన్ను బిల్లు 2025ను ప్రవేశపెట్టింది. విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో దాన్ని సెలక్ట్‌కమిటీకి పంపించింది. కమిటీ ప్రతిపాదనలు పరిగణనలోనికి తీసుకున్న అనంతరం ఆదాయపు పన్ను (నం.2) బిల్లు 2025ను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. గత శుక్రవారమే పాతబిల్లును ఉపసంహరించారు. సెలక్ట్ కమిటీ సిఫారసులన్నింటినీసుమారుగా ఆమోదించినట్లు మంత్రి తెలిపారు. 1961లో రూపొందించిన ఐటిచట్టానికి 66 బడ్జెట్‌లలో ఎన్నో సవరణలుజరిగాయి. దీనితో సంక్లిష్టంగా తయారయింది. ఈచట్టాన్ని సమీక్షించి సరళీకృతం చేస్తామని 2024 జులై బడ్జెట్‌లోప్రభుత్వం తెలిపింది. ఆమేరకు కొత్త బిల్లును రూపొందించారు. లోక్‌సభ ఆమోదం తర్వాత ఆబిల్లు రాజ్యసభకు వెళుతుంది. రాష్ట్రపతి ఆమోదంతో కొత్తచట్టంగా మారుతుంది. 2026 ఏప్రిల్ ఒకటినుంచి అమలులోకి వస్తుంది. పాత ఆదాయపు పన్ను చట్టంలో గత ఏడాది అసెస్‌మెంట్ ఇయర్ అనేపదాలు వాడుకలో ఉన్నాయి. కొత్తబిల్లులో వీటిస్థానంలోపన్ను సంవత్సరం అనేపదంవినియోగంలోకి వస్తుంది. 2025 ఆదాయపు పన్ను బిల్లు కొత్తపన్నులేమీ విధించదు. ప్రస్తుతంఉన్న పన్నుశ్లాబులు రేట్లను మార్చదు. అలాగే ఐటిఆర్ ఫైలింగ్ గడువు తేదీలు ఆదాయపు పన్ను శ్లాబులు మూలధన లాభాల్లో ఎటువంటి మార్పులు ఉండవు. వేతనాలనుంచి డిడక్షన్ల పరంగాచూస్తే ప్రామాణిక తగ్గింపు, గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ తదితరాలు వేరువేరుసెక్షన్లు నిబంధనలకింద ఉన్నాయి. వీటిని ఒకేదగ్గరకు తీసుకొచ్చి పట్టిక రూపంలో కనిపించేటట్లుచేసారు.



## కర్ణాటకలో లక్ష నకిలీ ఓట్లున్నా ఇసి మౌనమేనా?

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ తీవ్ర నిరసన

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** ప్రతి భారతీయుడికి ఓటు హక్కు కోసం ప్రతిపక్షాలు నిరసన తెలుపుతున్నాయని, స్పష్టమైన ఓటర్ల జాబితాను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నానని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. కర్ణాటకలో తమ పార్టీ అధికారంలోకి వచ్చాక ఓ నియోజకవర్గంలో సర్వే నిర్వహించగా దాదాపు లక్ష నకిలీ ఓట్లు తేలాయన్నారు. ఈనిజం దేశంముందున్నా ఎన్నికల సంఘంమాత్రం దీనిపై మౌనం వహించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. బీహార్‌లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని ఢిల్లీలో విపక్ష ఎంపిలు 'పార్లమెంట్ టు ఇసి' ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ప్రతిపక్ష ఎంపిలు బారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తంచేశారు. దీంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపిలను అదుపులోకి అక్కడి నుంచిబస్సులో తరలించారు. ఇది రాజకీయ పోరాటం కాదు, రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడుతున్నామని ఆయన తెలిపారు. 'ఒక మనిషి, ఒక ఓటు' కోసం ఈ పోరాటం చేస్తున్నామన్నారు. స్పష్టమైన ఓటర్ల జాబితాను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు.



## తుర్కియేలో భూకంపం: రిక్టర్ స్కేలుపై 6.1 తీవ్రత

### యువతి మృతి, 29 మందికి గాయాలు

**అంకారా, ఆగస్టు 11:** తుర్కియేలోని బలికెసిర్ ప్రావిన్సులో 6.1 తీవ్రతతో భూకంపం సంభవించింది. భూకంపం ధాటికి 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇస్తాంబుల్‌లోనూ భూమి కంపించిందని అధికారులు వెల్లడించారు. సిందిర్గి పట్టణంలో భూకంప కేంద్రం ఉందని, ఆ పట్టణంలో 16 భవనాలు నేలమట్టమయ్యానని పేర్కొన్నారు. భవన శిథిలాల కింద చిక్కుకొని ఓ యువతి మృతిచెందిందగా, మరో 29 మందికి గాయాలయ్యాయని అధికారులు వెల్లడించారు. భవన శిథిలాలను తొలగించేందుకు రెస్క్యూ బృందాలు కృషి చేస్తున్నాయి. మరోవైపు, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్ ఆకాంక్షించారు. భూకంప ప్రభావిత ప్రాంతాలలో జరుగుతున్న సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్నానని ఎక్స్‌లో పోస్టు చేశారు. 2023లో 7.8 తీవ్రతతో సంభవించిన భూకంపం తుర్కియోలో మారణహోమాన్ని సృష్టించింది. భూకంప ధాటికి 53వేలకుపైగా ప్రజలు మృతిచెందగా, వందల్లో భవనాలు నేలమట్టమయ్యాయి. ప్రమాద తీవ్రత గురించి టర్కిష్ మంత్రి అలీ యెర్లికాయ విలేకర్లతో మాట్లాడారు. ఇస్తాంబుల్, పర్యటక కేంద్రమైన ఇజ్మీర్‌తో సహా దేశంలో పశ్చిమాన ఉన్న అనేక నగరాల్లో భూకంపం సంభవించిదని పేర్కొన్నారు. ప్రమాద స్థలానికి వెంటనే విపత్తు దళాలు చేరుకొని సహాయ చర్యలు ప్రారంభించాయని చెప్పారు. భూకంప ధాటికి 16 భవనాలు కూలిపోయాయన్నారు. మూడు అంతస్తుల భవనం కూలిన ఘటనలో అందులో ఉన్న ఆరుగురు నివాసితులు ఉన్నారని, వారిని రెస్క్యూటీం క్షేమంగా బయటకు తీశారని ఆయన తెలిపారు. అయితే ఓ 80 యేళ్ల వృద్ధుడు శిథిలాల నుంచి వెలికి తీసిన కొద్ది సేపటికే మరణించారని చెప్పారు.

## రాహుల్‌కు నోటీసులివ్వడానికి వాళ్లెవరు?

### ఇసిపై కర్ణాటక డిప్యూటి సిఎం ఫైర్



**బెంగళూరు, ఆగస్టు 11:** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి కర్ణాటక రాష్ట్ర ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేయడంపై ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీకి నోటీసులు ఇచ్చే అధికారం ఎన్నికల సంఘానికి లేదని ఆయన సోమవారం స్పష్టం చేశారు. అవసరమైతే తామే ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ, "రాహుల్ గాంధీకి నోటీసులు ఇవ్వడానికి వాళ్లెవరు? వాళ్లను నోటీసులు ఇవ్వమనండి. నోటీసులు ఇచ్చే అధికారం మాకుంది, మేమే వాళ్లకు నోటీసులు పంపిస్తామని డికె శివకుమార్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య బద్ధంగా తాము ఎన్నికల్లో గెలిచామని, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించే హక్కు మాత్రమే ఇసికి ఉందని, తమకు నోటీసులు జారీ చేసే హక్కు లేదని ఆయన అన్నారు. ఇసి నోటీసులపై చట్టపరంగా స్పందిస్తామని తెలిపారు. ఎన్నికల్లో మోసం జరిగిందంటూ రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలకు సంబంధించి ఆధారాలు సమర్పించాలని కోరుతూ కర్ణాటక రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సిఇఒ) వి. అన్బుకుమార్ రాహుల్‌కు నోటీసులు జారీ చేశారు. ఈనెల7న ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో షకున్ రాణి అనే మహిళ రెండుసార్లు ఓటు వేశారని రాహుల్ ఆరోపించారు. పోలింగ్ అధికారి రికార్డుల ప్రకారమే తాను ఈ విషయం చెబుతున్నానని, అందుకు సంబంధించిన పత్రాన్ని కూడా ప్రదర్శించారు. అయితే, రాహుల్ చూపించిన పత్రం అధికారికమైనది కాదని సిఇఒ తన నోటీసులో పేర్కొన్నారు. తాము జరిపిన ప్రాథమిక విచారణలో షకున్ రాణి ఒక్కసారే ఓటు వేసినట్లు తేలిందని వివరించారు. ఈ నేపథ్యంలో, షకున్ రాణి గానీ, మరెవరైనా గానీ రెండుసార్లు ఓటు వేశారని నిర్ధారణకు రావడానికి మీ వద్ద ఉన్న ఆధారాలను, సంబంధిత పత్రాలను సమర్పించాలని రాహుల్ గాంధీని ఆ నోటీసులో కోరారు. దీని ఆధారంగా తాము పూర్తిస్థాయి విచారణ చేపడతామని తెలిపారు. ఈ నెల 8న జరిగిన ఓ ర్యాలీలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, గత 10 ఏళ్ల ఎలక్ట్రానిక్ ఓటర్ల జాబితాను, వీడియో రికార్డింగ్‌లను భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అలా చేయకపోతే, ఇసిఐ నేరాన్ని దాచిపెడుతున్నట్లేనని ఆయన ఆరోపించారు.



## ప్రధాని ఎస్పీజీలో మహిళా అధికారి

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** దేశంలో అత్యంత కట్టుదిట్టమైన భద్రత పొందే ఏకైక వ్యక్తి ప్రధాని మోడీ. స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ ఆయన్ను అనుక్షణం కంటికిరెప్పలా కాపాడుతుంది. ఇటీవల మోడీ బ్రిటన్ పర్యటనలో భాగంగా ఓ ఫొటో వైరలైంది. ప్రధాని వెనుకాల ఉన్న మహిళా ఎవరనే విషయం ఆసక్తిగా మారింది. ఆమె పేరు అదాసో కపేసా. ఎస్‌పిజిలో తొలి మహిళా ఆఫీసర్‌గా ఘనత సాధించారు. మణిపుర్ సేనాపతి జిల్లాలోని కైబీగ్రామం అదాసో కపేసా స్వస్థలం. సశస్త్ర సీమా బల్‌లక్ష చేరిన ఆమె ఉత్తరాఖండ్ పిథోడ్‌గఢ్‌లోని 55వ బెటాలియన్‌లో సేవలందించేవారు. ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారిణి అయిన ఆమె ఎస్‌పిజిలో డిప్యుటేషన్‌పై విధులు నిర్వర్తిస్తున్నారు. ఇందులోకి ప్రవేశించడం ఆషామాషీ వ్యవహారం కాదు. యుద్ధ మెలకువలు, వ్యూహాత్మక నిఘా, హైసెక్యూరిటీ ప్రొటోకాల్ నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే తీరు అంశాల్లో కచ్చితత్వం కనబర్చిన కపేసా ఇందులో అడుగుపెట్టారు. కఠినమైన ప్రమాణాలతో ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన భద్రతా దళాల్లో ఒకటిగా పేరుపొందిన ఎస్‌పిజి బృందంలో కపేసా ప్రవేశించడం వ్యూహాత్మకం, చరిత్రాత్మకంగాను భావిస్తున్నారు. ముఖ్యంగా భద్రతా బలగాల్లో స్త్రీ, పురుష భేదం లేదని నిరూపించే ప్రయత్నంచేశారు. 1985లో ఎస్‌పిజి ఏర్పాటైనప్పటి నుంచి ఓ మహిళా అధికారిణి ఇందులో విధులు నిర్వర్తించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ప్రధాని బ్రిటన్ పర్యటనలో కపేసా విధుల్లో ఉండటంతో ఆమెపై సోషల్ మీడియాలో ప్రశంసలుకురిశాయి. ఆమె సరికొత్త ఘనత సాధించారని, శక్తిక ప్రతిరూపంగా, ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారంటూ నెటిజన్లు స్పందించారు.

## డాలరుతో బలపడిన రూపాయి

### 87.53వద్ద కరెన్సీ ట్రేడింగ్ ముగింపు



**ముంబయి, ఆగస్టు 11:** అంతర్జాతీయంగా నెలకొన్న సానుకూల పరిణామాల నేపథ్యంలో, అమెరికా సుంకాల విధింపుపై ఆందోళనలు కొనసాగుతున్న ప్పటికీ సోమవారం డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ బలపడింది. ఉదయం మార్కెట్ ప్రారంభమైనప్పుడు, రూపాయి 13 పైసలు లాభపడి 87.53వద్ద ట్రేడ్ అయింది. శుక్రవారం ముగింపు ధర 87.66గా ఉన్న సంగతి తెలిసిందే. ఈ వారం జరగనున్న అమెరికారష్యా చర్చల పట్ల మార్కెట్లో ఆశావాహ దృక్పథం నెలకొంది. ఈనెల 15న జరగనున్న ఈ చర్చల ఫలితంగా రష్యాఉక్రెయిన్ యుద్ధం ముగింపుదశకు చేరుకుంటుందన్న అంచనాలు బలపడ్డాయి. ఈ ఆశావాదమే రూపాయి బలపడటానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. దీనికి తోడు, అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ ముడి చమురు ధరలు తగ్గడం కూడా రూపాయికి కలిసొచ్చింది. సోమవారం ఉదయం బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 66.25 డాలర్లకు పడిపో యింది. మరోవైపు అమెరికా నుంచి సుంకాల ముప్పు పొంచి ఉంది.

భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 25 శాతం అదనపు సుంకాలను విధించాలని అమెరికా ప్రతిపాదించింది. ఈ కొత్త సుంకాలు ఈనెల 27 నుంచి అమల్లోకి రానున్నాయి. ఒకవేళ ఈ సుంకాలు అమలైతే, దేశీయంగా టెక్స్‌టైల్స్, లెదర్, సీఫుడ్ వంటి రంగా లపై తీవ్ర ప్రభావం పడుతుందని, ఇది ఎగుమతి రాబడులను తగ్గించి రూపాయిపై ఒత్తిడి పెంచుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటు న్నందుకు గాను చైనా, టర్కీ వంటి దేశాలతో పోలిస్తే భారత్‌పైనే కఠినమైన సుంకాలను ప్రతిపాదించడాన్ని భారత ప్రభుత్వం అన్యాయం, నిర్హేతుకం" అని విమర్శించింది. ఈ వారంలో దేశీయ, అంతర్జాతీయ ద్రవ్యోల్బణ గణాంకాలు వెలువడను న్నాయి. ఈ నెల 12న దేశీయ సిపిఐ, 14న డబ్ల్యూపిఐ గణాంకాలు విడుదల కాను న్నాయి. దీంతో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) అమ్మకాలు కొనసాగిస్తుండగా, దేశీయ సంస్థాగత మదుపరులు (డిఐఐ) కొనుగోళ్లతో మార్కెట్‌కు మద్దతు నిస్తున్నారు.

## ఢిల్లీ వాషింగ్టన్ విమాన సర్వీసులు నిలిపివేత

### ఎయిరిండియా తాజా నిర్ణయం

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** టాటా గ్రూప్ యాజమాన్యం లోని ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ నుంచి అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీకి నేరుగా నడిచే విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. ఈ నిర్ణయం 2025 సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. నిర్వహణా పరమైన కారణాలతోనే ఈ చర్యలు చేపడుతున్నట్లు సంస్థ ఒకప్రకటనలో పేర్కొంది. ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో ఎయిర్ ఇండియా తన ఫ్లీట్‌లోని 26 బోయింగ్ 7878 విమానాలకు రెట్రోఫిటింగ్ పనులను గతనెలలో ప్రారంభించింది. ఈ ఆధునికీకరణ ప్రక్రియ 2026 చివరి వరకు కొనసాగనుంది. ఈ సమయంలో పలు విమానాలు సేవలకు అందుబాటులో ఉండవు. దీనివల్ల ఏర్పడే విమానాల కొరత, అలాగే పాకిస్థాన్ గగనతలం ఇంకా మూసివేసి ఉండటంతోసుదూర ప్రయాణాలకు ఎక్కువ సమయం పట్టడం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈనిర్ణయం తీసుకున్నట్లు ఎయిర్ ఇండియా వివరించింది. ఇప్పటికే సెప్టెంబర్ 1 తర్వాత వాషింగ్టన్ డీసీకి టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులను సంప్రదించి, వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేస్తామని ఎయిర్ ఇండియా హామీఇచ్చింది. ప్రయాణికుల ఇష్టప్రకారం ఇతర విమానాల్లో సీట్లు కేటాయించడం లేదా టికెట్ డబ్బును పూర్తిగా వాపసు చేయడం వంటి ఆప్షన్లు అందిస్తామని పేర్కొంది. అయితే, ఈ డైరెక్ట్ ఫ్లైట్ రద్దయినా ప్రయాణికులు తమ భాగస్వామ్య విమానయాన సంస్థలైన అలస్కా ఎయిర్‌లైన్స్, యునైటెడ్ ఎయిర్‌లైన్స్, డెల్టా ఎయిర్‌లైన్స్ ద్వారా న్యూయార్క్ (జేఎఫ్‌కే), నెవార్క్ (ఈడబ్ల్యూఆర్), చికాగో, శాన్ ఫ్రాన్సిస్కోల మీదుగా వాషింగ్టన్ డీసీకి వన్‌స్టాప్ విమాన సేవలు యథావిధిగా అందుబాటులో ఉంటాయని స్పష్టం చేసింది.

## భార్య మృతదేహం బైక్‌కు కట్టి తీసుకు వెళ్లిన భర్త

### సాయం కోసం ఆర్తనాదాలు..

**నాగ్‌పూర్, ఆగస్టు 11:** నాగ్‌పూర్‌లో మానవత్వాన్ని ప్రశ్నించే అత్యంత విషాదకరమైన సంఘటన చోటుచేసుకుంది. రోడ్డు ప్రమాదంలో కళ్లెదుటే భార్య ప్రాణాలు కోల్పోగా, సహాయం కోసం భర్త చేసిన ఆర్తనాదాలు అరణ్యరోదనలయ్యాయి. గంటల తరబడి వేచి చూసినా ఎవరూ కనీసం స్పందించకపోవడంతో, చివరకు భార్య మృతదేహాన్ని తన బైక్‌కు కట్టుకుని సొంతూరుకు బయలుదేరాడు. ఈ హృదయ విదారక దృశ్యం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అందరినీ కంటతడి పెట్టిస్తోంది. మధ్యప్రదేశ్‌లోని సియోని జిల్లాకు చెందిన అమిత్ యాదవ్ (35), గ్యార్సి దంపతులు ఉపాధి కోసం నాగ్‌పూర్‌లోని లోనారా ప్రాంతంలో నివసిస్తున్నారు. ఈనెల 9న రాఖీ పండుగ సందర్భంగా వీరు బైక్‌పై నాగ్‌పూర్ నుంచి మధ్యప్రదేశ్‌లోని తమ స్వగ్రామం కరన్‌పూర్‌కు బయలుదేరారు. నాగ్‌పూర్ జబల్‌పూర్ జాతీయ రహదారిపై మోర్ఫాటా సమీపంలోకి రాగానే, వెనుక నుంచి వేగంగా వచ్చిన ఓ ట్రక్కు వీరి బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గ్యార్సి కిందపడిపోగా, ట్రక్కు ఆమెపై నుంచి దూసుకెళ్లింది. డ్రైవర్ ట్రక్కును ఆపకుండా అక్కడి నుంచి పరారయ్యాడు. తీవ్ర గాయాలతో గ్యార్సి అక్కడికక్కడే మృతి చెందింది. భార్య మరణంతో కుప్పకూలిపోయిన అమిత్ యాదవ్, సహాయం కోసం అటుగా వెళ్తున్న వాహనదారులను వేడుకున్నాడు. కానీ, ఎవరూ ఆగలేదు. ఏం చేయాలో పాలుపోని నిస్సహాయ స్థితిలో, భార్య మృతదేహాన్ని తన బైక్‌కు కట్టుకుని సొంతూరుకు తీసుకెళ్లేందుకు సిద్ధపడ్డాడు. కొంత దూరం ప్రయాణించిన తర్వాత, పోలీసులకు ఈ విషయం తెలిసింది. వెంటనే వారు వెళ్లి అమిత్ యాదవ్‌ను ఆపారు. అనంతరం మృతదేహాన్ని నాగ్‌పూర్‌లోని ఇందిరా గాంధీ మెడికల్ కాలేజీకి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ ఘటన మానవ సంబంధాలు, సామాజిక బాధ్యతపై తీవ్ర చర్చకు దారితీసింది.

## లోయలో పడిపోయిన పికప్ ట్రక్

### ఏడుగురు మహిళలు దుర్మరణం, పలువురికి గాయాలు

**పుణె,ఆగస్టు 11:** మహారాష్ట్రలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భక్తులతో వెళ్తున్న ఒక పికప్ ట్రక్కు అదుపుతప్పి లోయలో పడటంతో ఏడుగురు మహిళలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో చిన్నారులతో సహా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. పుణె జిల్లాలోని ఖేడ్ తాలూకా పరిధిలో ఉన్న పాపల్‌వాడి గ్రామానికి చెందిన పలువురు భక్తులు కుందేశ్వర్ శివాలయంలో దర్శనం కోసం పికప్ ట్రక్కులో బయలుదేరారు. ఘాట్ రోడ్డులో ప్రయాణిస్తుండగా వాహనం అకస్మాత్తుగా అదుపుతప్పి బోల్తా పడింది. అనంతరం దాదాపు 25 నుంచి 30 అడుగుల లోతైన లోయలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఏడుగురు మహిళా భక్తులు దుర్మరణం పాలయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు, అత్యవసర సేవల బృందాలు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను పైత్‌లోని గ్రామీణ ఆసుపత్రితో పాటు సమీపంలోని ఇతర వైద్యశాలలకు తరలించాయి.

ఈ ప్రమాదంలో సుమారు 25 నుంచి 35 మంది వరకు గాయపడినట్లు పింప్రిచించ్‌వాడ్ డిసిపి శివాజీ పవార్ తెలిపారు. గాయపడిన వారిలో మహిళలు, చిన్నారులు ఉన్నారని, కొందరి పరిస్థితి విషమంగా ఉందని ఆయన వివరించారు. పుణె ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ప్రధాని కార్యాలయం (పీఎంఓ) ఒక ప్రకటన విడుదల చేసింది.

ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పీఎంఎన్ ఆర్ఎఫ్) నుంచి మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ. 50 వేల చొప్పున ఎక్స్ గ్రేషియా అందిస్తామని ప్రకటించారు. ఈ ఘటనపై ఖేడ్ పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

## సంక్షిప్తంగా..

### 1971 యుద్ధ వీరుడు పారుల్కర్ కన్నుమూత



**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** భారత్, పాకిస్తాన్‌ల మధ్య 1971లో జరిగిన యుద్ధంలో పాక్‌కు బందీగా చిక్కి ఆ దేశంలో చాలాకాలం పాటు కారాగారవాసంలో వుండి తప్పించుకుని ఇండియాకు వచ్చిన యుద్ధ వీరుడు డికె ఫారుల్కర్ (82) ఆదివారంనాడు పూణేలో గుండె పోటుతో కన్ను మూశారు. డికె పారుల్కర్ పూర్తి పేరు దిలీప్ కమలాకర్ పారుల్కర్. అప్పట్లో భారత వాయుసేనలో గ్రూప్ కెప్టెన్‌గా పనిచేసిన పారుల్కర్ వింగ్ కమాండర్‌గా వున్న సమయంలో 1971లో పాకిస్తాన్‌తో యుద్ధం సంభవించింది. ఈ సందర్భంగా పాక్ భూభాగంలో ఫైటర్ జెట్ విమానంతో బాంబులు వేసిన ఆయన విమానం కూలిపోగా పాక్ సైనికులకు బందీగా చిక్కారు. ఆ తరువాత ఆయన చాలా కాలం పాటు పాక్ జైల్లో వున్నారు. అయితే తనతో పాటు పాక్ చెరలో వున్న ఇద్దరు భారత సైనికులతో కలిసి జైలు నుంచి పారుల్కర్ సాహోసపేతంగా తప్పించుకున్నారు. పారుల్కర్‌తో పాటు మరో ఇద్దరు ఖైదీలు తప్పించుకున్న విషయం రెండు రోజుల తరువాత కానీ పాక్‌కు తెలియలేదంటే ఆయన ఎంత పక్కాగా పథకం రచించారో ఊహించుకోవచ్చు.

### భారత్‌కు పాక్ సైన్యాధిపతి అణు బెదిరింపులు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** అమెరికా పర్యటనలో ఉన్న పాకిస్తాన్ సైన్యాధిపతి అసీం మునీర్ అక్కడి నుంచే భారత్‌పై అణు బెదిరింపులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఆయన వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన ఉన్మాద దేశమని దుయ్యబట్టింది. అమెరికా అండ చూసుకుని ఇప్పుడు దాయాది తన అసలు రంగు చూపిస్తోందని మండిపడింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ శాఖ దీనిపై ప్రకటన విడుదల చేసింది. అణ్వాయుధాల వినియోగంపై బెదిరింపులు పాక్‌కు అలవాటే. ఇలాంటి వ్యాఖ్యలతో ఆ దేశం ఎంత దుర్మార్గంగా వ్యవహరిస్తోందో అంతర్జాతీయ సమాజం అర్థం చేసుకోవాలి. పాక్ అణ్వాయుధాలపై ఎవరి నియంత్రణ ఉందో దీన్ని బట్టి స్పష్టమవుతోంది.

### ఇసిని రిగ్గింగ్ యంత్రంగా మార్చిన బిజెపి: స్టాలిన్

**చెన్నై, ఆగస్టు 11:** బిజెపి ఎన్నికల సంఘం కలిసి ఎన్నికల్లో 'భారీ నేరపూరిత మోసానికి' పాల్పడ్డాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇటీవల చేసిన ఆరోపణలకు తమిళనాడు సిఎం, డిఎంకె చీఫ్ ఎంకె స్టాలిన్ మద్దతు తెలిపారు. ఎన్నికల సంఘాన్ని బిజెపి 'పోలింగ్ రిగ్గింగ్ యంత్రం'గా మార్చిందంటూ ఆరోపణలు గుప్పించారు. ఈ పోరాటంలో కాంగ్రెస్ డిఎంకె కలిసి నిలబడుతుందన్నారు. బిజెపి ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే అపహాస్యం చేస్తుంటే మౌనంగా ఉండలేం అని వ్యాఖ్యానించారు. ప్రతి రాష్ట్రానికి పూర్తి మెషిన్ రీడబుల్ ఓటరు జాబితా విడుదల చేయాలని ఈ సందర్భంగా స్టాలిన్ డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై స్వతంత్ర్య దర్యాప్తు జరపాలని కోరారు. మరోవైపు, ప్రతి భారతీయుడికి ఓటు హక్కు కోసం ప్రతిపక్షాలు నిరసన తెలుపుతున్నాయని, స్పష్టమైన ఓటర్ల జాబితాను ఇసి విడుదల చేయాలని రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. కర్ణాటకలో తమ పార్టీ అధికారంలోకి వచ్చాక ఓ నియోజకవర్గంలో సర్వే నిర్వహించగా దాదాపు లక్ష నకిలీ ఓట్లు తేలిన విషయాన్ని గుర్తు చేశారు.

### కాల్పుల్లో కొలంబియా సెనెటర్ మృతి



**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** కొలంబియా సెనేటర్, అధ్యక్ష అభ్యర్థి మిగ్యుల్ ఉరిబ్ టర్బే మరణించినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ప్రాణాలు కోల్పోయారు. జూన్‌లో మిగ్యుల్ బహిరంగ ప్రదేశంలో నిర్వహించిన ఓ ప్రచార కార్యక్రమంలో ప్రసంగిస్తుండగా ఓ దుండగుడు ఆయన వెనుక నుంచి తలపై పలుమార్లు కాల్పులు జరిపాడు. వెంటనే అప్రమత్తమై అధికారులు ఆయనను ఆసుపత్రికి తరలించారు. బొగోటా మేయర్ కార్లోస్ గాలన్ ఈ విషయాన్ని ధృవీకరించారు. అనంతరం 15 ఏళ్ల నిందితుడు సహా ఈ కేసులో అయిదుగురు అనుమానితులను కొలంబియా పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనను మిగ్యుల్ పార్టీ కన్జర్వేటివ్ డెమోక్రసీ తీవ్రంగా ఖండించింది. ఈ హత్యాయత్నంలో రాజకీయ కోణం ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేసింది. నాటి నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతను సోమవారం కన్నుమూశారు. కాగా వచ్చే యేడాది కొలంబియాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష కన్జర్వేటివ్ డెమోక్రటిక్ పార్టీ నుంచి మిగ్యుల్ పోటీకి దిగారు.

12-8Pg6exHMNWJQE 10_12-8Pg6exHMNWJQE.qxd 8/12/2025 12:33 AM Page 1



## దసరాలో ప్రసాదాల కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు ఆలయ ఇఒ

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 11, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో నూతనంగా నిర్మితమవుతున్న కట్టడములను పాక్షికంగా ఆగష్టు నెలఖారులోగా వినియోగంలోకి తీసుకురావాలని, అవసరమైన చోట కాంట్రాక్టర్‌ను ఒప్పించి సిబ్బందిని పెంచి త్వరితంగా భక్తులకు నూతన భవనాలు అందుబాటులోకి తీసుకురావాలని ఆలయ ఈవో వికె శీనా నాయక్ ఎండోమెంట్ సూపరిన్‌డెంట్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం, ఆలయ ఈఈ కోటేశ్వరరావు, రాంబాబు తదితరులకు ఆదేశాలు అందచేశారు. దుర్గమ్మవారి సన్నిధిలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి విజయవాడ గాంధీనగర్‌కు చెందిన వక్కలగడ్డ విఠల్‌రావు మరియు కుటుంబ సభ్యులు రూ.1,11,116/-లు విరాళంగా ఆలయ అధికారులకు అందించారు. దాతలకు దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

## మద్యం కేసు.. కెసిరెడ్డి,శ్రీధర్‌రెడ్డి బెయిలు పిటీషన్లపై విచారణ

**విజయవాడ ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మద్యం కేసులో నిందితుడు సజ్జల శ్రీధర్‌రెడ్డి బెయిలు పిటీషన్లపై విజయవాడ ఏసిబీ కోర్టులో విచారణ జరిగింది. ఈ పిటీషన్‌పై సిట్ కౌంటర్ దాఖలు చేయగా...న్యాయస్థానం తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది. ఈ కేసులో సజ్జల శ్రీధర్ రెడ్డి ఎ-6గా ఉన్నారు. మరోవైపు మద్యం కేసులో నిందితుడు రాజ్ కెసిరెడ్డి బెయిలు పిటీషన్‌పైనా విజయవాడ ఎసీబీ కోర్టు విచారణ జరిపింది. కౌంటర్ దాఖలు చేయాలని సిట్‌ను ఆదేశిస్తూ తదుపరి విచారణను ఈ నెల 13కి వాయిదా వేసింది. ఈ కేసులో రాజ్ కెసిరెడ్డి ఏ-1గా ఉన్నారు. నిందితులిద్దరూ విజయవాడ జిల్లా జైల్లో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

## 13న మండలి వెంకటకృష్ణారావు సంస్కృతి పురస్కారాల ప్రదానోత్సవం

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** దివంగత మాజీ మంత్రి,గాంధేయవాది మండలి వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకలను పురస్కరించుకొని మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి ఎపురస్కారాల ప్రధానోత్సవం-2025ను ఈ నెల 13న హైదరాబాద్ లోని సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం లోని డాక్టర్ నందమూరి తారక రామారావు కళామందిరంలో ఏర్పాటు చేసినట్లు కృష్ణా జిల్లా అవనిగడ్డ ఎంఎల్ఏ మండలి బుద్దప్రసాద్ తెలిపారు సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం,మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం అధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ హాజరవుతారన్నారు. విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సిలర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కెవీ రమణాచారి తదితరులు పాల్గొంటారన్నారు. అమెరికా అజో-విభో కందాళం ఫౌండేషన్ అధ్యక్షుడు అప్పాజోస్యుల సత్యన్నారాయణ ,సోలాపూర్ తెలుగు భాష అభివృద్ధి మండలి అధ్యక్షుడు కమటం మల్లిఖార్జున్‌లకు పురస్కారాలు ప్రధానం చేయనున్నట్లు బుద్దప్రసాద్ వెల్లడించారు.

## గ్రామాల్లో హెచ్‌ఐవి, మాదక ద్రవ్యాల వాడకంపై అవగాహన కార్యక్రమాలు

### - ఎయిడ్స్ నియంత్రణ సంస్థ

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఈ నెల12ను ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్ ప్రారంభించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో భాగంగా రెండు నెలల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామ గ్రామాన అలాగే స్కూల్లో కాలేజీ లలో హెచ్ఐవి.మాదకద్రవ్యాల అలవాటు విరమణ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ పాజెక్ట్ డైరెక్టర్, డాక్టర్ నీలకంఠారెడ్డి ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసారు. సోషల్ మీడియా మాధ్యమాలు ,కరపత్రాల విడుదలఈ మాడ్యూల్ ను విడుదల చేయడంద్వారామరియు క్యూఆర్ కోడ్ ద్వారా హెచ్ఐవి సోకే ప్రమాద స్థాయి నీ గుర్తించే ప్రశ్న పత్రం యువతకు అందుబాటులో ఉండేలా తద్వారా వారు యొక్క స్థితి వారికి మాత్రమే తెలిసేలా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ప్రతి వారం హెచ్ఐవికి సంబంధించిన ఒక కొత్త థీమ్లో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేయడం జరుగుతుంది దీనికి కారణం మన దేశంలో జరిగిన సర్వేలో ఎయిడ్స్ యొక్క అవగాహన సుమారు యువతులలో 24శాతం యువకులలో 35 శాతం మంది మాత్రమే హెచ్ఐవిగురించిన అవగాహన కలిగి ఉన్నారు. కనుక దీని పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలలో అవగాహన పెంచి హెచ్ఐవి ఇన్ఫెక్షన్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పట్ల అవగాహన కల్పిస్తూ హెచ్ఐవితో జీవిస్తున్న వారికి ఆరోగ్యంగా జీవించేలా అన్నిగవర్నమెంట్ హాస్పిటల్లో ఉచితంగా ఎఆర్‌టి మందును అందుబాటులోకి ఉంచడం జరుగుతుంది. హెచ్ఐవి/ఎయిడ్స్ నియంత్రణ చట్టం2017 యాక్ట్ గురించి ప్రజలలో తెలియజేయడం.

## కార్గో హ్యాండ్లింగ్ కోసం లాజిస్టిక్స్ కార్పోరేషన్

### సిఎం చంద్రబాబు నాయుడు



**విజయవాడ, ఆగస్టు11,ప్రభాతవార్తప్రతనిధి:** ఏపీతో పాటు పొరుగు రాష్ట్రాల సరకు రవాణాను నిర్వహించేందుకు లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఓడరేవులు, విమానాశ్రయాలు, రహదారులు, రైలు, అంతర్గత జల రవాణా మార్గాల ద్వారా చేపట్టే సరకు రవాణాను ఈ కార్పోరేషన్ ద్వారానే నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో పరిశ్రమలు, మౌలిక సదుపాయాలపై సమీక్షించారు. ఎయిర్ పోర్టులుపోర్టుల అభివృద్ధి, మారిటైం పాలసీలో తీసుకురావాల్సిన మార్పులు, లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.."రాష్ట్రంలో 20 పోర్టులు, మరిన్ని ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్దం చేసుకుంటున్నాం. ఆపరేషనల్గా ఉన్న పోర్టులు, ఎయిర్ పోర్టుల నుంచి పెద్ద ఎత్తున కార్యకలాపాలు జరుగుతున్నాయి. ప్రతి పోర్టు, ఎయిర్ పోర్టుల సమీప ప్రాంతాలను ఆర్ధిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి. ఓడరేవులు, విమానాశ్రయాలకు అనుసంధానించేలా శాటిలైట్ టౌన్ షిప్పులను అభివృద్ధి చేయాలి. దీనివల్ల కొత్తగా మరిన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. ఆర్ధిక కార్యకలాపాలు పెరుగుతాయి. తద్వారా సంపద సృష్టి జరుగుతుంది. ఈ తరహా సమీకృత అభివృద్ధి ఎక్కడెక్కడ చేయగలమో..ఏ విధంగా చేయగలమనే అంశాలపై బ్లూ ప్రింట్ సిద్దం చేసుకోవాలి. ఇదే సమయంలో సరుకు రవాణపై ప్రత్యేక దృష్టి సారించాలి. రోడ్డు, రైలు, ఎయిర్ కార్గో, ఇన్ ల్యాండ్, మారి టైమ్ కార్గోలకు ఏపీనే కేంద్రంగా ఉండాలి. తక్కువ వ్యయం అయ్యే మార్గం ద్వారా సరుకులను రవాణా చేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఉత్తరదక్షిణాది రాష్ట్రాలకు వెళ్లాలంటే ఏపీనే కేంద్రం. ఇలాంటి పరిస్థితుల్లో ఏపీలో అన్ని రకాల సరుకు రవాణా మార్గాలు అందుబాటులో ఉంటే...అభివృద్ధి వేగంగా జరుగుతుంది. పోర్టులు, ఎయిర్ పోర్టులకు అనుసంధానంగా నేషనల్ హైవే కనెక్టివిటీ, రైల్ కనెక్టివిటీ ఉండేలా చూసుకోవాలి. రోడ్లపై ఎక్కడా పాత్ హోల్స్ లేకుండా ఉండాలి.

## ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు : మాజీ సిఎం వైఎస్ జగన్



**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాస్వామ్య విరుద్ధంగా, అరాచకంగా వ్యవహరిస్తున్నారని, కుట్రలు, దాడులు, అబద్ధాలతో అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నారని వైసీపీ అధినేత జగన్ "ఎక్స్" వేదికగా తీవ్ర ఆరోపణలు చేశారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల నేపథ్యంలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, ఎన్నికలను హైజాక్ చేసేందుకు చంద్రబాబు కుట్ర పన్నుతున్నారని ధ్వజమెత్తారు. టీడీపీ గూండాలు, కొందరు అధికారులు, పోలీసులు కలిసి ఈ కుట్రను అమలు చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు కుట్రపూరిత ప్రణాళికలను అమలు చేస్తున్నారని మండపడ్డారు. "ఉపఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచే పోలీసులు దౌర్జన్యాలు మొదలుపెట్టారు. గతంలో ఎలాంటి కేసులు లేని వారిపై కూడా బైండోవర్ కేసులు పెట్టి వైసీపీ శ్రేణులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు" అని ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న తమ పార్టీ నేతలే లక్ష్యంగా టీడీపీ గ్యాంగులు దాడులకు తెగబడుతున్నాయని జగన్ ఆరోపించారు. ఆగస్టు 6న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, నేత వేల్పుల రామలింగారెడ్డిపై హత్యాయత్నం జరిగిందని, వారి కారును ధ్వంసం చేసి నిప్పంటించే ప్రయత్నం కూడా చేశారని తెలిపారు. ఈ దాడుల సమయంలో పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని విమర్శించారు. వైసీపీ తరఫున పనిచేస్తే ఇలాంటి దాడులే ఎదురవుతాయని భయపెట్టడానికే ఈ దారుణాలకు పాల్పడ్డారని అన్నారు. దాడి చేసిన వారిని అరెస్టు చేయకుండా, బాధితులైన వేల్పుల రాముతో పాటు మరో 50 మందిపై ఆగస్టు 6న మధ్యాహ్నం 3:30 గంటలకు తప్పుడు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారని జగన్ ఆరోపించారు. "ఆగస్టు 8న మా పార్టీ నేతను బెదిరించి, ప్రలోభపెట్టి ఫిర్యాదు తీసుకుని రాఘవరెడ్డి, గంగాధర్ రెడ్డి, వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి వంటి వారికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. అదే రోజున పులివెందులలో వైసీపీకి ఓట్లు వేసే సుమారు 4,000 మంది ఓటర్లను ఇబ్బంది పెట్టేందుకు.

## రైతులకు గిట్టుబాటు ధరకోసం విప్లవాత్మక సంస్కరణలు

### పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**రాజంపేట, ఆగస్టు11 ప్రభాతవార్త** రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కూటమి ప్రభుత్వం విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది.ఎక్కడ రైతు ఇబ్బంది పడుతున్నా తక్షణం స్పందించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నాము. రాష్ట్ర చరిత్రలోనే రైతులు విక్రయించిన ధాన్యానికి 24 గంటలలోగా 12,000 కోట్ల రూపాయల రైతుల ఖాతాల్లో జమ చేసి కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని రాష్ట్ర పౌరసరఫలాలు శాఖ మంత్రి మనోహర్ పేర్కొన్నారు. ఉమ్మడి కడప జిల్లా రైల్వే కోడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా పగడాల వరలక్ష్మి ప్రమాణస్వీకారంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాలు రైతుల సంక్షేమం భయంగా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. రైల్వే కోడూరు ప్రాంతంలో ఉద్యాన పంటలు అధికంగా పండిస్తున్న రైతుల కోసం ఒక కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటు చేస్తామని అన్నారు. వైసీపీ ప్రభుత్వం రైతాంగాన్ని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ఉమ్మడి కడప జిల్లాలో 113 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే వారికి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఒక్కొక్కరికి లక్ష రూపాయలు వంతున అందజేశారని అన్నారు. గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గం పులివెందులలో 24 మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని పవన్ కళ్యాణ్ వద్ద నుండి లక్ష రూపాయల పరిహారం తీసుకునేందుకు వెళ్లకూడదని రైతు కుటుంబాలను బెదిరించిన దుర్మార్గ మైన మనస్తత్వం గత వైసిపి ప్రభుత్వానిదిని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు రాష్ట్రంలోనీ రైతాంగం పై ప్రత్యేక దృష్టి సారించి అనేక సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు.గత ఖరీఫ్ రవి సీజన్లో కూటమి ప్రభుత్వం 12 వేల కోట్ల రూపాయలతో ఖరీఫ్,రబీ లో 63 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లోగా వారి ఖాతాలకు నగదు జమ చేయడం ద్వారా చరిత్ర సృష్టించామన్నారు. ఇటీవల మామిడి రైతులు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వారికి గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని అన్నారు,

## సంక్షేమపథకాలు కష్టమైనా ఇష్టంతోనే ఇస్తున్నాం : ఆర్థికమంత్రి పయ్యావుల

**గన్నవరం(కృష్ణా), జులై 11, ప్రభాతవార్త :** రాష్ట్ర ఆర్థికపరిస్థితి దృష్ట్యా సంక్షేమపథకాల అమలు కష్టమైనా ఇష్టంతోనే అమలు చేస్తున్నామని రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేసారు. హైదరాబాద్ స్టార్ వైద్యశాల సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం పొట్టిపాడు గ్రామంలో గ్రామస్తుల కోసం నూతనంగా నిర్మించిన కళ్యాణమండపం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పయ్యావుల ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్‌తో కలసి సోమవారం సాయంత్రం ప్రారంభించారు. ఈసందర్బంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ రూ.10లక్షల కోట్ల అప్పులు, రూ.1.25లక్షలకోట్ల పెండింగ్ బిల్లులను గత వైసిపి ప్రభుత్వం తమకు వారసత్వంగా అప్పగించిందన్నారు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజావేదిక: 1500 అర్జీలు



సమావేశంలో కలెక్టర్, ఎంఎల్ఏ,ఆర్‌డిఓ

**శ్రీకాళహస్తి,ఆగస్టు 11 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో భూ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరే కదలి వచ్చారు. సోమవాం పట్టణంలోని పంచాయతీరాజ్ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సభా వేదికకు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సమస్యల ప్రాధాన్యతను వివరించారు. పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలకు మొదటి ప్రాధాన్యతతో పరిష్కరించాలని తన రెవెన్యూ సిబ్బందికి సూచించారు.వేదికలో వచ్చే ప్రతి అర్జీకి నిర్ణీత గడువులోపల పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించటం ప్రజా సమస్యల పరిష్కారంలో కలెక్టర్‌కు గల శ్రద్దకు నిదర్శనమని వచ్చిన ప్రతి అర్జీకి సాధ్యమైనంత త్వరలో పరిష్కారం చూపాలని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి కోరారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాల నిర్వహణకు ఆదేశించిందని ఇందుకు అనుగుణంగా కలెక్టర్ స్పందించి శ్రీకాళహస్తికి వచ్చి సమావేశం నిర్వహించటం తమ అదృష్టమన్నారు. వచ్చిన అర్జీలన్నీ భూ సమస్యలే. భూములు తమ పేరును మార్చేసిన అర్జీలే ఎక్కువగా వచ్చాయి. మానవతా దృక్పథంతో పరిష్కరించాలని కోరారు. తాను గెలిచినప్పటి నుంచి ప్రతి రోజూ వందలాది మంది తమ భూములకు వేరేవారి పట్టాలు ఇచ్చారంటూ అభ్యర్థి స్తున్నారన్నారు.ఈ సమస్యలుకూడా పరిష్కరించలేరా? అంటూ జనం నిలదీస్తున్నారని ఈ నెల 5నజరిగిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో కలెక్టర్‌ను అభ్యర్థించిన వెంటనే వారం రోజుల్లో శ్రీకాళహస్తిలోనే ప్రజా వేదిక ఏర్పాటు చేస్తామని చెప్పి రావటం అభినందనీయం అన్నారు.ప్రతి 90 రోజుల కొక మారు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇలాంటి ప్రజా వేదికలను ఏర్పాటు చేయాలని ఎంఎల్ఏ అభ్యర్థనను కలెక్టర్ వెంకటేశ్వరన్ ఆమోదించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక . . .

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి ఉంచి ప్రజా సమస్యల పరిష్కారవేదికలను ఏర్పాటు చేసి ప్రజలతో మమేకమవటం అప్పటి కప్పుడు పరిష్కారం చూపుతూ కాని వాటికి నిర్దేశించిన గడువులోపల పరిష్కారం చూపేలా తగిన చర్యలు తీసుకోవటం జవాబుదారి తనానికి నిదర్శం అన్నారు. ప్రజల వద్ద నుంచి స్వీకరించిన ప్రతి అర్జిని ఆన్‌లైన్లో నమోదు చేసిన వాటిపై తానే ప్రత్యేకంగా పరిశీలించి ప్రతి నెల ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేయటం జరిగిందని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి నియో జకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భాధితుల నుంచి దరఖాస్తులు స్వీకరించి నమోదు చేయటం రశీదులు అందించటం గమనించదగ్గ విషయం అన్నారు.

## డిజిటల్ పంటల సర్వే, ఇ పంటలో నాణ్యమైన సమాచారం నమోదు చేయాలి

### - వ్యవసాయ శాఖ సంచాలకులు ఢిల్లీ రావు

**విజయవాడ, ఆగస్టు 11, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో అన్ని జిల్లాల లోని గ్రామ స్థాయి రైతు సేవా కేంద్రాల సహాయకుల వరకు ఉన్న వ్యవసాయ అధికారులు,ఉద్యాన అధికారులు ,పట్టు శాఖ అధికారులతో ఈ పంట, వ్యవసాయ డిజిటల్ అప్లికేషన్ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . ఈ సందర్భంగా ఢిల్లీ రావు మాట్లాడుతూ రాష్ట్రములోని వెబ్లాండ్ లో ఉన్న భూ కమతాల మొత్తం (దేవాలయ భూముల వివరాలు) కాకుండా మిగిలిన సమాచారం అంతా డౌన్ లోడ్ చేసుకోవటం జరిగిందని తెలిపారు.డిజిటల్ పంటల సర్వే ఈ పంటలో నమోదు అయ్యే పంటల సాగు సమాచారం ,నీటి నిర్వహణ ,భూ కమతాల సాగు పరిస్థితి స్థాయి తదితర విషయాలు అత్యంత కీలకం అని తెలిపారు. రైతుకు ప్రత్యక్షముగా ,పరోక్షంగా పలువిధాల మేలు చేసే రాష్ట్ర ,కేంద్ర వ్యవసాయ ప్రభుత్వ పథకాలకు ఈ పంటడేటా సమాచారం అతి ముఖ్యమైన అంశము కాబట్టి క్షేత్ర స్థాయి సిబ్బంది అత్యంత అప్రమత్తతో నాణ్యమైన రైతుల సమాచార డేటాను సేకరించి ప్రభుత్వానికి అందించాలని తెలిపారు .బహువార్షిక ఉద్యాన పంటలను తప్పనిసరిగా ఈ సంవత్సరము నమోదు చెయ్యాలని , ఉద్యాన పంటలలో అంతర పంటలను నమోదు చేసినప్పుడు భూ విస్తీర్ణం తిరిగి నమోదు అవ్వకుండా జాగ్రత్త వహించాలని కోరారు .గట్ల మీద,చేనులో ఉన్న పండ్ల మొక్కలను కూడా నమోదు చెయ్యాలని తెలిపారు .ఉద్యాన పంటల నమోదు విషయములో ఆ పంటల రకాలను కూడా నమోదు చేయాలని డైరెక్టర్ ఉద్యాన శాఖ శ్రీనివాసులు సమావేశంలో తెలిపారు .చిత్తూరు జిల్లాలో మామిడి తోతాపురి రకము విక్రయం లో సరైన సమాచారం లేక ఇబ్బందులు పడ్డామని తెలిపారు.ఢిల్లీ రావు మాట్లాడుతూ అన్ని రకాల సాగుపంటలకు ఇప్పటివరకు 165843 రైతులతో 441627 ఎకరాల విస్తీర్ణంలో ..ఈ పంట.. నమోదు చేయడం జరిగింది అని, వీటిని వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ పంట సాగు వివరాల నమోదులో దిగువున ఉన్న జిల్లాలను ,డివిజన్ లను ,మండలాలను ,రైతు సేవా కేంద్రం స్థాయి వరకు సమీక్ష జరిపారు .ఏపీ ఎయిమ్స్ అందిస్తున్న వివిధ డిజిటల్ అప్లికేషన్ల పై సూక్ష్మ స్థాయి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పురుగుల నిఘాయాప్ ను ప్రస్తావిస్తూ జిల్లాలలోని అన్ని తరగతుల వ్యవసాయ అధికారులు వారం లో ఒకరోజు తప్పనిసరిగా పురుగుల/తెగుళ్ల ఉదృతి ఎక్కువ వున్న ప్రాంతాలలో పర్యటించి యాప్‌లో నమోదు చెయ్యాలని తెలిపారు.

## బిసిల సంఖ్యా శాతం తేల్చండి

### - ఛలో ఢిల్లీ పోస్టర్లను ఆవిష్కరించిన దక్షిణాది రాష్ట్రాల బిసి సంక్షేమ సంఘ ఇన్‌ఛార్జి షణ్ముగం

**చిత్తూరు, ఆగస్టు 11 ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా అన్ని కులాలకు కుల గణన జరుగుతోందని, అయితే అధికంగా 56 శాతం వున్న బీసీల కులగణన మాత్రం జరుగడం లేదని దక్షిణాది రాష్ట్రాల బీసీ సంక్షేమసంఘం ఇన్‌ఛార్జీ పి.షణ్ముగం ధ్వజమెత్తారు. జిల్లా బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో సోమవారం దక్షిణాది రాష్ట్రాల బీసీ సంక్షేమ సంఘ ఇన్‌ఛార్జీ పి.షణ్ముగం, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి హేమలతలు ఛలో ఢిల్లీ కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షణ్ముగం మాట్లాడుతూ చట్టసభలు, ఇతర అన్ని రంగాల్లో అత్యధిక శాతం బీసీలు వున్నారని, అయితే వారికి ఏ రంగంలోను సామాజిక న్యాయం జరుగడం లేదన్నారు. దేశంలో అత్యధికంగా బీసీలు 56 శాతం వున్నారని, అయితే వారి కుల గణ ప్రకారం వారికి రిజర్వేషన్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించడం లేదని ఆరోపించారు. పదుల శాతంలో వున్న కులాలకు కుల గణన చేపట్టిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యధిక శాతం వున్న బీసీల్లో ఎందుకు కుల గణన చేపట్టడం లేదని ఆయన నిలదీశారు. కుల గణణ చేస్తే దేశ వ్యాప్తంగా బీసీల సత్తా తెలిసిపోతుందని అనేక రాష్ట్రాలు బీసీల కుల గణన చేపట్టడం లేదని ఆరోపించారు.

## రాష్ట్రంలో కార్పొరేట్, పెట్టుబడిదారులకు లబ్ధిచేకూర్చేందుకే బలవంతపు భూ సేకరణ: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**విజయవాడ, ఆగస్టు11, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కార్పొరేట్, పెట్టుబడిదారులకు లబ్ధిచేకూర్చేందుకే బలవంతపు భూ సేకరణ చేస్తున్నారని రైతు సంఘం రాష్ట్ర పూర్వ.ప్రస్తుత సీపీఎం కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. 2013 భూ సేకరణ, పునరావాసం చట్ట ప్రకారం పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం రైతులు, పేదల ఆమోదంతోనే భూ సేకరణ చేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా ప్రభుత్వాలు బలవంతపు భూసేకరణ చేపట్టడాన్ని ఆయన తప్పుపట్టారు. విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో బలవంతంపు భూ సేకరణకు వ్యతిరేకంగా హైకోర్టు న్యాయవాధులు, నిర్వాసితులతో చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య అధ్యక్షత వహించారు. చర్చా కార్యాక్రమానికి ముఖ్య అతిథిగాహాజరైన వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారుల కోసం బలవంతంగా భూములు లాక్కోవద్దన్నారు. గత పదేళ్లలో ప్రాజెక్టుల నిర్మాణం కోసం 18 జిల్లాల్లో 1,91,472 ఎకరాల భూములను రైతుల వద్ద నుంచి బలవంతంగా తీసుకున్నారని తెలిపారు. 2013 భూ సేకరణ చట్టాన్ని పాలకపక్షాలు తుంగలో తొక్కాయని ఆయన విమర్శించారు. ఇవి కాక మరో లక్ష ఎకరాలకు ప్రభుత్వం నోటీసులిచ్చిందన్నారు. ముఖ్యంగా భోగాపురం ఎయిర్‌పోర్టు, వంశధార, పోలవరం, గండికోట, వాన్‌పిక్, లేపాక్షిహబ్, సోలార్, గ్రీన్‌ఎనర్జీ, పోర్టుల పేరుతో సేకరించారన్నారు. అంతే కాకుండా కారిడార్‌లు, ప్రైవేట్ స్టీల్‌ప్లాంట్లు, సోలార్, బల్క్‌డ్రగ్, ఎస్ఇజడ్‌లు, హైవేలు, అమరావతి రాజధాని పేరుతో లక్షలాది ఎకరాలు భూములు సేకరించారని విఎస్ఆర్ పేర్కొన్నారు. భూములిచ్చిన రైతులకు న్యాయం చేయకుండా, వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదన్నారు. పోలవరం నిర్వాసితులకు నేటికీ న్యాయం జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భూముల్చిన రైతులకు ఉపాధిలేక పెద్ద ఎత్తున ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారన్నారు.పరిశ్రమలు, ప్రాజెక్టుల పేరుతో గత పదేళ్ళలో రాష్ట్రంలో భూ సేకరణ, భూ సమీకరణ ద్వారా సేకరించిన భూములు ఎన్ని ఎకరాలు? కార్పొరేట్లకు కేటాయించిన భూములెన్ని? ఆయా పరిశ్రమల ద్వారా స్థానికులకు దక్కిన ఉద్యోగాలెన్ని? నిర్వాసితులకు పరిహారం, పునరావాసం లెక్కలపై సామాజిక అధ్యయనం చేయిస్తే ప్రభుత్వ డొల్లతనం బయట పడుతుందని అన్నారు. పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం రైతులు, పేదల ఆమోదంతోనే భూ సేకరణ చేయాలని, పూర్తినష్టపరిహారం, పునరావాసం కల్పించిన తర్వాతనే ప్రాజెక్టు పనులు కల్పించాలన్నారు.



భూ సేకరణకు వ్యతిరేకంగా హైకోర్టు న్యాయవాధులు, నిర్వాసితులతో చర్చా కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సీపీఎం కార్యదర్శి శ్రీనివాసరావు

## చేనేతలకు చేయూత,కూటమి ప్రభుత్వ లక్ష్యం: మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** మనిషికి సంస్కృతిని నేర్పిన చేనేత వృత్తిని కాపాడుకోవడానికి ప్రభుత్వం నిత్యం తపిస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని చిన్నాపురం గ్రామంలో చేనేత కార్మికులతో కలిసి 100 అడుగు చీరతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు హ్యాండ్ లూంకు 200 యూనిట్లు, పవర్ లూంకు 500 యూనిట్ల విద్యుత్ సబ్సిడీ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం చేనేత కాలనీలో బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ.. చేనేత కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు హ్యాండ్ లూమ్‌కు 200 యూనిట్లు, పవర్ లూమ్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అము చేసినందుకు రాష్ట్ర వ్యాప్తంగా చేనేత వర్గాలు ధన్యవాదాలు తెలుపుతూ ర్యాలీలు నిర్వహించడం సంతోషంగా ఉంది.రాష్ట్రం గత ఐదు సంవత్సరాలు ఎదుర్కొన్న గడ్డు పరిస్థితుల నుండి అభివృద్ధి బాటలో నడిపించుకుంటున్నాం. దేశ చరిత్రలోనే కనీ వినీ ఎరుగని రీతిలో 94శాతం సీట్లు సాధించుకున్నాం. ప్రజలు నమ్మి అందించిన అధికారాన్ని ప్రజల సంక్షేమం కోసమే వినియోగిస్తామని భరోసా ఇస్తూముందుకు సాగుతున్నాం.



## ప్రజా సేవ ప్రయాణం నయనానందం

### - ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** సర్వేంద్రియానాం.. నయనం ప్రధానమని, పేదల కంటి ఆరోగ్యాన్ని కాపాడుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న స్పృహాప్తి చారిటబుల్ ట్రస్ట్, అమరావతి ఐ హాస్పిటల్ సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం నగరంలోని పటమట నల్లూరువారి కళ్యాణమండపంలో స్పృహాప్తి చారిటబుల్ ట్రస్ట్, అమరావతి ఐ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నయనం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సుసంపన్న, ఆరోగ్య, ఆనంద స్వర్ణాంధ్ర సాకారానికి సమష్టి కృషి అవసరమని.. తొలి అడుగుగా 2029 నాటికి పేదరికాన్ని నిర్మూలించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఈ మహాయజ్ఞంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## లిక్కరు స్కాంలో రెండవ ప్రాథమిక చార్జీషీట్‌ను సిద్ధం చేసిన సిట్, ఎసిబి కోర్టులో దాఖలు

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో సిట్ రెండవ ప్రాథమిక చార్జీషీటును సిద్ధం చేసింది...విజయవాడ ఏసీబీ కోర్టులో రెండో ఛార్జ్ షీట్ దాఖలు సోమవారమే సిట్ దాఖలు చేసింది. రెండవ ఛార్జ్ షీట్‌లో ముగ్గురి పాత్రపై కీలక ఆధారాలను పొందుపరిచినట్లు అధికారులు పేర్కొన్నారు. లిక్కరు స్కామ్‌లో ఇప్పటికే కీలక నిందితులుగా ఉన్న ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పల కాల్ డేటా రికార్డు, గూగుల్ టేక్ అవుట్, ఇతర ల్యాప్‌టాప్‌లోని వివరాలను ఛార్జ్ షీట్‌లో జోడించినట్లు అధికారులు వెల్లడించారు. 200 పేజీలతో రెండో ఛార్జ్ షీట్‌ను రెడీ చేసినట్లు సిట్ అధికారులు తెలుపుతున్నారు. మద్యం విధానం మార్పు, సిండికేట్ సమావేశాలు, ముడుపుల వ్యవహార విషయంలో కూడా ఈ ముగ్గురి పాత్ర కీలకమని ఉందని సిట్ అధికారులు నిర్ధారించారు. మద్యం ముడుపులను ఎలా సేకరించాలి, ఎక్కడ దాచాలి, బ్లాక్‌ను వైట్‌గా ఎలా మార్చాలి... అనే అంశాలపై బాలాజీ గోవిందప్ప సూచనలు చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. మద్యం విధానం రూపకల్పనలో ధనుంజయ్ రెడ్డి అడుగడుగునా జోక్యం చేసుకున్నారని పేర్కొన్నారు. మద్యం ముడుపులు ఎవరి వద్ద నుంచి ఎంత తీసుకున్నారు.. ఎవరెవరికి చేరింది అనే అంశంపై కూడా వివరాలను సేకరించినట్లు తెలిపారు. విజయ్ సాయిరెడ్డి, మిథున్ రెడ్డిలతో ఈ ముగ్గురు ఫోన్‌లో మాట్లాడిన వివరాలను కూడా సేకరించినట్లు అధికారులు చెబుతున్నారు. లిక్కర్ సిండికేట్ సమావేశాలకు పలుమార్లు ధనుంజయ్ రెడ్డి హాజరు అయినట్టు గూగుల్ టేక్ అవుట్ సాక్ష్యాలన సిట్ పొందుపరిచినట్లు సమాచారం. ఈ ముడుపులలో ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలు కూడా కొంతవరకు సొమ్ములు వెనకేసుకున్నారని సిట్ వివరించింది.ఈ మొత్తాన్ని బినామీల పేర్లతో పెట్టుబడులు పెట్టారని.. దానికి సంబంధించిన సాక్ష్యాలను సేకరించినట్లు సిట్ చెప్పుకొచ్చింది. గత నెల జులై 19వ తేదీన 305 పేజీలతో తొలి ఛార్జ్ షీటు దాఖలు చేసినట్లు సిట్ గుర్తు చేసింది. మూడు ట్రంక్ పెట్టెల్లో ఛార్జ్ షీట్‌తో పాటు వివిధ డాక్యుమెంట్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు, హార్డ్ డిస్కులను కూడా కోర్టుకు సమర్పించిన సిట్. మొదటి ఛార్జ్ షీట్ లో రాజ్ కేసిరెడ్డి ద్వారా ముడుపులు.

## "స్త్రీ శక్తి" మహిళ ఉచిత బస్సు ప్రయాణం మార్గదర్శకాలు విడుదల

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఆర్టీసీ ఎండీని ఆదేశిస్తూ రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.స్త్రీ శక్తిపేరిట ఈ నెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. 5 కేటగిరీ బస్సుల్లో ఈ పథకం అందించబోతున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. పల్లె వెలుగు, ఆల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు తగిన గుర్తింపు కార్డు చూపించి బస్సులో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. అలానే చార్జీపై ప్రభుత్వం ఇస్తోన్న రాయితీ మొత్తాన్ని తెలుపుతూ జీరో ఫేర్ టికెట్ జారీ చేయాలని ఆదేశాల్లో తెలిపింది. తిరుమల- తిరుపతి మధ్య తిరిగే సప్తగిరి బస్సుల్లో ఈ పథకం వర్తించదు. నాన్ స్టాప్, ఇతర రాష్ట్రాల మధ్య తిరిగే అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల్లో కూడా ఉచిత ప్రయాణం వర్తించదు. సప్తగిరి ఎక్స్ ప్రెస్, ఆల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, ఏసీ బస్సులకు ఈ పథకం వర్తించదు. బస్సుల్లో రద్దీ పెరగనున్న దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. అన్ని బస్సుల్లో సీసీ కెమెరాలు, కండక్టర్లకు బాడీ ఓర్న్ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపింది.
బస్సుల్లో రద్దీగా ఉన్నప్పుడు కొందరు ప్రయాణికులు ఉద్దేశపూర్వకంగా గొడవ పడినా, అమర్యాదకరంగా ప్రవర్తించినా రికార్డు చేయనున్నారు. ఏదేని ఘటనలు జరిగినా వీడియోను సమగ్రంగా విశ్లేషించి బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు వీలుగా సరికొత్త వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. అలానే బస్టాండ్ లో తగిన సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులో స్పష్టం చేసారు. ఈ పథకం పూర్తిగా అమలులో ఉంటుంది: గత ప్రభుత్వం ఆర్టీసీని విచ్చిన్నం చేసిందని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండిపడ్డారు.

## తెలంగాణలో బిజెపిని ఎవరు పట్టించుకుంటారు?

### ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్

**హైదరాబాద్, ఆగస్టు11,ప్రభాతవార్త:** బిజెపిది పైకి జాతీయవాదం లోపల అంతా మతతత్వం, అధికారతత్వమని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. సోమవారం సిఎల్‌పి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన చరిత్ర రాహుల్ గాంధీ కుటుంబానిదని ఈ దేశం కోసం ప్రాణాలు ఇచ్చిన ఒక్క బిజెపి నాయకుడిని చూపించాలని ఆయన సవాల్ విసిరారు. ఈ దేశ రక్షణ కోసం మూడుసార్లు యుద్ధం చేసిన గెలిచిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాలదని ఆయన గుర్తుచేశారు. అమెరికాను కూడా ఉక్కు మహిళ ఇందిరాగాంధీ లెక్క చేయలేదని వివరిం చారు. దేశమంతా యుద్ధం చేయండని మీ వెంట మేం ఉంటామంటే చేతులెత్తిసిన చరిత్ర మోడీదని అపహాస్యం చేశారు. ట్రంప్ చెప్పాడని యుద్ధం ఆపేసి దేశ ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని దుయ్యబట్టారు. తెలంగాణ బిసిలకు ఓ న్యాయం, బిహార్ బిసిలకు ఓ న్యాయమా, ఎందుకు గవర్నర్ న్యాయసమీక్షకు పంపారు రామచంద్రరావు ముందు తెలంగాణ బిసిలకు సమాధానం చెప్పు అని ఆయన ప్రశ్నించారు. రామచంద్రరావు ఎంత హడావిడి చేసినా తెలంగాణ ప్రజలు బిజెపి నమ్మరని ఆయన అన్నారు. కేంద్రంలో 400 సీట్లు గెలుస్తామని చివరకు 240 సీట్లకు పరిమిత మయ్యారని ఆయన విమర్శించారు. బిజెపి పని కేంద్రంలోనే అయిపోయింది ఇక తెలంగాణలో ఎవరు పట్టించుకోరని ఆయన అన్నారు.

## రేవంత్‌రెడ్డిపై కేసు దాఖలు చేసిన పిటిషనర్‌కు సుప్రీం అక్షింతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు11:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు దాఖలు చేసిన పిటీషనర్ పెద్దిరాజుపై సుప్రీంకోర్టు సీరియస్ అయి అక్షింతలు వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు అఫిడవిట్ రూపంలో క్షమాపణలు చెప్పాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పిటీషనర్ పెద్దిరాజును ఆదేశించింది. రేవంత్‌రెడ్డిపై పెద్దిరాజు దాఖలు చేసిన కేసును గతంలో తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. ఆ కేసును నాగ్‌పూర్ బెంచ్‌కి బదిలీ చేయాలని సుప్రీంలో పెద్దిరాజు ట్రాన్స్‌ఫర్ పిటీషన్ దాఖలు చేశారు. అందులో హైకోర్టు న్యాయమూర్తిపైనా పిటీషనర్ పెద్దిరాజు అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. కాగా సోమవారం విచారణ సందర్భంగా పిటీషన్ డ్రాఫ్ట్ చేసిన ఏఓఆర్, పెద్దిరాజులపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు వెంటనే క్షమాపణలు చెప్పాలని ధర్మాసనం తెలిపింది. క్షమాపణ చెపుతూ దాఖలు చేసే అఫిడవిట్‌పై నిర్ణయాన్ని జస్టిస్ మౌసమి భట్టాచార్యకు వదిలేసింది. వారం రోజుల్లో అఫిడవిట్ దాఖలుచేయాలని పెద్దిరాజుకు ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణ 4వారాలకు వాయిదా వేసింది.



సోమవారం ధర్నాచౌక్‌వద్ద జరిగిన ధర్నాలో పాల్గొన్న వివిధ బ్యాంకుల పెన్షనర్లు

## పెన్షన్ అప్‌డేషన్ సమస్యను తక్షణమే పరిష్కరించాలి

### ఆల్ ఇండియా బ్యాంక్ పెన్షనర్స్ అండ్ రిటైరీస్ కాన్ఫెడరేషన్ నాయకులు డిమాండ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఆగస్టు 11, ప్రభాతవార్త:** గత 30 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పెన్షన్ అప్‌డేషన్‌ను తక్షణమే పూర్తి చేయాలని ఆల్ ఇండియా బ్యాంక్ పెన్షనర్ అండ్ రిటైరీస్ కాన్ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఆల్ ఇండియా బ్యాంక్ పెన్షనర్స్ అండ్ రిటైరీస్ కాన్ఫెడరేషన్ ఏ.పీ, తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్‌బీఐ నుండి ఏ.రమేష్‌బాబు, సిండికేట్ బ్యాంకు నుంచి కే.సురేష్‌బాబు, ఇండియన్ బ్యాంకు నుంచి కే.సూర్యనారాయణమూర్తి, ఎస్‌బీహెచ్‌కు చెందిన ఎం.చక్రపాణి, రోహిణిరావు, ఉప్పు సుధాకర్, కెనరా బ్యాంక్ నుంచి సీఎస్‌ఆర్ ఆంజనేయులు, ఫెడరల్ బ్యాంకు నుంచి టివి సుబ్బారావు, సెంట్రల్ బ్యాంక్ నుంచి కే.మధుసూదన్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ రిటైరయిన వారి కోసం 4.5 లక్షల కార్పస్ ఫండ్ అందుబాటులో ఉంది కాబట్టి, పెన్షన్ రెగ్యులేషన్ 35(1)లో పేర్కొన్న విధంగా పెన్షన్ అప్‌డేషన్ చేసినందువల్ల బ్యాంకులపై కానీ, ప్రభుత్వం పైన కానీ ఎటువంటి ఆర్థిక భారం పడదని స్పష్టం చేశారు. సుప్రీం కోర్టు తీర్పుననుసరించి, స్పెషల్ అలవెన్స్‌ను మూల వేతనంగా పరిగణించాలని, పదవీ విరమణ చేసిన వారి ఆరోగ్య భీమా ప్రీమియం మొత్తం బ్యాంకులే భరించాలని డిమాండ్ చేశారు.

## ఐడీబీఐ బ్యాంక్ ఉద్యోగుల సమ్మెకు ఎల్ఐసీ ఉద్యోగుల మద్దతు

**హైదరాబాద్ (ముషీరాబాద్),ఆగస్ట్ 11, ప్రభాతవార్త:** ఐడీబీఐ బ్యాంకు ఉద్యోగుల సమ్మెలకు ఎల్ఐసీ ఉద్యోగులు మద్దతు ప్రకటించారు. ఈమేరకు సోమవారం ఎల్ఐసీ, సికింద్రాబాద్ డివిజన్, ఐసీఈయూ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఐడీబీఐ ఉద్యోగుల ఒక్కరోజు సమ్మెకు సంఘీభావంగా మధ్యాహ్న భోజన విరామ సమయంలో కేంద్ర ప్రభుత్వ విధానంపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐసీఈయూ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.రఘు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్న ఐడీబీఐ బ్యాంకును ప్రైవేట్ పరం చేసే విధానాన్ని అన్ని ఉద్యోగ సంస్థలు ఖండిస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసియూ అధ్యక్షులు ఎస్. గుణశేఖర్, ఇతర కార్యవర్గ సభ్యులు ఎన్.సి. అనూరాధ, చంద్రశేకర్, ప్రభాకర్, కౌశిక్, జావేద్, హిమబిందు పాల్గొన్నారు.

## ఐటిపి సేవలను ప్రారంభించిన పోస్టల్ శాఖ

**హైదరాబాద్,ఆగస్టు 11 ప్రభాతవార్త:** ఇండియన్ పోస్టల్ డిపార్టుమెంట్ సాంకేతికతను అభివృద్ధి చేసుకుంటూ వినియోగదారులకు మెరుగైన సేవలను అందిస్తోంది. ఇందులో భాగంగా ఐటిపి (ఇంటర్నేషనల్ ట్రాక్ ప్యాక్డ్ సర్వీసెస్) పేరుతో కొత్త సేవలను ప్రారంభించింది. ఈ సేవలతో ప్రపంచవ్యాప్తంగా 45 దేశాల్లో ఉండే భారతీయులతో పాటు ఆయా దేశాల్లో ఉండే వారికి వేగంగా సేవలు అందించేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఈ సేవలతో ఇకామర్స్ ఎగుమతిదారుల అవసరాలకు అనుగుణంగా, సరిహద్దు లావాదేవీల కోసం రూపొందించబడిన ఒక ప్రత్యేక పరిష్కారంమని అదే సమయంలో వ్యక్తిగత కస్టమర్లకు కూడా సమానంగా తమ సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొంది. మొదటి దశలో చైనా, హాకాంగ్,జపాన్, మలేసియా, సింగపూర్,కెనడా,జర్మని, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లతో పాటు యుఎస్‌ఏ,గ్రేట్‌బ్రిట్ వంటి అగ్రదేశాలకు కూడా ఐటిపి సేవలు అందించవచ్చని తెలిపింది. ఈ సేవల్లో వెయిట్ లిమిట్ ఉటుందని, 2 కేజీల నుంచి 5కేజీల వరకు బరువుకు సంబంధించిన పార్సిల్స్ మాత్రమే అంగీకరించనున్నట్లు పేర్కొంది. తమ పార్సిల్స్‌లను ఎక్కడిక్కడే ట్రాక్ చేసుకునే సుదపాయం కూడా ఉంటుందని తెలిపింది. పార్సిల్ సర్వీసులను వేగవంగా అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని, తెలిపింది. ఈ సేవలను వినియోగించుకునేందుకు 18 శాతం జిఎస్టీ కూడా వసూలు చేస్తున్నట్లు సంస్థ ఒక పత్రకటనలో పేర్కొంది.

# క్రాప్ లోన్లకు సిబిల్ స్కోర్

### 650 పాయింట్లకే పంట రుణం
### మూడేళ్ల రికవరీ ట్రాక్ తప్పనిసరి
### రైతులకు మంజూరు కాని లోన్లు

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఖరీఫ్ సాగు ముమ్మరంగా సాగుతోంది. పంటల పెట్టుబడులకు అవసరమైన రుణాల కోసం రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. నిబంధనల పేరుతో కొర్రి వేసి రుణాలు ఇవ్వకుండా బ్యాంకులను రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా పంట రుణాలను మంజూరు చేయాలంటే సిబిఎల్ (క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఇండియా లిమిటెడ్ (సిఐబిఐఎల్) స్కోరు తప్పని సరిగా ఉండాలని స్పష్టం చేస్తున్నాయి. అందులో మంచి పాయింట్లు ఉంటేనే పంట రుణాలు ఇస్తామని పలు బ్యాంకులు రైతాంగాన్ని ఇబ్బం దులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్త తున్నాయి. ఆర్‌బీఐ నిబంధన పేరుతో పంట రుణాలకు సైతం సిబిల్ స్కోర్‌ను బ్యాంకులు పరిగణనలోకి తీసుకుంటున్నాయి. సిబిల్ స్కోర్ కనీసం 650 నుండి 700 పాయింట్లు ఉంటేనే రుణాలు మంజూరు చేస్తామని బ్యాంకు అధికా రులు చెబుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. ఈ సిబిల్ స్కోర్‌తో ప్రధానంగా చిన్న, సన్నకారు, మధ్య తరగతి రైతులు పంట రుణాలు పొందలేని పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా రుణాల రికవరీలో మూడేళ్ల ట్రాక్ రికార్డ్ చూస్తు న్నామని, ఆ రికార్డు సరిగా ఉంటే రైతులకు సిబిల్ స్కోర్ తక్కువఉన్నా రుణాలు ఇస్తున్నామని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. గత రుణాల చెల్లింపుల్లో ఒకటి, రెండు నెలల వ్యత్యాసం ఉన్నా రుణాలు మంజూరు చేస్తున్నామని పేర్కొంటున్నారు. అయితే చిన్న, సన్నకారు రైతులు చాలా మందికి ట్రాక్ రికార్డు ఉండడం లేదు. 2014లో రాష్ట్రవిభజన తర్వాత రాష్ట్రంలో రుణమాఫీ పథకం దశలవారీగా అమలు చేయడంతో పంటరుణాలు పొందిన రైతులందరికీ రుణాల మాఫీకి ఐదేళ్ల సమయం పట్టింది. అదేవిధంగా వడ్డీల భారమూ ఎక్కువైంది.
దీంతో పలువురు చిన్న, సన్నకారు రైతులు వడ్డీలు చెల్లించలేక, రుణాలు రెన్యువల్ కూడా చేయిం చుకోలేకపోయారు. దీంతో ఫెనాల్టీలు కలుపుతూ వచ్చిన బ్యాంకర్లు ఆ రైతుల ఖాతాలను డీఫాల్టర్ కింద, నిరర్థక ఆస్తుల కింద ప్రకటించారు. దీంతో ఇటీవల జరిగిన రుణమాఫీ పథకంలో సైతం ఈ రైతులపేర్లను జాబితాల్లో చేర్చకపోవడంతో వారం తా రుణమాఫీ పథకానికి దూరమయ్యారు. అదే విధంగా ఈఏడాది అమలైన రుణమాఫీ పథకం సైతం విడతల వారీగా కొనసాగడంతో రైతులంతా సకాలంలో వడ్డీగానీ,అసలుగానీ చెల్లించలేదు. దీంతో రుణఖాతాల రెన్యూవల్ నిలిచిపోయింది. గత ఏడాది వరకు ఏటా రుణాలు చెల్లించిన రైతులు సైతం రుణమాఫీ జమయ్యాక బ్యాలెన్స్ ఉంటే చెల్లిద్దామనే ఆలోచనతో వేచి ఉండడంతో వారందరి సిబిల్ స్కోర్ పడి పోయింది.
దీంతో లక్ష లాదిమందిచిన్న,సన్నకారు రైతులు పంటరుణాలు పొందడానికి అనర్హులుగాతేలారు. బంగారం తాక ట్టుపెట్టి తీసుకునే పంట రుణాలకు సైతం సిబిల్ స్కోర్‌పరిగణనలోకి తీసుకుంటుం డడంతో రైతుల్లో కలవరం మొదలైంది.

## ప్రజాస్వామ్యానికి బ్యూరోక్రసీ కీలకం

### సివిల్స్‌లో తెలంగాణ నుంచి అత్యధిక అభ్యర్థులు: డిప్యూటీ సీఎం విక్రమార్క



**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో బ్యూరోక్రసీ పాత్ర కీలకమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సివిల్స్ లో తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ఎంపికవ్వాలనీ సూచించారు. హైదరాబాద్‌లో సోమవారం సింగరేణి ఆధ్వర్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఆయన సివిల్స్ మెయిన్స్‌కు ఎంపికైన 178 మందికి లక్ష రూపాయలు చొప్పున అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ వనరులు అతి ముఖ్యమైనవి, వాటిని సానబట్టి వజ్రాలుగా తయారు చేస్తే సమాజానికి పెద్ద ఎత్తున ఉపయోగపడతారన్నారు. సివిల్స్ సిద్ధమవుతున్న అభ్యర్థులకు అన్ని విధాలుగా సహకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. అభ్యర్థులకు మనోధైర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని చెప్పారు. అలాగే సివిల్స్ ఇంటర్వ్యూకి ఎంపికైన వారికి కూడా లక్ష ఆర్థిక సాయంతో పాటు, ఢిల్లీలో వసతులు కల్పిస్తాం అని హామీ ఇచ్చారు. మొదటి సంవత్సరం 148 మందికి ఆర్థిక సహాయం అందించగా, వీరిలో 10 మంది సివిల్ సర్వీస్ కి ఎంపికయ్యారన్నారు. ప్రజల జీవన స్థితిగతులు మార్చడానికి సివిల్ సర్వీసెస్ ద్వారా అవకాశముంటుందని తెలిపారు. నిబద్ధత సేవలందిస్తే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. రాష్ట్ర, కేంద్ర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో ప్రజలకు చేరవేస్తేనే ఆశించిన లక్ష్యాలు నెరవేరుతాయి అన్నారు. అధికారుల్లో చిత్తశుద్ధి లోపిస్తే ప్రభుత్వ లక్ష్యాలు ఎంత గొప్పగా ఉన్నా ఫలితం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, సింగరేణి సిఎండి బలరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలుచెల్లించలేని స్థితిలో ప్రభుత్వం:ఆర్.కృష్ణయ్య



**హైదరాబాద్ (మెహదీపట్నం), ఆగస్టు 11 ప్రభాత వార్త :** తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు బకాయలు కూడా చెల్లించలేని అసమర్థ పాలన కొనసాగుతుందని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఘాటుగా విమర్శించారు. ఇలాంటి అసమర్థ పాలన ఉన్నా ఒకటే, పోయినా ఒకటే అన్నారు. సోమవారం బిసి విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలని, ప్రైవేటు యూనివర్సిటీలలో బిసి,ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మాసబ్‌ట్యాంక్‌లోని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి భవన్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగిపోయింది. అనంతరం ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణలో 14.లక్షల మంది కళాశాల విద్యార్థుల ఫీజు బకాయిలు ఏకంగా రూ.6.వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పేద విద్యార్థులకు చదువుకునేందుకు ఉపయోగపడే ఈ స్కాలర్‌షిప్ విధానంను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. విద్య రాజ్యాంగబద్దమైన హక్కు అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు లక్షల కోట్ల అప్పులు చేస్తూ, విద్యార్థుల ఉన్నత చదువుల కోసం స్కాలర్‌షిప్ బకాయిల కోసం ఎందుకు అప్పులు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20.నెలలవుతున్నా 20 రూపాయలు కూడా స్కాలర్‌షిప్‌ల కోసం విడుదల చేయలే దన్నారు. బడ్జెట్ లో రూ.5.వేల కోట్లు కేటాయించి ఒక్క రూపాయి కూడా ఇవ్వక పోవడం దారుణమన్నారు. స్కాలర్ షిప్‌లను విడుదల చేయకపోతే లక్షలాది మంది పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అవు తారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సర్కారు స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను మంజూరు చేయాలని, లేనిఎడల రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ ముట్టడిలో విద్యార్థి సంఘం నాయకులు నందగో పాల్, మణికంఠ, శివ, ప్రీతం, నిఖిల్, ధనూష్‌తో పాటు వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కెసిఆర్ కుటుంబం ఏ క్షుద్రపూజలు చేసిందో ఎస్ఎల్‌బిసి కూలింది

### ఆంధ్రప్రదేశ్ తరహాలో తెలంగాణలో అరెస్టులు ఉంటాయనుకోవద్దు: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 11,ప్రభాతవార్త:** కెసిఆర్ ఫామ్‌హౌస్‌లో కూర్చుని క్షుద్రపూజలు చేసినట్టున్నాడని అందుకే ఎస్.ఎల్.బి.సి కూలిపోయిందని రోడ్లుభవనాలు, సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆవేదన చెందారు. సోమవారం సచివాలయంలో విలేఖరులతో చిట్‌చాట్‌లో వెంకటరెడ్డి మాట్లాడుతూ మా జిల్లా మాజీ మంత్రికి షాబాద్‌లో 80 ఎకరాల ఫామ్ హౌస్ ఉందని ఆరోపించారు. బిఆర్ఎస్ అగ్రనేతల బినామీలు ఫోన్ ఎత్తడంలేదని అన్నారు. బిఆర్ఎస్‌లో వాళ్లకు వాళ్లే కొట్టుకుంటున్నారని ఆయన అన్నారు. నేను ఏడుసార్లు ఎన్నికల్లో పోటీచేసి ఆరుసార్లు గెలిచా అని ఆయన వివరించారు. నా అఫిడవిట్ లో ఎలాంటి తప్పులు లేవు. ఆంధ్రప్రదేశ్ రాజకీయం వేరు తెలంగాణలో రాజకీయం వేరు అని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌ను చూసి తెలంగాణలో అరెస్టులు ఉంటాయని అనుకోవద్దు అని ఆయన చెప్పారు. చింతల్ టూ హయత్ నగర్ డబుల్ డెక్కర్ రోడ్డు మంజూరు చేసిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి ధన్యవాదాలు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి 96శాతం భూసేకరణ పూర్తిచేశాముఒక్క రీజినల్ రింగ్ రోడ్డుపైన 20నుంచి 30 మీటింగ్స్ పెట్టామని చెప్పారు.కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు.ఏ పార్టీ వారు అయినా అపాయింట్మెంట్ అడగ్గానే గడ్కరీ ఇస్తున్నారు. గతంలో ఆర్ అండ్ బి మంత్రి ప్రశాంత్ రెడ్డికి ఢిల్లీ ఎక్కడ ఉందో తెలియదు. ప్రశాంత్ రెడ్డికి అధికారులు తెలియదు ఎవరూ తెలియదుసెక్రటేరియట్ కట్టి రూ.350 కోట్లు బకాయిలు మా మీద పెట్టారు.32 జిల్లాల్లో కలెక్టర్ ఆఫీసులు కట్టామని బిఆర్ఎస్ గొప్పలు చెప్తుంది.
32 కలెక్టర్ ఆఫీసుల నిర్మాణానికి చేసిన అప్పులు ఇప్పుడు క్లియర్ చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ ను విశ్వనగరం చేశామని కెటిఆర్ గొప్పలు చెప్పుకుంటున్నారుకానీ ఉప్పల్ నుంచి నారపల్లి రోడ్డు 8కిలోమీటర్లు 2017 నుంచి ఇప్పటివరకు పూర్తికాలేదని అపహాస్యం చేశారు.

## ఫసల్ బీమాకు రూ.3,200 కోట్లు విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా రైతుల ఖాతాల్లోకి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద నిధులను కేంద్రం విడుదల చేసింది. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివారజ్ చౌహాన్ దీనికి సంబంధించిన నిధులను సోమవారం విడుదల చేశారు. ఈ సారి మొత్తం రూ.3,200 కోట్లు 30 లక్షల మంది రైతులకు జమ చేస్తోంది. ఈపథకంలో అతిపెద్ద లబ్ధిదారులు మధ్యప్రదేశ్ రైతులే ఉన్నారు. వారికీ రూ.1,156 కోట్లు జమ చేసింది. అలాగే రాజస్థాన్ రైతులకు రూ.1,121 కోట్లు, ఛత్తీస్‌గఢ్ రైతులకు రూ.150 కోట్ల నిధులు విడుదలయ్యాయి. మిగతా రాష్ట్రాల రైతులకు కలిపి రూ.773 కోట్లు విడుదల చేసింది. కాగా వర్షాభావం, వరదలు, తుఫానులు, కరువు, తెగుళ్ల వంటి కారణాలతో పంటలు నష్టపోయినప్పుడు ఈ బీమా వర్తిస్తుంది. అంతేకాదు, పంట కోయగానే పొలంలో ఆరబెడుతున్న సమయంలో జరిగిన నష్టానికి కూడా ఈ పథకం రక్షణ ఇస్తుంది. అధికారులు నష్టాన్ని అంచనా వేసి, 15 రోజులలోపే క్లెయిమ్ మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. ఇక 2016లో కేంద్ర ప్రభుత్వం ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజనను ప్రారంభించింది. ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలు వంటి కారణాల వల్ల పంటలు దెబ్బతిన్నప్పుడు రైతులను ఆదుకోవడమే దీని ప్రధాన ఉద్దేశ్యం. ఈ పథకంలో రైతులు చెల్లించాల్సిన ప్రీమియం చాలా తక్కువగా ఉంటుంది. ఖరీఫ్ పంటలకు కేవలం రూ.2, రబీ పంటలకు రూ.1.5 , వాణిజ్య పంటలకు రూ.5 మాత్రమే. మిగతా ప్రీమియం మొత్తాన్ని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం సమానంగా భరిస్తాయి. దీని వల్ల రైతులపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గుతుంది.

## 14 నుండి ఖనిజ బ్లాకుల వేలం

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** తెలంగాణలో ఖనిజాల బ్లాక్‌ల క్వారీ లీజుల మంజూరుకు రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖ రెండో విడత వేలానికి ఏర్పాట్లు చేస్తోంది. రెండో విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 34 చిన్న తరహా ఖనిజాల బ్లాక్‌ల లీజుకు వేలం జరగనుంది. ఈ నెల 14 నుండి 22వ తేదీ వరకూ ఈ రెండో విడత వేలం జరగనున్నాయి. వేలం ప్రక్రియ ఈ నెల 25వ తేదీ నాటికి పూర్తవుతుందని గనులు, భూగర్భ శాఖ ప్రకటించింది. దీనికి సంబంధించి ఇప్పటికే గత నెల 17వ తేదీన నోటిఫికేషన్ సైతం విడుదల చేసింది. కాగా ఈ ఏడాది జరిగిన తొలివిడ వేలంలో దాదాపు 187.5 ఎకరాల విస్తీర్ణంలోని 256 ఖనిజాల బ్లాక్‌లను వేలం వేసింది. ఇందులో 19 బ్లాక్‌ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి 56 కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరింది.

# బియ్యం సేకరణకు ఒప్పుకోని ఎఫ్‌సిఐ

### గోదాములు ఖాళీగాలేవన్న సాకుతో తిప్పిపంపుతున్న సిఎంఆర్ బియ్యం

**హైదరాబాద్, ఆగస్టు 11,ప్రభాతవార్త:**భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) తెలంగాణలో బియ్యం సేకరణకు మోకాలడ్డుపెడుతోంది. రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన కస్టం మిల్లింగ్ రైస్ దిగుమతికి గోదాములు ఖాళీలేవని అధికారులు నిరాకరిస్తున్నారు.ప్రభుత్వానికి మిల్లర్లు ఇవ్వాల్సిన సిఎంఆర్ బియ్యం ఇచ్చేందుకు దిగుమతి కావటం లేదు. మిల్లుల ఆవరణలో ధాన్యం ఎక్కువ రోజులు నిల్వ ఉంటే నాణ్యత తగ్గుతుంది. నిల్వలు వెనక్కి తీసుకోవాలని అధికారులపై మిల్లర్లు ఇప్పుడు ఒత్తిడి పెంచుతున్నారు. లేదా వెంటనే బియ్యం దిగుమతి చేసుకోవాలి. ఎఫ్‌సిఐ తెలంగాణలో తన సొంత గోదాములతోపాటు ఎస్‌డబ్ల్యుసి,సెంట్రల్ వేర్‌హౌజ్‌గిడ్డంగులు ఇతర ప్రైవేటు అద్దెగిడ్డంగుల్లో సుమారు ఇప్పటికే 22లక్షలమెట్రిక్‌టన్నుల ధాన్యం నిల్వ చేశామని ఇక తెలంగాణలో మిల్లర్ల నుంచి ధాన్యం కొనుగోలు చేయలేమని చేతులు ఎత్తేయడంతో రాష్ట్రవ్యాప్తంగా మిల్లర్లు, రాష్ట్రప్రభుత్వం గగ్గోలు పడుతోన్నది. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న రైస్‌మిల్లుల్లో, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని పౌరసరఫరాల సంస్థ గోదాములు బియ్యం బస్తాలతో పూర్తిగా నిండిపోయాయి. ఎఫ్‌సిఐ తెలంగాణ బాయిల్డ్ రైస్‌ను సేకరించకుండా ఉండటానికే ఇక్కడి గోదాముల్లో నిండిన స్టాక్‌ను ఇతర ప్రాంతాలకు తరలించడంలేదని కొంత మంది రైస్‌మిల్లర్లు ఆరోపిస్తున్నారు. కేంద్రప్రభుత్వరంగ సంస్థ ఎఫ్‌సిఐ సిఎంఆర్ బియ్యం సేకరణ చేయకుండా ఉండేందుకు మే31తో ముగి సిన గడువును ఉద్దేశ్యపూర్వకంగా పెంచడంలేదని తెలుస్తోంది. గత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి గడచిన మే 31వ తేదీతో సిఎంఆర్ బియ్యం అప్పగించే గడువు ముగి సింది. ఇంకా మిల్లర్లు రాష్ట్రవ్యాప్తంగా 43 శాతం ఖరీఫ్ బియ్యం అప్పగించాలి. కేంద్రం ఇప్పటివరకు గడువు పొడిగించలేదు. దీంతో గత ఖరీఫ్ సీజన్ కు సంబం ధించిన బియ్యం దిగుమతి చేసుకునే అవకాశం లేదు. ఇక రబీకి సంబంధించిన బియ్యం అప్పగించేందుకు మిల్లర్లు సిద్ధంగా ఉన్నా గోదాములు ఖాళీ లేవు. ఎఫ్‌సిఐకి తెలంగాణ వ్యాప్తంగా ఆరు నుంచి ఏడు లక్షల మె.ట ఆహార ఉత్పత్తులను నిల్వచేసే సామర్థ్యం కలిగిన సొంత గిడ్డంగులు పరిమితమైన స్థాయిలోనే ఉన్నాయి. నిజామా బాద్ జిల్లా డిచ్‌పల్లిలో పదివేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గిడ్డంగి ఉంది. మిర్యాలగూడలో 90వేల మె.టన్నులు, నల్లగొడలలో 60వేల మె.ట. చర్లపల్లిలో లక్షా 25వేలమె.ట. నసత్‌నగర్‌లో 65వేలమె.ట, వరంగల్‌లో 1,10,000 మె.ట, జమ్మికుంటలో 62వేలమె.ట, పెద్దపల్లిలో 16వేలమె.ట. మంచిర్యాలలో 30వేల మె.ట సామర్థ్యం కలిగిన సొంత గిడ్డంగులు ఉన్నాయి. సొంతగిడ్డంగులతో పాటు అద్దెగిడ్డంగులలో రాష్ట్రవాప్తంగా సరుకు నింపి ఉంచారు. ఆ సరుకు ఉండగా మేం వేరే సరుకు తీసుకోమని ఎఫ్‌సిఐ అధికారులు పంపుతున్నారు. మిల్లర్లు మాత్రం ఎఫ్‌సిఐ ప్రతి నిల్వలను లాట్లుగా చేసి నిల్వచేస్తారని ఒక్కోలాటులో రెండు నుంచి మూడు ఎస్‌కెల బియ్యం ఖాళీలు ఉన్నప్పటికి లాట్లు అన్ని నిండి ఉన్నాయని చెబుతున్నారని ఆరోపిస్తున్నారు. ఆరు ఎస్‌కెల బియ్యం నిల్వ చేస్తే ఒక లాటుగా చూపుతారు. ఎస్‌కెకు 290మె.ట బియ్యం ఉంటాయి. బాయిల్డ్ రైస్‌ను తెలంగాణ నుంచి సేకరణ చేయవద్దనే ఇక్కడి సరుకు పొరుగు రాష్ట్రాలకు పంపడంలేదని తెలుస్తోంది. అదే విధంగా మహారాష్ట్ర,కర్ణాటక, చత్తీస్‌గడ్‌లో తమిళనాడు,కేరళలో వరిపంట దిగుబడి పెరడంతో తెలంగాణ బాయిల్డ్‌రైస్‌కు దేశంలో డిమాండ్ తగ్గింది. దీనితో సిఎంఆర్ బియ్యం సేకరణ గడువు ముగిసినా మళ్లీ పెంచకుండా బియ్యం తీసుకోకుండా మోకాలడ్డు పెడుతున్నారని వ్యాపారులు అంటున్నారు.



ఆట

# ప్రపంచ క్రీడల్లో.. స్వర్ణ పోరుకు నమ్రుతా

## భారత్‌కు తొలి వుషు పతకం ఖాయం




**న్యూఢిల్లీ:** ప్రపంచ క్రీడలు-2025లో మహిళల సాండా 52 కిలోల విభాగంలో భారత్‌కు చెందిన నమ్రతా బాత్రా ఫైనల్‌కు చేరుకుని చరిత్ర సృష్టించింది. చైనాలోని చెంగ్డులో సోమవారం జరిగిన టోర్నీలో నమ్రత ఫిలిప్పీన్స్‌కు చెందిన క్రిజాన్ ఫెయిత్ కొల్లాడోను 2-0 తేడాతో ఓడించి, వుషు క్రీడలో భారతదేశానికి తొలి ప్రపంచ క్రీడల పతకాన్ని ఖాయం చేసింది. ఈ విజయంతో, నమ్రత కనీసం ఒక రజతం అయినా గెలుచుకుంటుంది. ఫైనల్స్‌కు చేరుకోవడంతో మంగళవారం స్వర్ణం కోసం పోరాడుతుంది. ఆమె ఫైనల్లో పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనాకు చెందిన మెంగ్యూ చెన్‌తో తలపడనుంది. గత నెలలో జరిగిన మాస్కో స్టార్ ఇంటర్నేషనల్ వుషు ఛాంపియన్‌షిప్‌లో నమ్రతా బాత్రా స్వర్ణం సాధించింది. అంతకు ముందు పురుషుల కాంపౌండ్ ఆర్చరీ ఈవెంట్‌లో రిషబ్ యాదవ్ కాంస్యం సాధించి, ఈ క్రీడల్లో భారతదేశానికి తొలి వ్యక్తిగత పతకం సాధించాడు.



# రోహిత్, కోహ్లీకి బిగ్ షాక్

## వన్డే భవిష్యత్ ప్రశ్నార్థకం

## ప్రపంచకప్‌కు కండిషన్లు అప్లై

**న్యూఢిల్లీ:** టీమ్‌ఇండియా క్రికెట్‌దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్, టీ20 ఫార్మాట్లకు రిటైర్మెంట్ ఇచ్చినతర్వాత వారిద్దరూ వన్డేల్లో భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. వన్డే ప్రపంచ కప్‌లో ఆడదామని ఎదురు చూస్తున్న రోహిత్, కోహ్లీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) మరో షాక్‌ఇచ్చింది. 2027 ప్రపంచకప్ ఆడాలంటే రోహిత్,కోహ్లీ తప్పకుండా దేశవాళీక్రికెట్ ఆడాలని షరతు పెట్టినట్లు తెలుస్తోంది. వన్డే జట్టులో తామిద్దరూ ఆడాలంటే తప్పనిసరిగా దేశవాళీ క్రికెట్ ఆడాలంటూ సెలక్టర్లు సూచించినట్లు సమాచారం. 2025 డిసెంబర్‌లో ప్రారంభం కానున్న విజయ్ హజారే ట్రోఫీ(దేశవాళీవన్డేటోర్నీ)లో కోహ్లీ, రోహిత్ తప్పకపాల్గొనాలి. ఈటోర్నీలో ఆడకపోతే టీమ్‌ఇండియాలోకి రావడానికి అవకాశాలు మూసుకుపోయినట్లే.ఇప్పటికే వీరిద్దరూ టెస్టులు, టీ20లకు దూరమవ్వడం వల్ల మ్యాచ్ ప్రాక్టీస్ గణనీయంగా తగ్గనుంది. ఈ క్రమంలో వారిద్దరి ఫిట్‌నెస్, ఫామ్‌ను అంచనా కోసం దేశవాళీ క్రికెట్ తప్పనిసరి అని సెలక్టర్లు భావిస్తున్నారు. ఇటీవలే టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్‌లో ఒకరు మాట్లాడుతూ "2027 వరల్డ్ కప్ కోసం మేము రూపొందిస్తున్న ప్రణాళికల్లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేరు" అని వ్యాఖ్యానించారు. అయితే ఇటీవలే జరిగిన ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ పాల్గొనేందుకు సిద్ధమైనా, వారిద్దరినీ జట్టులో నుంచి తప్పిస్తున్నట్లు సెలక్టర్లు ముందే తెలియజేసిన తరుణంలో వారిద్దరూ టెస్టులనుంచి తప్పుకోవాల్సి వచ్చింది.తాజాగా టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ విజయవంతం అవ్వడం, జట్టులో కుర్రాళ్లు నిలకడగా రాణిస్తుండటంతో వన్డేటీమ్‌లోనూ మార్పులకు ఇదే కీలకమైన సమయమని సెలక్టర్లు నమ్ముతున్నారు.గిల్‌ను భవిష్యత్తులో అన్ని ఫార్మాట్లకు సారథిగా చేయాలనే ఆలోచన కూడాఉన్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఆస్ట్రేలియాతో జరగనున్న వన్డే సిరీస్ కోహ్లీకి, రోహిత్‌కి చివరిది కానున్నట్లు అంచనా. ఈ క్రమంలో వారు దేశవాళీ క్రికెట్‌కు తిరిగి రావడం అసాధ్యమనేది స్పష్టమవుతోంది.

# హండ్రెడ్ లీగ్‌లో సన్‌రైజర్స్ గ్రూప్ సూపర్ చార్జర్స్ ఓటమి

## 5 వికెట్లు తేడాతో ట్రెండ్ రాకెట్స్ విజయం

**న్యూఢిల్లీ:** పురుషుల హండ్రెడ్ లీగ్-2025లో కావ్యా మారన్ యాజమాన్యంలోని సన్‌రైజర్స్ హైదరాబాద్ గ్రూప్‌కు చెందిన నార్తన్ సూపర్ ఛార్జర్స్ తొలి ఓటమిని ఎదుర్కొంది. ట్రెంట్ రాకెట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్లు తేడాతో సూపర్ ఛార్జర్స్ పరాజయం పాలైంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సూపర్ ఛార్జర్స్ నిర్ణీత 100 బంతుల్లో 9 వికెట్లు నష్టానికి 124 పరుగులు మాత్రమే చేసింది. కెప్టెన్ హ్యారీ బ్రూక్ (45), గ్రహం క్లార్క్ (36) ఓ మోస్తరు స్కోర్లు చేయగా, మిగలిన ఆటగాళ్లలో మాథ్యూ పాట్స్ (12 నాటౌట్), మొహమ్మద్ అమిర్ (11 నాటౌట్) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. జాక్ క్రాలే (2), డేవిడ్ మలాన్ (4), మైఖేల్ పెప్పర్ (6), డాన్ లారెన్స్ (2), ఇమాద్ వసీం (0), టామ్ లాస్ (4), ఆదిల్ రషీద్ (0) దారుణంగా విఫలమయ్యారు. ట్రెంట్ రాకెట్స్ బౌలర్లలో అకీల్ హొసేన్, సామ్ కుక్, రెహాన్ అహ్మద్, మార్కస్ స్టోయినిస్ తలో 2 వికెట్లు తీయగా, ఫెర్గ్యూసన్ ఒక వికెట్ దక్కించుకున్నాడు. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనకు దిగిన రాకెట్స్ 96 బంతుల్లో 5 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. టామ్ బాంటన్ (37), రెహాన్ అహ్మద్ (31)తో రాణించి రాకెట్స్‌ను గెలిపించారు. మిగిలన ఆటగాళ్లలో జో రూట్ 20, మ్యాక్స్ హోల్డన్ 8, మార్కస్ స్టోయినిస్ 8 (నాటౌట్), ఆడమ్ హోస్ 5 (నాటౌట్) పరుగులు చేశారు. ఇక సూపర్ ఛార్జర్స్ బౌలర్లలో ఇమాద్ వసీం 3, ఆదిల్ రషీద్ 2 వికెట్లు తీశారు.



# ఆసియా రగ్బీ ఛాంపియన్‌షిప్‌లో.. భారత్‌కు కాంస్య పతకం

## ఆరో స్థానంలో పురుషుల జట్టు

**న్యూఢిల్లీ:** అండర్20 ఆసియా రగ్బీ ఛాంపియన్‌షిప్‌లో భారత మహిళలు కాంస్య పతకం గెలుచుకున్నారు. పురుషుల విభాగం అండర్ 20లో భారత జట్టు ఆరో స్థానంలో నిలిచింది. రాజ్‌గిర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన కాంస్య పతక పోరులో భూమిక శుక్లా నేతృత్వంలోని భారత మహిళల జట్టు 12-5 తేడాతో ఉజ్బెకిస్తాన్‌ను ఓడించింది. సెమీఫైనల్లో చైనా చేతిలో 7-28 తేడాతో ఓడిపోయిన భారత్, కాంస్య పతక పోరులోకి అడుగుపెట్టింది. అంతకుముందు, భారత మహిళల జట్టు మూడు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు, ఒక ఓటమితో పూల్ డిలో రెండవ స్థానంలో నిలిచింది. కజకిస్తాన్ (17-10), యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (31-7) లను ఓడించారు. అదే సమయంలో పూల్ మ్యాచ్‌లలో హాంకాంగ్ చేతిలో 7-31 తేడాతో ఓడిపోయారు.



టోర్నమెంట్‌లో భారతదేశం తరపున స్టార్ ప్లేయర్‌గా కెప్టెన్ శుక్లా నిలిచింది. కాగా భారత పురుషుల జట్టు ఈ పోటీలో ఆరో స్థానంలో నిలిచింది. ఐదవ స్థానం కోసం జరిగిన ప్లేఆఫ్‌లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ చేతిలో 19-21 తేడాతో ఓడిపోయింది. అంతకుముందు ఐదవ, ఎనిమిదవ స్థానం వర్గీకరణ మ్యాచ్‌లో కజకిస్తాన్‌ను 24-19 తేడాతో ఓడించి ఐదవ స్థానం కోసం పోరాడే హక్కులను పొందారు. సుమిత్ కుమార్ రాయ్ నేతృత్వంలోని భారత పురుషుల జట్టు మూడు మ్యాచ్‌ల్లో ఒకే ఒక్క విజయం, రెండు ఓటములతో పూల్ ఎ లో మూడవ స్థానంలో నిలిచింది. టోర్నమెంట్‌లో నాలుగు ప్రయత్నాలు చేసిన గోల్డాన్ కుమార్ భారతదేశం తరపున అత్యుత్తమ ప్రదర్శనకారుడిగా నిలిచాడు.

# పాకిస్థాన్‌కు పరాభవం

## 5 వికెట్లు తేడాతో వెస్టిండీస్ విక్టరీ

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌తో జరిగిన రెండో వన్డేలో వెస్టిండీస్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించి సిరీస్‌ను సమం చేసింది. ట్రినిడాడ్‌లో సోమవారం జరిగిన రెండవ వన్డే మ్యాచ్ వర్షం కారణంగా కుదించబడింది. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ పాక్‌ను ఓడించి, మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో సమం చేశారు. తొలి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 33.2 ఓవర్లలో 184/5 స్కోరు చేసింది. వర్షం అంతరాయంతో పాక్ ఇన్నింగ్స్ 37 ఓవర్లలో 171/7తో ముగిసిన తర్వాత, డర్క్‌వర్త్ లూయిస్ సెర్న్ పద్ధతి ప్రకారం ఆతిథ్య జట్టు 35 ఓవర్లలో 181 పరుగుల సవరించిన లక్ష్యాన్ని ఛేదించాల్సి వచ్చింది. కుడిచేతి వాటం ఫాస్ట్ బౌలర్ జేడెన్ సీల్స్ ఏడు ఓవర్లలో 3/23 వికెట్లు తీసుకున్నాడు. 18 ఓవర్ల తర్వాత 101-3తో ఉన్న వెస్టిండీస్ 24 ఓవర్లలో 111-5కి పడిపోయింది. రూథర్‌ఫోర్డ్ 33 బంతుల్లో మూడు సిక్సర్లు, నాలుగు ఫోర్లతో 45 పరుగులు చేశాడు. చేజ్, గ్రీవ్స్ (31 బంతుల్లో 26) ఆరో వికెట్‌కు 77 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. కాగా వెస్టిండీస్ ముందుగా బౌలింగ్ ఎంచుకోగా హసన్ నవాజ్ పాకిస్తాన్ తరఫున కీలక పాత్ర పోషించాడు. వన్డే ఓపెనర్‌లో 63 పరుగులతో అజేయంగా నిలిచిన తర్వాత 30 బంతుల్లో 36 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అంతకు ముందు హసన్ ఇన్నింగ్స్‌లో 3 సిక్సర్లు ఉన్నాయి. వాటిలో 2 వర్షం తర్వాత పాక్ ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో ఉన్నాయి. హుస్సేన్ 32 బంతుల్లో 31 పరుగులు చేశాడు. కానీ మిగిలిన పాక్ బ్యాటర్లు విఫలమయ్యారు. కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ 38 బంతుల్లో 16 పరుగులు చేసి గుడకేష్ మోటీ చేతిలో ఎల్‌బిడబ్ల్యుగా చిక్కుకున్నాడు. అంతకు ముందు జరిగిన తొలి వన్డేలో పాకిస్తాన్ ఐదు వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను ఓడించింది.




## వాణిజ్యం

# భారతీయ కరెన్సీల్లోనే అంతర్జాతీయ చెల్లింపులు!

## సర్క్యులర్ జారీచేసిన రిజర్వు బ్యాంకు

**ముంబయి, ఆగస్టు 11:** డాలర్‌ను బలహీనపరిస్తే ఉపేక్షించదిలేదంటూ ట్రంప్ హెచ్చరికలు చేస్తున్న వేళ ఆర్‌బిఐ కీలక నిర్ణయం ప్రకటించింది. అంతర్జాతీయ వాణిజ్య లావాదేవీల్లో భారతీయ కరెన్సీల్లోనే చెల్లింపులు ప్రోత్సహించేందుకు తమ ముందస్తు అనుమతి లేకుండానే భారత అధీకృత బ్యాంకులు విదేశా బ్యాంకుల్లో స్పెషల్‌రూపీ వ్రాస్టో ఖాతాలను ప్రారంభించవచ్చని ప్రకటించింది. ఇందుకు సంబంధించి సర్క్యులర్‌కూడా జారీచేసింది.



రూపాయి కరెన్సీలో వాణిజ్యలావాదేవీల సెటిల్మెంట్‌ను వేగవంతంచేసేందుకు ఆర్‌బిఐ ఈ ఆదేశాలు జారీచేసింది. ఈ అంశంపై గతంలో జారీచేసిన మార్గదర్శకాలకు తాజా ఆదేశాలు పొడిగింపు అని వెల్లడించింది. ఆర్‌బిఐ తాజా మార్గదర్శకాలప్రకారం ఇకపై ఎగుమతి దిగుమతులకు చెల్లింపులను రూపాయిల్లోచేయడం సులువవుతుంది. దేశాలమధ్య కరెన్సీ ఎక్ఛేంజి రేటు మార్కెట్ ఫరిస్థితులను అనుసరించి నిర్ణయిస్తారు. గతంలో బ్యాంకులు ఆర్‌బిఐనుంచి ముందుగా అనుమతులు తీసుకున్నాకే వాస్ట్రో ఖాతాలు ప్రారంభించాల్సి వచ్చేది. ట్రంప్ సుంకాల నేపథ్యంలో ఈవిధానాన్ని ఆర్బీఐ ఇపుడు సవరించింది. చైనా రష్యాలు ఇప్పటికే తమ దేశ కరెన్సీలతో వాణిజ్య లావాదేవీలుచేస్తున్నాయి. బ్రిక్స్ కూటమి దేశాలకోసం ఒక ఉమ్మడి కరెన్సీ ఏర్పాటుకు కూడా ప్రయత్నాలు చేస్తున్నారు. వీటిపైనే ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. బ్రిక్స్ ప్రత్యేకకరెన్సీ తెస్తే ఆదేశాల దిగుమతులపై 100శాతం సుంకాలు విధిస్తామని ట్రంప ప్రకటించారు. రష్యాచమురు కొంటున్నదని భారత్‌పై ఏకంగా సుంకాలను 50శాతానికి పెంచినసంగతి తెలిసిందే.



# కనీస నిల్వలపై బ్యాంకులదే విచక్షణాధికారం

## ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా

**ముంబయి, ఆగస్టు 11:** బ్యాంకు ఖాతాల్లోని కనీస నిల్వల అంశంపై రిజర్వుబ్యాంక్ గవర్నర్‌సంజయ్ మల్హోత్రా స్పందించారు. కనీస నిల్వ ఎంత ఉండాలనేది పూర్తిగా బ్యాంకుల నిర్ణయమని చెప్పారు. ఆర్బీఐ నియంత్రణ ఏదీ ఉండదని అన్నారు. కనిసనిల్వ పరిమితిని ఐసిఐసిఐబ్యాంకు గరిష్టంగా 50 వేలకు పెంచిన సంగతి తెలిసిందే.

దీనిపై విమర్శలు వ్యక్తం అవుతున్నవేళ గుజరాత్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆర్బీఐ గవర్నర్ కనీస సగటు బ్యాలెన్స్ ఎంత ఉండాలి అనేది ఆర్‌బిఐ బ్యాంకులకే వదిలేసిందన్నారు.

కొన్ని బ్యాంకులు రూ.10వేలు నిర్ణయిస్తే మరికొన్ని రూ.2వేలు కొన్ని కనీస నిల్వ నిబంధనను ఎత్తివేసాయన్నారు. ఈ అంశం ఆర్బీఐ పరిధిలోనికి రాదని సంజయ్‌మల్హోత్రా తెలిపారు. పదుపు ఖాతాల్లో కనీస నిల్వ లేనిపక్షంలో విధిస్తున్న అపరాథరుసుమును ఇటీవల కొన్ని బ్యాంకులు తొలగించాయి. ఐసిఐసిఐబ్యాంక్ మాత్రం అందుకు భిన్నంగా ఖాతాదార్లకు షాకిచ్చింది. సేవింగ్స్ ఖాతాల్లో కనీస నిల్వమొత్తం భారీగాపెంచేసింది. 2025 ఆగస్టు 1 తర్వాత ఖాతా తెరిచినవారికే ఇది వర్తించనున్నది. మెట్రో అర్బన్ ప్రాంతాల్లో ఖాతాదారులు కనీసం రూ.50వేలు నిల్వ ఉంచాలి. గతంలో ఈ మొత్తం రూ.10వేలుగా ఉండేది.

ఇపుడు ఐదురెట్లుపెంచింది. సెమీ అర్బన్ ఖాతాదార్ల కనీస నిల్వమొత్తం రూ.5వేలనుంచి రూ.25వేలు, గ్రామీణ ఖాతాదారులకు రూ.2500 నుంచి రూ.10వేలవరకూ సవరించింది. కనీస నిల్వలేనిపక్షంలో ఛార్జీలు నిల్వకు ఎంత తక్కువ మొత్తం ఉంటుందో దానిపై ఆరుశాతం లేదా రూ.500 ఏది తక్కువయితే అది చెల్లించాలని ఐసిఐసిఐ బ్యాంకుప్రకటించింది.


# నోయిడాలో టెస్లా రెండో షోరూమ్!




**న్యూఢిల్లీ,ఆగస్టు 11:** అమెరికాకుచెందిన ఎలక్ట్రిక్‌కార్ల తయారీసంస్థ టెస్లా భారత్‌లోమరో షోరూం తెరిచింది. దేశరాజధాని ఢిల్లీలోని ఏరోసిటీ, వరల్డ్‌మార్క్2లో తన రెండోషోరూమ్ సోమవారం ప్రారంభించింది. 8200 చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్తషోరూమ్‌నుఅ ందుబాటులోకి తెచ్చారు. ఈ షోరూమ్‌కు సమీపంలోనే విమానాశ్రయం,రాయబార కార్యాలయాలు, కార్పొరేట్ ఆఫీసులు ఉండటంతో ఎక్కువమంది కస్టమర్లకు చేరువకావచ్చని కంపెనీ అంచనావేస్తోంది. కస్టమలర్లకు అనుకూలమైన ప్రదేశంలో ఉండటంవల్ల టేస్లాబేస్‌మెంట్ పార్కింగ్‌లో నాలుగు వి4 సూపర్‌ఛార్జర్లను ఏర్పాటుచేసింది. సాకేత్ నోయిడా ఆరిజన్ తదితర ప్రాంతాల్లో ఈసూరన ఛఛాజర్ల ఏర్పాటుకు యోచిస్తోంది. ముంబయిలో తొలిషోరూమ్ షురూచేసిన టెస్లా మొదటిసూపర్ ఛార్జర్‌స్టేషన్‌కూడా ప్రారంభించింది. హైదరాబాద్;పూణె, చెన్నై, బెంగళూరు, అహ్మదాబాద్, జైపూర్ వంటి ఎనిమిది నగరాల్లోను ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను విస్తరిస్తుంది. వి4 సూపర్‌ఛార్జర్ అనేది డీసి ఛార్జింగ్ సదుపాయంతో వస్తుంది. ఇక్కడ కారుకు ఛార్జింగ్‌చేయడానికి కిలోవాట్‌కు రూ.24 వసూలుచేస్తారు. 11 కిలోవాట్‌స్పీడ్ ఉన్న ఏసీ చార్జింగ్‌కు కిలోవాట్‌ధర రూ.11గా నిర్ణయించారు. ఈ వి4 సూపర్‌ఛార్జర్ కొత్తగా లాంచ్‌చేసిన టెస్లా మోడల్ వైకారుకు కేవలం 15నిమిషాలపాటుఛార్జిచేస్తే 267 కిలోమీటర్లు వెళ్లవచ్చు. రెండు వేరియంట్లు భారత్ మార్కెట్‌కు తెచ్చిన టెస్లా ప్రారంభ ధర 59.89 లక్షలు, లాంగ్‌రేంజ్ మోడల్‌ధర రూ.67.89 లక్షలుగా కంపెనీ వెల్లడించింది. ఒక్కసారి ఛార్జింగ్‌చేస్తే 500 నుంచి 600 కిలోమీటర్లవరకూ వెళ్లేవీలుంటుంది.


# చైనాచిప్స్ ఎగుమతుల్లో అమెరికాకు లాభాల వాటా!

## ఎన్విడియా, ఎఎండి కంపెనీలతో అమెరికా ఒప్పందం



**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** అమెరికానుంచి చైనాకు అత్యాధునిక కంప్యూటర్‌చిప్‌లను ఎగుమతిచేసే పరంగా మరో ముందుడుగువేసింది.చైనా విక్రయాలపై తమకు వచ్చే లాభాల్లో ట్రంప్ సర్కారుకు వాటా చెల్లించేందుకు అమెరికన్ చిప్ కంపెనీలు ఎన్విడియా, ఎఎండిలు అంగీకరించాయి. దీనితో చిప్ ఎగుమతులు మళ్లీ ప్రారంభం అవుతునానయి. భనరదతా కారణాలుచూపిస్తూ చిప్ ఎగుమతులు అమెరికా నిలిపివేసింది. ప్రతిగా చైనా అరుదైన ఖణిజాల ఎగుమతులపై ఆంక్షలు విధించింది. ఈక్రమంలో లాభాల్లో వాటాతీసుకుని చిప్‌ల ఎగుమతికి అమెరికాప్రభుత్వం అంగీకరించింది. చైనాకు అత్యాధునిక చిప్‌లను ఎగుమతిచేయడంపై అమెరికా బైడెన్ హయాంలో ఆంక్షలు విధించింది.చైనా మార్కెట్‌కోసం ఎన్విడియా అత్యాధునికి హెచ్20 చిప్‌లు రూపొందించింది. ట్రంప్ వచ్చాక వాటిపైనా ఆంక్షలు విధించడంవల్ల ఎగుమతులు నిలిపివేసారు. దీనితోచైనాలో ఎన్విడియా విక్రయించే హెచ్20 ఎఐచిప్స్ ఎఎండి విక్రయించే ఎంఐ 308 చిప్స్‌పై వచ్చేలాభాల్లో 15శాతం వాటాను అమెరికాకు చెల్లించేందుకు అంగీకరించాయి. చైనాకు చిప్‌లు ఎగుమతిచేసేందుక లైసెన్స్‌పొందిన ఉత్పత్తులకు మాత్రమే లాభాల్లో వాటాచెల్లించేవిధంగా ఇరుకంపెనీలు ఒప్పందంచేసాయి. రెండు కంపెనీలు తమ సేల్‌రికార్డులుభద్రపరచడంతోపాటు వాటిని అమెరికా అధికారులకు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ మొత్తం చిప్ రీసెర్చి టెక్నాలజీ సెక్యూరిటీకి వినియోగిస్తారు. అత్యాదునికచిప్‌లను చైనా మిలిటరీ అవసరాలకు వినియోగిస్తుందన్న భయం అమెరికాను వెంటాడుతోంది. అందుకే ఆంక్షలు విధించింది. మరోవైపు రెండుదేశాలమధ్య ట్యారిఫ్ వార్‌కు 90 రోజులు బ్రేక్ పడింది. అరుదైన ఖనిజాల ఎగుమతులపై చైనా ఆంక్షలు సడలించగాచిప్ ఎగుమతులకు ట్రంప్ సర్కారు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

# భారీ లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ



**ముంబయి, ఆగస్టు 11:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిసాయి. పిఎస్‌యు బ్యాంకులు, ఆటో, రియాల్టీ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, రిలయన్స్, ఎస్‌బిఐ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 750కిపైగా పాయింట్లు లాభపడగా నిఫ్టీ 200 పాయింట్ల లాభంతో మళ్లీ 25,550 ఎగువన ట్రేడింగ్ నిలిపివేసింది. సెన్సెక్స్ ఉదయం 79,885.36 పాయింట్లవద్ద స్వల్పలాభాల్లోప్రారంభం కాగా క్రమంగా భారీ లాభాల్లోకి మళ్లింది. ఇంట్రాడేలో 80,636.05 పాయింట్లవద్ద గరిష్టాన్ని తాకిన సూచీ చివరికి 746.29 పాయింట్ల లాభంతో 80,604.08వద్ద ముగిసింది. నిఫ్టీ 221.75 పాయింట్ల లాభంతో 24,585.05 వద్ద స్థిరపడింది. డాలరుతోరూపాయి మారకం విలువ 87.66గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో భెల్, భారతీయ ఎయిర్‌టెల్, మారుసుజుకి షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లు లాభాల్లోముగిసాయి. టాటా మోటార్స్, ఎటెర్నల్, ట్రెంట్ ఎస్‌బిఐ అల్ట్రాటెక్‌సిమెంట్‌షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్‌క్రూడ్ మ్యారెల్ 66 డాలర్లవద్ద ట్రేడ్ అవుతుండగా బంగారం ఔన్స్ 3362.26 డాలర్లవద్దకొనసాగింది.

# రూ.18వేల కోట్ల ఎఫ్‌పిఐల విత్‌డ్రా!

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** అమెరికా భారత్ వాణిజ్య ఉద్రిక్తతలు ఈక్విటీలపై ప్రభావంపడుతున్నాయి. కార్పొరేట్‌ఫలితాలుకూడా నిరాశకలిగిస్తున్నాయి. తొలిత్రైమాసికంలో కంపెనీలు పరిస్థితి అంతంతమాత్రంగానే ఉంది. ఫారెక్స్ మార్కెట్‌లోరూపాయి క్షీణించడం వంటి పరిణామాలు విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లను నిధుల విత్‌డ్రాకు పురిగొలుపుతోంది. ఫలితంగా ఎఫ్‌పిఐలు ఆగస్టునెలలో ఇప్పటివరకూ అంటే కేవలం ఆరుట్రేడింగ్ సెషన్లలో రూ.18వేలకోట్లమేరకు ఈక్విటీలు విక్రయించారు. 2025 సంవత్సరంలో ఇప్పటివరకూ తరలించుకుపోయిన నిధులు పరిమాణం రూ.1.13 లక్షలకోట్లకు చేరింది.

డిపాజిటరీలవద్ద ఉన్న సమాచారం ప్రకారం జులై నెలలో ఇన్వెస్టర్లు నికరంగా రూ.17,741 కోట్లు విత్‌డ్రాచేసారు. ఈనెల 8 తేదీనాటికే నికరంగా రూ.17,924 కోట్లువిత్‌డ్రాచేసారు. మార్చినుంచి జూన్‌నెలలమధ్యకాలంలో వారు రూ.38,673 కోట్లు ఇన్వెస్ట్‌చేసారు. ప్రస్తుతంఎ ఫ్‌పిఐల సెంటిమెంట్ చాలా బలహీనంగా ఉంది. వారు ఏమాత్రం రిస్క్‌భరించేస్థితిలో లేరని ఏంజెల్‌వన్ సీనియర్ ఫండమెంటల్ ఆర్థికవేత్త వకర్‌జావేద్‌ఖాన్ అన్నారు. భారతీయ ఉత్పత్తులపై అమెరికా 50శాతం సుంకాలు విధించడం సెంటిమెంట్‌పై ప్రభావం చూపిందనప్నారు. అమెరికా ట్రెజరీ రాబడులు మెరుగుపడటం విదేశీ ఇన్వెస్టర్లను ఆకర్షిస్తోందని ఖాన్ వెల్లడించారు. ఈపరిస్థితుల్లోనే భారత్‌పే పబ్లిక్ ఇష్యూను వాయిదావేసింది. 19న రెండు కంపెనీలు ఐపిఒలు జారీచేస్తున్నాయి. షిప్పింగ్, లాజిస్టిక్ సొల్యూషన్లు అందించే శ్రీజీ షిప్పింగ్ గ్లోబల్, సూపర్‌మార్కెట్ రిటైల్ ఈనెల 19న పబ్లిక్ ఇష్యూలు జారీచేయనున్నాయి. 21న రెండు ఇష్యూలు ముగుస్తాయి. ఇష్యూలో ధరల శ్రేణిని రెండుకంపెనీలు నిర్ణయించనున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14